వరంగల్ వార్త
వరంగల్ అర్బన్, రూరల్, మహబూబాబాద్, జయశంకర్, జనగామ,ములుగు
ఆదివారం 6, ఆగష్టు , 2023 16 పేజీలు


## ఆగస్టు 10 లోపు గృహలక్ష్మీకి దరఖాస్తు చేసుకోవాలి



### ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

ములుగు, ప్రభాతవార్త : ఆగస్టు 10 లోపు గృహలక్ష్మీ కింద లబ్దిదారులు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. గృహలక్ష్మీ పథకం అమలుకు సంబంధించి ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ చేసిందని, ములుగు జిల్లాలో ఉన్న అసెంబ్లీ నియోజకవర్గానికి 2590 ఇండ్లు, భద్రాచలం అసెంబ్లీ నియోజకవర్గానికి

16లో..

2 లో..



# మద్యం షాపుల కేటాయింపులకు కసరత్తు



టెండర్ల ప్రక్రియ షురూ
ఈనెల 18 వరకు దరఖాస్తుల స్వీకరణ
పెరగనున్న పోటీ..
మూడు నెలల ముందుగానే టెండర్లు
ఆందోళన చెందుతున్న దుకాణదారులు..

ప్రభాతవార్త ప్రతినిధి, వరంగల్:
మద్యం కేటాయింపుల ప్రక్రియ షూరూ అయింది. నవంబర్ నెలాఖరు వరకు గడువు ఉన్నప్పటికీ ప్రభుత్వం ముందస్తుగా టెండర్లను ఆహ్వానిస్తుంది. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో కోడ్ అడ్డురాకుండా ఈ చర్యలు చేపట్టిందని తెలుస్తోంది. మద్యం షాపుల టెండర్ల కోసం రిజర్వేషన్లను డ్రా పద్ధతిన ఖరారు చేశారు. శుక్రవారం నుంచి టెండర్ల ప్రక్రియ ప్రారంభం అయింది. అసెంబ్లీ ఎన్నికలతో పాటు స్థానిక సంస్థల, పార్లమెంట్ ఎన్నికలు రానుండటంతో మద్యం షాపులకు భారీ ఎత్తున టెండర్లు దాఖలయ్యే అవకాశం ఉందని తెలుస్తోంది.

## మేడారం .. అయ్యో పాపం..



16లో..

ఎంత చేసిన బాధ తీరని విధంగా ఉంది
మేడారం -ఊరట్టం కాల్వపల్లి, నార్లాపురంలో ఊహించని నష్టం
కళ్ళ ముందే కనిపిస్తున్న వరద కల్లోలం

మేడారం, ప్రభాతవార్త : కుండ పోత వర్షానికి వరద భీభత్సం అల్లకొల్లాలం సృష్టించి అయ్యోపాపం అనే విధంగా మేడారం పరిసర గ్రామాలను జంపన్నవాగు వరదతో ముంచింది. ఊహించని విధంగా కళ్ళ ఎదుటే కనిపిస్తున్నా తీరని నష్టం జరిగింది. దాతలు ముందుకు వచ్చి ఎంతో విధంగా సాయం చేస్తున్నారు.



8లో..



## విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలి

చెన్నారావుపేట, ప్రభాతవార్త : ప్రైవేటుకు దీటుగా ఉపాధ్యాయులు విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలని జిల్లా విద్యాశాఖాధికారిని డి.వాసంతి అన్నారు. మండలంలోని కస్తూర్బాగాంధీ గురుకులాన్ని శనివారం సందర్శించారు.

## రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన ఆర్‌డీఎఫ్ విద్యార్థులు



16లో..

## అథ్లెటిక్స్ పోటీల్లో దుగ్గొండి విద్యార్థుల ప్రతిభ



16లో..

# మద్యం షాపుల కేటాయింపులకు కసరత్తు

(మొదటి పేజీ తరువాయి..)

ప్రభుత్వం జారీచేసిన ఉత్తర్వుల మేరకు ఈ ప్రక్రియ నిర్వహించారు. అనంతరం వివరాలు ప్రకటించారు. మద్యం దుకాణాలకు ప్రభుత్వ ఉత్తర్వులు, ఆబ్కారీ శాఖ కమీషనర్ ఆదేశాల మేరకు రిజర్వేషన్లను ఖరారు చేశారు. షాపుల నెంబర్లు సహా ప్రకటించారు.

**దరఖాస్తుల స్వీకరణ..**

టెండర్లకు దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ ప్రారంభమైంది. దీనిపై ఎకై ్సజ్‌శాఖ ఇప్పటికే మార్గదర్శకాలను కూడా ప్రకటించింది. రిజర్వేషన్లను గురువారం అధికారులు ప్రకటించడంతో టెండర్లలో పాల్గొనే వారికి కాస్త సులువుగా మారింది. కొత్త దుకాణాలకు ఒక్కొక్క టెండర్‌కు రూ. 2లక్షల చొప్పున చెల్లించాల్సి ఉంటుంది. ఈ ఫీజును తిరిగి ఇవ్వడం ఉండదని ఎక్సైజ్‌శాఖ స్పష్టం చేసింది. ఈనెల 4నుంచి 18 వరకు సాయంత్రం 6 గంటల్లోగా ప్రభుత్వ పని దినాలలో కొత్త దుకాణాలకు దరఖాస్తులు స్వీకరించనున్నారు. ఈనెల 21న డ్రా నిర్వహించి షాపులు కేటాయిస్తారు. 21నుంచి 22 వరకు రెండురోజుల వ్యవదిలోనే కొత్త దుకాణానికి సంబంధించిన మొదటి వాయిదా ఫీజును మూడు నెలల ముందుగానే చెల్లించాలని ఆ శాఖ పేర్కొంది. దీంతోపాటు ప్రస్తుత దుకాణం కోసం స్టాక్ కొనుగోలుకు పెట్టుబడి సమీకరించుకోవాలని సూచించింది.

**పెరగనున్న పోటీ..**

రానున్నది ఎన్నికల సీజన్ కావడంతో మద్యం దుకాణాలకు పోటా పోటీగా టెండర్లు దాఖలు కావచ్చని తెలుస్తోంది. నవంబర్‌లో అసె ంబ్లీ ఎన్నికలు జరిగే అవకాశం ఉండటం, అనంతరం స్థానిక సంస్థల ఎన్నికలు, మే నెలలో పార్లమెంట్ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో మద్యం దుకాణాలకు దరఖాస్తులు భారీగా వస్తాయని అధికారులు భావిస్తున్నారు. తద్వారా ఇప్పటికే ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఖజానా నిండే అవకాశం ఉందని తెలుస్తోంది.

**ఆందోళన చెందుతున్న దుకాణదారులు..**

ప్రభుత్వ తాజా నిర్ణయంతో మద్యం దుకాణాల యజమానులు ఆందోళనకు గురవుతున్నారు. 20నుంచి 30 ఏళ్లుగా ఇదే రంగంలో ఉన్న వారు ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తున్నారు. లైసెన్స్ కాలపరిమితి నవంబర్ 30తో ముగుస్తుండగా డిసెంబర్ నుంచి కొత్త దుకాణాలు కేటాయించాల్సి ఉంది. అయితే మూడు నెలల ముందుగానే టెండర్లు నిర్వహించనుండటంతో తమపై పెట్టుబడి భారం పడుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పైగా ప్రస్తుతం వర్షాకాలం కావడం, పెద్దగా సీజన్ లేకపోవడంతో ఇప్పటికే తాము తీవ్రంగా నష్టపోయామని అంటున్నారు. ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు ప్రస్తుతం అమలులో ఉన్న దుకాణాలకు చివరి వాయిదా కూడా చెల్లించాల్సి ఉందని,కొత్త దుకాణాలకు కూడా రూ. 2లక్షలు వెచ్చించాల్సి ఉంటుందని ఆందోళన చెందుతున్నారు.

**రుసుము ఇలా..**

జనాభా ప్రాతిపదికన మద్యం రిటైల్ దుకాణాలకు ఎక్సైజ్ రుసుము స్లాబును ఖరారు చేశారు. 5వేల జనాభా వరకు రూ. 50లక్షలు, 5వేల నుంచి 50వేల జనాభా వరకు రూ. 55లక్షలు, 50వేల నుంచి 1 లక్ష జనాభా వరకు రూ. 60 లక్షలు, 1 లక్ష నుంచి 5 లక్షల జనాభా వరకు రూ. 65 లక్షలు, 5లక్షల నుంచి 20 లక్షల వరకు జనాభా ఉన్న ప్రాంతంలో రూ. 85 లక్షలు, 20లక్షలకు పైగా జనాభా ఉన్న ప్రాంతంలో రూ. 1.10 కోట్ల రుసుము చెల్లించాల్సి ఉంటుందని సంబంధితశాఖ వెల్లడించింది. అయితే ఈ డబ్బుల్లో ముందుగా 25శాతం డిపాజిట్ చేయాల్సి ఉంటుంది. అనంతరం ప్రతి రెండు నెలలకు ఒక పేమెంట్ కట్టాల్సి ఉంటుంది. మొత్తంగా రెండేళ్లలో 12 సార్లు చెల్లించాల్సి వస్తుందని అధికారులు తెలిపారు.

# ప్రభుత్వం ముంపు ప్రాంత బాధితులకు శాశ్వత భూమి ఇళ్ళ నిర్మాణం చేయాలి

## తుడుందెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ మైపతి అరుణ్‌కుమార్

**ఏటూరునాగారం రూరల్ ప్రభాతవార్త:**

ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ రాష్ట్ర కమిటీ ఆదివాసీ విద్యార్థి సంఘం బృందం ఏటూరునాగారంలోని వరద ముంపు ప్రాంత బాధితులు కొండాయి, ఎలిశెట్టిపల్లి, మల్యాల గ్రామాల ప్రజలతో ప్రభుత్వ పునరావాస కేంద్రంలో ప్రత్యేక్షంగా మాట్లాడటం జరిగింది. బాధితుల నుండి వారి యొక్క అభిప్రాయాలను సేకరణ చేయడం జరిగింది. అనంతరం తుడుందెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ మైపతి అరుణ్‌కుమార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోడెం బాబు మాట్లాడుతూ.. ప్రకృతి వైపరీత్యంలో ముంపు ప్రాంతాల గోడు వర్ణనాతీతం అని వారికి రక్షణ ప్రభుత్వ అధికారులు, ముఖ్యంగా పోలీస్ అధికారులు చేసిన సేవలు కూడా మరువలేనివి అన్నారు. ఆ గ్రామాలకు తక్షణ సేవలు అందిస్తున్న ఎన్‌జిఓలకు ఆదివాసీ జాతి తరుపున ప్రత్యేక వందనాలు అని అన్నారు. రెవెన్యూ భూమిలో ఉన్న అడవిని గుర్తించి ఎక్స్చేంజ్ క్రింద అటవీ శాఖకి కేటాయించి అటవీ శాఖ భూమినీ ముంపు బాధిత కుటుంబాలకు ఇళ్ల స్థలాలుగా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం న్యాయమైన అంశాల పట్ల సానుభూతిగా స్పందించి ఆ బాధిత కుటుంబాలకు ఆదుకోవాలని, లేని యెడల ప్రభుత్వంపై పోరాటం చేయవలసి ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తుడుందెబ్బ నేతలు ఆలం కిషోర్, పులిశే బాలకృష్ణ, యెట్టి ప్రకాష్, ఆదివాసీ విద్యార్థి సంఘం రాష్ట్ర నేతలు కోర్నిబెల్లి గణేష్, దబ్బగట్ల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



# కమనీయం .. రమణీయం .. రామయ్య కళ్యాణం

**భద్రాచలంకల్చరల్ ప్రభాతవార్త :**

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో భద్రాద్రి రామయ్య కళ్యాణం కన్నులపండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నది నుండి జలాలను మేలతాళాలు, మంగళవాయిద్యాలు, వేదమంత్రాల నడుమ ప్రధాన ఆలయానికి తీసుకున వచ్చి స్వామి వారి మూలవరులకు అభిషేకం నిర్వహించారు. ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారి కళ్యాణ మూర్తులను బేడా మండపానికి భక్తుల జయజయ ధ్వానాల నడుమ తీసుకుని వచ్చారు. ముందుగా భద్రాద్రి దివ్యక్షేత్ర మహత్యాన్ని భక్తులకు అర్చక స్వాములు తెలిపిన అనంతరం కళ్యాణ తంతు ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలుత విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచన జరిపి కళ్యాణ తంతును కన్నుల పండువగా నిర్వహించారు. అనేక మంది దంపతులు ఈ కళ్యాణంలో పాల్గొని తరించారు. కళ్యాణం అనంతరం భక్తులకు స్వామి వారి నూతన వస్త్రాలు, అక్షతలు, ప్రసాదం వితరణగావించారు.

# పోలీస్ అధికారులతో సమన్వయ కమిటీ సమీక్ష సమావేశం



మాట్లాడుతున్న జిల్లా జడ్జి పాటిల్ వసంత్



హాజరైన పోలీస్ అధికారులు

**కొత్తగూడెం లీగల్, ఆగస్టు 5 – ప్రభాతవార్త:**

జిల్లా జడ్జి పాటిల్ వసంత్ ఆధ్వర్యంలో పోలీస్, ఫారెస్టు, ఎక్సైజ్ అధికారులతో సమన్వయ సమావేశం ఏర్పాటు చేశారు. అధికారులకు వాళ్ల సమస్యలను పరిష్కరించే దిశగా కృషి చేశారు. పోలీస్ అధికారులతో పెండింగ్ కేసులలో కేసు ప్రాపర్టీ డిపాజిట్ వెను వెంటనే డిపాజిట్ చేయాలని, పాత కేసులను త్వరితగతిన విచారించేందుకు సాక్షులను పబ్లిక్ ప్రాసిక్యూటర్ల వద్ద ప్రవేశపెట్టాల్సిందిగా సూచించారు. ఎక్సైజ్ కేసులలో, గంజాయి కేసులలో వారెంట్‌లను అమలు పర్చాలని సూచించారు. వారెంట్లు అమలు కానీ పరిస్థితుల్లో జమాన దారులకు నోటీసులు ఇచ్చి కోర్టుకు రప్పించాలని ఆదేశించారు. న్యాయమూర్తులు ఎం. శ్యాంశ్రీ, భానుమతి, ఆడెపు నీరజ, బత్తుల రామారావు, ఏ. సుచరిత, భద్రాచలం ఏఎస్పీ పంకజ్ పరితోష్, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ జానయ్య, డీఎస్పీ అబ్దుల్ రెహమాన్, డీసీఆర్‌బీ డీఎస్పీ మల్లయ్యస్వామి, సీఐలు కరుణాకర్, తోగేటి రమేష్, మురళీ, భద్రాచలం జైలు సూపరింటెండెంట్ ఉపేందర్, ఇల్లెందు జైలు సూపరింటెండెంట్ చంద్రశేఖర్, ఫారెస్టు రేంజ్ అధికారులు ఉమా, అనీల్‌కుమార్, శ్రీనివాస్‌రెడ్డి, చంద్రశేఖర్, ప్రసాదరావు, సురేష్, ఆర్అండ్‌బీ ఈఈ బీమ్లా, డిప్యూటీ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్లు నాగేశ్వరరావు, వెంకటేశ్వరరావు, సబ్ ఇన్‌స్పెక్టర్లు సయ్యద్ షాహినా, జే. ప్రవీణ్, కే. సుమన్, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

# పర్ణశాలను సందర్శించిన హై కోర్టు జడ్జి

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**

దుమ్ముగూడెంమండలంలోని ప్రముఖపుణ్యక్షేత్రం పర్ణశాలను హై కోర్టు జడ్జి లక్ష్మణ్ కుటుంబసమేతంగా సందర్శించి శ్రీసీతారామచంద్రస్వామి వారిని దర్శించుకున్నారు. దేవాలయ అధికారులు హై కోర్టు జడ్జిని దేవాలయంలోకి సాదరంగా ఆహ్వానం పలికారు. శ్రీసీతారామచంద్రస్వామి వారికి కుటుంబసభ్యులతో ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దేవాలయం పక్కనే ఉన్న పంచవటి కుటీరాన్ని తిలకించారు. పర్ణశాల ప్రాశస్త్యాన్ని దేవాలయ అధికారులు జడ్జీకు వివరించారు.

# రైల్వే స్టేషన్ పునరాభివృద్ధికి నేడు శంకుస్థాపన

**కొత్తగూడెం, ఆగస్టు 5 – ప్రభాతవార్త:**

భద్రాచలం రోడ్ కొత్తగూడెం రైల్వే స్టేషన్ సహా దేశ వ్యాప్తంగా 508 అమృత్ భారత్ స్టేషన్ల పునరాభివృద్ధికి ఆదివారం నాడు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రిమోట్ వీడియో లింక్ ద్వారా శంకుస్థాపన చేయనున్నారు. అదే సమయంలో భద్రాచలం రోడ్ స్టేషన్‌లో ఉదయం 9 గంటలకు ఈ కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో ఆయా ప్రాంతాలకు చెందిన ప్రజా ప్రతినిధులు కూడా పాల్గొంటారని అధికారులు తెలిపారు.

# ఘనంగా బోడెపూడి వర్ధంతి సభ

**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త:**

శ్రామిక వర్గం యొక్క ఐక్యత కోసం కృషి చేయడం, ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటాలు చేయడమే ఆదర్శ కమ్యూనిస్టు సిపిఎం సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే బోడెపూడి వెంకటేశ్వరరావుకి ఇచ్చే నివాళి అని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్‌రావు పేర్కొన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య అధ్యక్షతన బండారు చంద్రరావు భవన్‌లో వర్ధంతి సభ జరిగింది. బోడెపూడి చిత్రపటానికి నాయకులు ఎం. సాయిబాబు మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం బోడేపూడి వెంకటేశ్వరరావు వర్ధంతి సభలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ.. ఆదర్శ ప్రజాప్రతినిధిగా ప్రజా సమస్యలపైన నిరంతరం పోరాడిన గొప్ప నాయకుడు బోడెపుడి అని కొనియాడారు. ఆయన ఆశయ సాధన కోసం పార్టీ శ్రేణులు మొత్తం ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణ శాసనసభలో సిపిఎం అడుగుపెట్టే విధంగా కృషి చేయాలని భద్రాచలం అసెంబ్లీ నియోజకవర్గం గెలిపించడం ద్వారా ఈ నియోజకవర్గం యొక్క అభివృద్ధిని ముందుకు తీసుకుపోవాలని, పార్టీ శ్రేణులకు పోతినేని విజ్ఞప్తి చేశారు. ఈ వర్ధంతి సభలో రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చ వెంకటేశ్వర్లు, నూడి కృష్ణారెడ్డి, జల్లా కార్యదర్శి వెంకట్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కారం పుల్లయ్య, కే. బ్రహ్మాచారి, లిక్కి బాలరాజు, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు రేపాకుల శ్రీనివాస్, సున్నంకంగా, ఎలమంచిలి వంశీ, దొడ్డ రవి, అన్నవరపు సత్యనారాయణ, మరణం చంద్రయ్య, ములుగు జిల్లా నాయకులు రత్నం రాజేందర్, కుమ్మరి శీను, కొప్పుల రఘుపతి, గ్యానం వాసు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో డిస్ట్రిక్ట్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్

**భద్రాచలం / కొత్తగూడెం క్రైం ప్రభాతవార్త:**

వరదలు, అగ్ని ప్రమాదాలు, ఇతర ప్రకృతి వైపరీత్యాలు సంభవించినపుడు విపత్కర పరిస్థితులలో సహాయ సహకారాలు అందించడానికి జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో డిస్ట్రిక్ట్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్(డిడిఆర్ఎఫ్) బృందాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్. జి ఐపిఎస్ వెల్లడించారు. అకస్మాత్తుగా సంభవించే ప్రమాదాల బారిన పడిన వారిని రక్షించేందుకు జిల్లా పోలీసు శాఖలో పనిచేసే 18 మందికి ప్రత్యేకంగా ఎన్‌డీఆర్ఎఫ్ వారితో శిక్షణను ఇప్పించి ఈ బృందాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ బృందానికి రెస్క్యూ ఆపరేషన్ చేయడానికి ఉపయోగించే అన్ని రకాల పరికరాలను అందించడం జరుగుతుందని, ఇందులో భాగంగానే వరదలు సంభవించినప్పుడు ప్రజలను సురక్షిత ప్రాంతాలకు చేర్చడానికి ఉపయోగించే 12 మంది సామర్థ్యం గల ఇన్ఫ్లాటబుల్ రబ్బర్ బోట్(ఐఆర్‌బి)ను అందించడం జరిగిందన్నారు. ఈ బృందం భద్రాచలం ఏఎస్పీ ఆధ్వర్యంలో నిరంతరం అందుబాటులో ఉంటుందని తెలియజేశారు. విపత్తుల సమయాల్లో పోలీసులు ప్రజలకు ఎల్లప్పుడూ అండగా ఉంటారని తెలియజేయడానికి ఇటీవల సంభవించిన వరదల సమయంలో పోలీసులు చేపట్టిన చర్యలే నిదర్శనమని అన్నారు. డిడిఆర్ఎఫ్ బృందానికి అందజేసిన బోటును శనివారం భద్రాచలం ఏఎస్పి పంకజ్ పరితోష్ ఐపిఎస్, డిడిఆర్ఎఫ్ బృంద సభ్యులు పరిశీలించారు.



నూతనంగా ఏర్పాటు చేసిన డీడీఆర్ఎఫ్ ఫోర్స్

# హోంగార్డును పర్మినెంట్ చేయాలి



– అసెంబ్లీలో ప్రస్తావించిన ఎమ్మెల్యే

**పరకాల, ఆగస్టు 5, ప్రభాతవార్త**

పోలీస్ శాఖలో పనిచేస్తున్న హోంగార్డులను పర్మినెంట్ చేయాలని పరకాల శాసన సభ్యుడు చల్లా ధర్మారెడ్డి కోరారు. అసెంబ్లీ వర్షాకాల సమావేశాలు మూడో రోజైన శనివారం శాసన సభలో ప్రశ్నోత్తరాల సమయంలో ధర్మారెడ్డి అసెంబ్లీలో పలు అంశాలపై మాట్లాడారు. గ్రామాలలో వీవోలు, ఎంతో కృషి చేస్తున్నారని, వారి గౌరవ వేతనం రూ. 10వేలు ఇవ్వాలని ఔట్ సోర్సింగ్, కాంట్రాక్టర్ పద్ధతిలో పనిచేస్తున్న వారిని పర్మినెంట్ చేసినట్లుగా ఎన్నో సంవత్సరాలుగా పనిచేస్తున్న హోంగార్డులు, సెకండ్ ఏఎన్ఎమ్‌లను పర్మినెంట్ చేయాలని ప్రస్తావించారు. అలాగే గ్రామాలలో ఆశా వర్కర్ల కృషి ఎంతో ఉందని వారికి తగిన గుర్తింపు ఇవ్వాలని కోరారు. సానుకూలంగా స్పందించిన సంబంధిత మంత్రి ముఖ్యమంత్రి దృష్టికి తప్పకుండా తీసుకెళ్లి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామి ఇచ్చారు.

# టిపిసిసి సోషల్ మీడియా చైర్మన్ మన్నె సతీష్‌ను సన్మానించిన నేహాల్ దీపక్‌రెడ్డి

**ప్రభాతవార్త– హన్మకొండ:**



హైదరాబాద్ గాంధీభవన్‌లో నిర్వహించిన టిపిసిసి సోషల్ మీడియా కార్యవర్గ సమావేశంలో టిపిసిసి సోషల్ మీడియా కార్యదర్శి మహమ్మద్ ముస్తాక్ నేహాల్, హన్మకొండ సోషల్ మీడియా కోఆర్డినేటర్ కేతిడి దీపక్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సోషల్ మీడియా చైర్మన్ మన్నే సతీష్‌ను మర్యాదపూర్వకంగా కలిసి ఖండువాతో సన్మానించిన టిపిసిసి సోషల్ మీడియా కార్యదర్శి మహమ్మద్ ముస్తాక్ నేహాల్, కేతిడి దీపక్‌రెడ్డి. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పైన హైదరాబాద్ నగరంలోని శాసనసభ కాన్ఫరెన్స్ హాల్లో ఉన్నత స్థాయి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. మంత్రులు ఎర్రబెల్లి దయాకర్‌రావు, సత్యవతిరాథోడ్, మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్, ముదిరాజ్ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్ జిల్లా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో నగర మేయర్, ఇతర ఉన్నతాధికారులతో కలిసి సమీక్షలో పాల్గొన్నారు.

## ఆర్టీసీ కార్మికుల నిరసన

**పరకాల, ఆగస్టు 5, ప్రభాతవార్త**

ఆర్టీసి బిల్లుపై గవర్నర్ ఆమోదం తెలపాలని పరకాల ఆర్టీసీ ఉద్యోగులు,కార్మికులు డిమాండ్ చేశారు. శనివారం పరకాల ఆర్టీసీ డిపోలోని గేటు వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఆర్టీసీకి చెందిన ఉద్యోగులు, డ్రైవర్లు, కండక్టర్లు నల్ల బ్యాడ్జీలు ధరించి నినాదాలు చేశారు. ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న చారిత్రాత్మక ఆర్టీసీ విలీన బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెట్టినందుకు గవర్నర్ అనుమతివ్వకపోవడం అన్యాయమన్నారు. కార్మికుల చిరకాల కోరికను తీరుస్తూ సీఎం కేసీఆర్ తీసుకున్న నిర్ణయాన్ని అడ్డుకోవడం తగదన్నారు. రాజకీయ కక్షతో బిల్లుకు మోకాలడ్డు వేయవద్దన్నారు. వెంటనే అసెంబ్లీలో ఆర్టీసి బిల్లుకు ఆమోదం తెలిపేలా చూడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసి ఉద్యోగులు, డ్రైవర్లు, కండక్టర్లు కార్మికులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ ప్రభుత్వ విలీన బిల్లుకు గవర్నర్ వెంటనే ఆమోద ముద్ర వేయాలి

-నర్సంపేట డిపో గేట్ ముందు కార్మికులు ధర్నా

**నర్సంపేట, ఆగస్టు 5, ప్రభాతవార్త**



ఇటీవల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసిన కీలక బిల్లును గవర్నర్ తమిళిసై వెంటనే ముద్ర వేయాలని నర్సంపేట డిపోకి చెందిన బస్సులను నిలిపి వేసి శనివారం డిపో ప్రధాన ద్వారం వద్ద ధర్నా చేసి నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా గొలనుకొండ వేణు మాట్లాడుతూ 43,373 మంది ఆర్టీసీ కార్మికుల కుటుంబాలలో వెలుగు నింపుతూ సీఎం కేసీఆర్ ని ప్రభుత్వంలో విలీనం చేసి కీలక నిర్ణయం తీసుకుంటే, గవర్నర్ తమిళిసై మాత్రం అట్టి బిల్లుకు ఆమోద ముద్ర వేయకుండా ఆలస్యం చేస్తూ కా ర్మికుల జీవితాలలో చీకట్లు నింపడానికి ప్రయత్నిస్తుందని ఆవేదన చెందారు. కావున అట్టి బిల్లుకు గవర్నర్ తమిళిసై వెంటనే ఆమోద ముద్ర వేసి 43,373 మంది ఆర్టీసీ కార్మికులకు అండగా నిలబడాలని ఆయన డిమాండ్ చేశారు. ఆర్టీసీ అమరవీరులకు జోహర్లు,కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి అని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో తోటకూరి వెంకటేశ్వర్లు, నాగిశెట్టి ప్రవీణ్, కందికొండ మోహన్, అశోక్ రెడ్డి, వేముల రవి, బత్తిని రవి, రమణమ్మ, రమాబాయి, మౌనిక, వసంత, స్రవంతి, రోషిని, ఉమ, సుమీల తదితరులు పెద్ద సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.

## 11వ వార్డులో సైడ్ కాల్వల మరమ్మత్తులు

**నర్సంపేట, ఆగస్టు 5, ప్రభాతవార్త**



11వ వార్డులో సంజీవిని ఆశ్రమం ముందున్న సైడ్ కాలువలో ఇటీవల కురిసిన వర్షాలకు సైడ్ కాలువలోకి చెత్త చేరుకుపోయి పిచ్చి చెట్లు పెరిగి డ్రైనేజీ నీళ్లు పోకుండా కాల్వలోని నిండిపోయి రోడ్డుపై వెళుతున్నందున ఈ విషయాన్ని తెలుసున్న 11వ వ వార్డు కౌన్సిలర్ గంప సునీత రఘునాథ్ మున్సిపల్ కమిషనర్‌కు తెలియజేయడంతో కమిషనర్ వెంటనే స్పందించి శనివారం జెసిబి మరియు మున్సిపల్ సిబ్బందిని పంపించి క్లీన్ చేయించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ గంప సునీత రఘునాథ్, వరంగల్ జిల్లా గ్రంథాలయ శాఖ డైరెక్టర్ గంప రాజేశ్వర్ గౌడ్, సంగెపు శ్రీధర్, మున్సిపల్ జవాన్ మాదాసి శరత్ పాల్గొన్నారు. కౌన్సిలర్ కమిషనర్‌కు సంజీవిని కాలనీ వాసుల తరపున కృతజ్ఞతలు తెలియజేశారు.

## రైలు ప్రమాదానికి గుర్తె గుర్తుతెలియని వ్యక్తి మృతి

**గార్ల, ఆగస్టు5 ప్రభాతవార్త:**

రైలు ప్రమాదానికి గుర్తై గుర్తు తెలియని వ్యక్తి మృతిచెందిన సంఘటన గుండ్రాతి మడుగు, డోర్నకల్ రైల్వేస్టేషన్‌ల మధ్యశుక్రవారం సాయంత్రం జరిగింది. డోర్నకల్ జీఆర్‌పి ఎస్సై కె.శ్రీకాంత్ తెలిపిన వివరాల ప్రకారం 35సంవత్సరాల వయస్సు ఉన్న వ్యక్తి గుండ్రాతిమడుగు డోర్నకల్ రైల్వేస్టేషన్ల నడుమ కి.మి నంబర్లు 459/24-25 దిగువ రైల్వేలైన్ వందేభారత్ సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ ఢీకొని మృతి చెందాడని తెలిపారు. మృతుడు ఆలివ్‌గ్రీన్ బ్లాక్‌డిజైన్ రంగు ఫుల్‌షర్టు, బ్లాక్‌రంగు పాయింట్ ధరించి ఉన్నాడని పెర్కొన్నారు. అన్నంపొందేషన్ శ్రీనివాస్ సహాయంతో మృతదేహాన్ని ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రిలోని మార్చురిలో భద్రపరిచినట్లు, మృతుడి ఆచూకి తెలిసిన వారు రైల్వేజీఆర్‌పి ఎస్సై శ్రీకాంత్ సెల్‌నంబర్లు 9494790619, 8712658600, లకు సంప్రదించాలని సూచించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## తల్లిపాల ప్రాధాన్యతను గుర్తించాలి



**చెన్నారావుపేట, ఆగస్టు 5, ప్రభాతవార్త**

ప్రతి ఒక్కరు తల్లిపాల యొక్క ప్రాధాన్యతను గుర్తించాలని లింగాపురం గ్రామ సర్పంచ్ తప్పెట రమేష్ అన్నారు. తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రాల్లో శనివారం పలు కార్యక్రమాలు నిర్వహించారు. చిన్నారులకు అక్షరభ్యాసంతో పాటు అన్నప్రాసన చేయించారు. ఇందులో ముఖ్య అతిథిగా పాల్గొన్న సర్పంచ్ మాట్లాడుతూ ఎంతో విలువైన తల్లిపాలను వెలకట్టలేమన్నారు. ఆరు నెలల వయసు వరకు తల్లిపాలే బిడ్డకు శ్రేష్టమన్నారు. భవిష్యత్తులో వ్యాదులు రాకుండా తల్లిపాలు కాపాడుతయాన్నరు. అలాగే చిన్నారులకు సంపూర్ణ ఆహారాన్ని అందిస్తూ వారి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏసీడీపీవో నిత్య, సూపర్‌వైజర్ రాధ, పాఠశాల హెచ్‌ఎంలు రవీందర్, సులోచన అంగన్వాడీ టీచర్లు ఊర్మిల, హేమలత, ఆశా వర్కర్లు సంధ్య, అరుణ తదితరులు పాల్గొన్నారు.





## కిరాణం దుకాణంలో చోరి

**చెన్నారావుపేటలో, ఆగస్టు 5, ప్రభాతవార్త**



కిరాణం దుకాణంలో చోరీ జరిగిన సంఘటన మండల కేంద్రం చెన్నారావుపేటలో శనివారం నెలకొంది. స్థానికుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన జెట్టబోయిన భద్రయ్య చిన్నపాటి కిరాణం షాపు నడుపు కుంటూ జీవనం సాగిస్తున్నాడన్నారు. రోజు మాదిరిగానే శుక్రవారం రాత్రి దుకాణం మూసి ఇంటికి వెళ్లాడన్నారు. అర్ధరాత్రి సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు డబ్బా దుకాణంలో తాళాలు పగలగొట్టి అందులోకి చొరబడ్డారన్నారు. దుకాణంలో ఉన్న నగదు రూపాయలు 3 వేలతో పాటు, మూడు మద్యం బాటిల్లు , మరికొంత కిరాణం సామాగ్రి ఎత్తుకెళ్లారన్నారు. వీటి విలువ రూపాయలు 5వేలు ఉంటుందన్నారు. కాగా విచ్చలవిడిగా దొంగతనాలు జరగడంతో స్థానికులు బయాందోళన వ్యక్తం చేస్తున్నారు. రాత్రి వేళల్లో పోలీసులు గస్తి తిరగడం వల్ల దొంగతనాలు నివారించవచ్చని పలువురు కోరుతున్నారు.

## బిజెపి బీఆర్ఎస్ దొందు దొందే

-సింగం ప్రశాంత్

**నెక్కొండ, ఆగస్టు 5, ప్రభాతవార్త**



బిజెపి బిఆర్ఎస్ దొందు దొందే తొమ్మిదేళ్ల గడిచిన కొత్త రేషన్ కార్డుల జారీ లేదని యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు సింగం ప్రశాంత్ అన్నారు. శనివారం ఆయన నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజలకు పూర్తి స్థాయిలో సంక్షేమ పథకాలు అందుతున్నాయని చెప్పుకునే బిఆర్ఎస్ ప్రభుత్వం, ఆ పార్టీ నాయకులు కేవలం ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారే తప్ప పూర్తి స్థాయిలో సంక్షేమ అభివృద్ధి ఫలాలను ప్రజలకు అందించడంలో పూర్తిగా విఫలమయ్యారని ఆరోపించారు. తిరిగి ప్రజలు మిమ్మల్ని నమ్మరని టీఆర్ఎస్ బి టీమ్ బిజెపి అని రెండు పార్టీలు అధికారంలో ఉండి ఒకరిపై ఒకరు చెప్పుకుంటూ పబ్బం గడుపుతున్న విషయాన్ని ప్రజలందరు గమనించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈదునూరి దిలీప్, పొలిశెట్టి భానుప్రకాష్, రామారవు రాము, మోటం కిట్టు, చినూరి కార్తిక్, బిర్రు కమలహాసన్ తదితరులు పాల్గొన్నారు.

## దుగ్గొండి నూతన తహసీల్దార్‌కు పలువురి సన్మానం

**దుగ్గొండి,ఆగస్టు 5, ప్రభాతవార్త**



దుగ్గొండి మండలానికి నూతనంగా తహసీల్దార్ రవీచంద్రారెడ్డి పదవీబాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా దుగ్గొండి ఎంపిటిసి మోర్తాల రాజు, లక్ష్మీపురం ఎంపిటిసి మామునూరి సుమన్, ముదు నూరి ఎంపిటిసి కొంగర అరుణ, రవి, మీ సేవా కేంద్రం అరికిల్ల కిషోర్‌లు తహసీల్దార్‌కు పుష్పగుచ్ఛం అందజేసి సన్మానించారు.

## తల్లిపాలతో శిశువుల అభివృద్ధి

**దుగ్గొండి, ఆగస్టు 5, ప్రభాతవార్త**

తల్లిపాలు పుట్టిన శిశువులకు పట్టించడం ద్వారా వారిలో రోగ నిరోధక శక్తి పెరిగి బలవర్ధులుగా అభివృద్ధి చెందుతారని ఎంపిటిసి మోర్తాల రాజు అన్నారు. శనివారం మండలంలోని దేశాయిపల్లి, శంబయ్యపల్లి, గుడిమహేశ్వరం అంగన్‌వాడి కేంద్రాలల్లో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అప్పుడే పుట్టిన పిల్లలకు ముర్రుపాలు ఔషదంలా పనిచేస్తాయన్నారు. చిన్నారులకు పౌష్టికాహారం అందించేందుకు అంగన్‌వాడి కేంద్రాలను ప్రతి రోజు సందర్శించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బట్టు అరుణ, సూపర్వైజర్ బి.జయరాణి, అంగన్‌వాడీ టీచర్ ఎల్.రాధిక, ఎండీ ఖమ్రుద్దీన్, కే. భాగ్యలు పాల్గొన్నారు.



# ఫిర్యాదుదారులకు సరైన గౌరవమివ్వాలి

**- కాటారం డీఎస్పీ రాంమ్మోహన్‌రెడ్డి**

**కాటారం, ఆగస్టు 5, ప్రభాతవార్త**

వివిధ సమస్యల నిమిత్తం ఠాణాలకు వచ్చే ఫిర్యాదుదారులకు సరైన గౌరవం ఇవ్వాలని కాటారం డీఎస్పీ రాంమ్మోహన్‌రెడ్డి అన్నారు. శనివారం కాటారం సబ్ డివిజన్ పరిధిలోని కాటారం, కొయ్యూరు, అడవి ముత్తారం, మహ దేవపూర్, కాళేశ్వరం, పలిమెల పోలీస్‌స్టేషన్‌ల రిసెప్షనిస్టులు వర్టికల్ విధులు నిర్వహించే వారితో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. రిసెప్షన్ వర్టికల్ ఖచ్చితంగా ఫిర్యాదు దారు సమస్యను పూర్తిగా విని వారి మానసిక ఆందోళనను తొలగించి వారికి త్రాగు నీరు అందించాలన్నారు. సమయాన్ని వృథా చేయకుండా ఫిర్యాదు స్వీకరించడం, తదుపరి ఎస్‌హెచ్‌వోను కల్పించడం, వారికి అవసరమైన సహాయం చేయడంలో ప్రత్యేక శ్రద్ధ చూపాల న్నారు. సీనియర్ సిటీజన్స్ ఫిర్యాదుదారులుగా పోలీస్‌స్టేషన్ సందర్శించినట్లయితే వారి సమస్య ఆర్థికపరమైనదా, కుటుంబ సమస్యా తెలుసుకొని సివిల్ తగాదా అయినా సరే వారి విషయంలో సకాలంలో స్పందించి వీలైనంత త్వరగా చట పరంగా సహాయం అందించాలని సూచించారు. అనంతరం అన్ని ఠాణాలకు వచ్చే ఫిర్యాదు దారుల సౌకర్యార్థం మినరల్ వాటర్ బాటిళ్లను డీఎస్పీ ఆయా ఠాణాల రిసెప్షనిస్టులకు అందిం చారు. ఈ సమావేశంలో కాటారం ఎస్సై అభినవ్ ఉన్నారు.



# తల్లిపాలతో పిల్లలకు అధిక పోషణ

**- అంగన్‌వాడీ సూపర్వైజర్ వీణ**

**కాటారం,ఆగస్టు 5, ప్రభాతవార్త**

తల్లిపాలతో పిల్లలకు అధిక పోషణ పద్ధతులు అవలంబిస్తాయని అంగన్‌వాడీ సూపర్వైజర్ వీణ అన్నారు. మహదేవపూర్ సీడీపీవో ఆదేశాల మేరకు మండలంలోని గంగారం గ్రామంలో తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 9 నెలల గర్భవతులకు, రెండు సంవత్సరాలలోపు పిల్ల లకు తల్లులు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివ రించారు. బిడ్డకు అవసరమైన విటమిన్స్, మినరల్స్ తల్లిపాలలోమాత్రమే లభిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ ములకల రమేష్, బొమ్మన శివారెడ్డి, ఏఎన్ఎం మనోరమ, అంగన్‌వాడీ టీచర్లు సులోచన, వజ్రాదేవి, ఎస్. పుష్పలత, తదితరులు పాల్గొన్నారు. అలాగే, మండలంలోని గుండ్రాత్‌పల్లిలో నిర్వహించిన కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ వేమునూరి వెంకటలక్ష్మీ, రాజలక్ష్మీలు పాల్గొని తల్లిపాల ప్రాముఖ్యతను తెలియజేశారు.



## కాటారం తహసీల్దార్‌ను సన్మానించిన బిఎస్‌పి నాయకులు

**కాటారం, ఆగస్టు 5, ప్రభాతవార్త**

కాటారం మండల నూతన తహసీల్దార్‌ను శనివారం బహుజన్ పార్టీ కాటారం మండల అధ్యక్షులు బొడ్డు రాజబాబు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. తహసీల్ కార్యాలయంలో ఆయన్ను మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్గనైజేషన్ సెక్రటరీ బొడ్డు రాజ్ కుమార్, మండల ప్రధాన కార్యదర్శి ఎండీ మౌలానా తదితరులు ఉన్నారు.

## బాధితుడికి ఎల్ఓసీ అందజేత



**మల్హర్‌రావు, ఆగస్టు 5, ప్రభాతవార్త**

మండలంలోని గాదంపల్లి గ్రామానికి చెందిన బెజగం జనార్ధన్ అనారోగ్యంతో బాధపడుతూ నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ సాయం కోసం ఎదురు చూస్తున్నాడు. దీంతో పెద్దపల్లి జెడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్‌ను సంప్రదించగా అధైర్య పడవద్దని ఆదుకుంటానని హామీ ఇచ్చారు. ఆ తరువాత వైద్య ఖర్చుల నిమిత్తం రూ. లక్ష చెక్కును బాధిత కుటుంబీకుడికి అందించారు. బాధితుడి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని అక్కడి వైద్యులతో మాట్లాడి మెరుగైన చికిత్స అందించాలని సూచించారు.

## న్యాయం చేయాలంటూ టోల్‌గేట్ వద్ద రాస్తారోకో



**నర్సంపేట, ఆగస్టు 5, ప్రభాతవార్త**

మండలంలోని ముత్తోజిపేట జాతీయ రహదారిపై ఉన్న టోల్‌గేట్‌లో పనిచేస్తున్న ఉద్యోగికి న్యాయం చేయాలంటూ గ్రామస్తులు శనివారం రాస్తారోకో నిర్వహించారు. వివరాలు ఇలా ఉన్నాయి. ముత్తోజిపేట గ్రామానికి చెందిన గీసపాక సురేందర్ గ్రామం పక్కనే ఉన్న టోల్‌గేట్‌లో ఉద్యోగిగా విధులు నిర్వహిస్తున్నాడు. కాగా టోల్‌గేట్ సంస్థ వారు ఓ పని నిమిత్తం సురేందర్‌ను హైదరాబాద్‌కు వచ్చాడు. సురేందర్ పని ముగించుకొని వస్తున్న క్రమంలో ట్రైన్ ప్రమాదంలో కాలుకు తీవ్రగాయమైంది. దీంతో ఆయన అక్కడే ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చేరగా కాలుకు బలమైన గాయమైనందున రూపాయలు ఆరు లక్షల ఖర్చు అవుతుందని వైద్యులు తెలిపారు. నిరుపేద కుటుంబానికి చెందిన సురేందర్‌ను జాతీయ రహదారి కాంట్రాక్టర్ ఆదుకోవాలని గ్రామస్తులతో జాతీయ రహదారిని దిగ్బంధించారు. దీంతో కొద్దిసేపు ట్రాఫిక్‌కు అంతరాయం కలిగింది.

## నష్టపరిహార చెక్కులను ఆపిన ఎమ్మెల్యే పెద్ది

**నల్లబెల్లి, ఆగస్టు 5, ప్రభాతవార్త**



రాజకీయ లబ్ది కోసం వడగండ్ల వానను గత సంవత్సరం దెబ్బ తిన్న నష్టపరిహారం చెక్కులను నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి బాధితులకు చెందకుండా ఆపారని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిట్యాలత జరుపతిరెడ్డి పేర్కొన్నారు. మండల కేంద్రంలోని శనివారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏడాదిన్నర క్రితం కురిసిన అకాల వర్షాలు వడగండ్ల వానకు పాక్షికంగా పూర్తిగా దెబ్బతిన్న ఇండ్లకు ప్రభుత్వం నష్టపరిహారం మంజూరి చేసినప్పటికి ఆ పరిహారాన్ని బాధితులకు అందించకుండా రాజకీయ లబ్ది పొందడం కోసం కావాలనే నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది ఆపాడని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా బాధితులకు వెంటనే పరిహారం చెక్కులను అందజేసి ఆదుకోవాలని లేని పక్షంలో బాధిత కుటుంబాలకు అండగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్‌కు పిర్యాదు చేయడంతో పాటు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని ముట్టడిస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ ప్రధాన కార్యదర్శి చార్ల శివారెడ్డి, మండల పార్టీ ఉపాధ్యక్షులు పెంతల కొమురారెడ్డి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు భూక్య బావ్‌సింగ్, మాజీ సర్పంచ్ ఎరుకలి రవీందర్, చిట్యాల ఉపేందర్‌రెడ్డి, పోశాలు, ప్రభాకర్, లింగయ్య, భరత్, జలపతిరెడ్డి, సుధాకర్, రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## తహసీల్దార్‌ను కలిసిన వివిధ సంఘాల బాధ్యులు

**నల్లబెల్లి, ఆగస్టు 5, ప్రభాతవార్త**



నల్లబెల్లి మండలం తహసీల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన డి.రాజేష్‌ను శని వారం వివిధ సంఘాల నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. అనంతరం మండలంలోని అన్ని గ్రామ పంచాయతీ సిబ్బంది ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ దళిత విద్యావంతుల వేదిక జిల్లా కార్యదర్శి బట్టు సాంబయ్య, ఎంఆర్‌పిఎస్ నాయకులు పరికి రత్నం, లెంకాలపల్లి ఉపసర్పంచ్ కక్కెర్ల శ్రీనివాస్‌గౌడ్, గ్రామ పంచాయతీ సిబ్బంది సంఘం మండల అధ్యక్షులు ఎండి. యాకుబ్‌పాషా, కార్యదర్శి పడాల రాజు, గుగ్గిల్ల రమేష్, పులి చక్రపాణి, రాజ్‌కుమార్, కుమారస్వామి, ఆసం రవి, బ్రహ్మయ్య, రాజు, తదితరులు పాల్గొన్నారు.



కాటారం వార్త

## మల్టి పర్పస్ విధానాన్ని రద్దు చేయాలి

**- అసెంబ్లీలో గళమెత్తిన మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు**

**కాటారం, ఆగస్టు 5, ప్రభాతవార్త**



మల్టి పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు అన్నారు. శనివారం అసెంబ్లీలో ఆయన ఈ ప్రస్తావనపై గళమెత్తారు. గ్రామ పంచాయితీ కార్మికులు గత నెల రోజులుగా సమ్మె చేస్తున్నట్లు తెలిపారు. పంచాయితీ కార్మికుల సమస్యలను సత్వరమే పరిష్కరిం చాలని డిమాండ్ చేశారు. పంచాయితీలలో పని చేస్తున్న కారోబార్లు, పంప్ ఆపరేటర్లు, ఎలక్ట్రిషియన్‌లు, సఫాయి కార్మికుల మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేసి కేటగిరి వైజ్‌గా రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు.

## ఘనంగా ఆచార్య జయశంకర్ జయంతి వేడుకలు



**మల్హర్‌రావు, ఆగస్టు 5, ప్రభాతవార్త**

మండల కేంద్రమైన తాడిచర్లలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం జిల్లా నోడల్ అధికారి, కళాశాల ప్రిన్సిపల్ దేవరాజం ఆదేశాల మేరకు తెలంగాణ సిద్ధాంత కర్త ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం జయశంకర్ సార్ తన జీవితాంతం పాటుపడ్డారని గుర్తు చేశారు. రాష్ట్ర ఏర్పాటే ఏకైక ఎజెండాగా తెలంగాణ భావాజాల వ్యాప్తికి ఆజన్మవారిగా మిగిలిపోయి ఎంతో కృషి చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ప్రవీణ్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి రవిందర్, అధ్యాపకులు వెంకట్‌రెడ్డి, నరేందర్, స్వరూప, నరేష్, భరత్‌రెడ్డిలు పాల్గొన్నారు.

## శ్రీ వాగ్దేవిలో ఘనంగా స్నేహితుల దినోత్సవ వేడుకలు



**మల్హర్‌రావు, ఆగస్టు 5, ప్రభాతవార్త**

మండల కేంద్రమైన తాడిచర్లలోని శ్రీ వాగ్దేవి విద్యాలయంలో శనివారం ముందస్తుగా స్నేహితుల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. అలాగే, పాఠశాలలో పిల్లల నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు రకరకాల కూరగాయలతో నీటిలో మునిగేవి, తేలేవి, సింక్ అండ్ ఫ్లోటింగ్ నిర్వహించినట్లు పాఠశాల కరస్పాండెంట్ రాగం కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వనిత, స్వప్న, సంధ్య, ఉషారాణి తదితరులు పాల్గొన్నారు.

# ఖనిజ సంపదను కొల్లగొట్టేందుకే మణిపూర్‌లో హింస



**- మణిపూర్ రచయిత్రి ఫినాకిమ్‌కోవా**

ప్రభాతవార్త- హన్మకొండ:
మణిపూర్ రాష్ట్రంలో ఖనిజ సంపదను కొల్లగొట్టేందుకే ఒక పథకం ప్రకారం హింసను ప్రోత్సహిస్తున్నారని మణిపూర్ చరిత్రి కూర్ ఫినాకిమ్‌కోవా కోంగ్యాయి అన్నారు. శనివారం హనుమకొండ బాల సముద్రంలో ప్రెస్‌క్లబ్ సమావేశపు హాల్‌లో భారత్ బచావో సదస్సు వరంగల్ జిల్లా అధ్యక్షుడు దొమ్మాటి ప్రవీణ్‌కుమార్ అధ్యతన జరగగా ఈ సదసస్సులో వివిధ ప్రజా సంఘాల పార్టీల నాయకులు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా మణిపూర్‌లో ఏం జరుగుతందో అంశపై మణిపూర్ రచయిత్రి కూర్ ఫినా కీమ్‌కోవా కోంగ్యాయి మాట్లాడుతూ మణిపూర్ ఎంతో సహజ సంపదలకు నెలవైన రాష్ట్రం అని ఎత్తైన కొండలు, గుట్టలతో అపారమైన ఖనిజ సంపద ఉందని వాటిని దోచుకునేందుకు కార్పొరేట్, బహుళజాతి కంపెనీలు ప్రయత్నం చేస్తున్నాయని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఈ ఖనిజ సంపదను వారికి కట్టబెట్టేందుకు అక్కడి రాష్ట్ర ప్రభుత్వం ద్వారా కొండల్లో నివసిస్తున్న గిరిజనులపై దాడికి ప్రేరేపిస్తున్నదని, అందువల్లనే కుకీ తెగ ప్రజలపై హత్యలు, అత్యాచారాలు పెరిగి పోయాయని చెప్పారు. కుకీ తెగ వాసులు ఈ దేశ పౌరులేనని, మణిపూర్ రాష్ట్రాన్ని విడి వెళ్లే ప్రసక్తే లేదని అన్నారు. మణిపూర్ ప్రజలకు దేశ ప్రజలంతా అండగా నిలవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సదస్సులో భారత్ బచావో జాతీయ కమిటీ సభ్యులు గాదె ఇన్నయ్య, జైసింగ్, రాథోడ్, సిపిఐ హనుమకొండ, వరంగల్ జిల్లా కార్యదర్శులు కర్రె బిక్షపతి, మేకల రవి, లాల్-నీల్, మైత్రిక వేదిక కన్వీనర్ డా.మార్క శంకర్ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# అది నేసనల్ హైవే.. రోడ్డు పక్క నాలా కబ్జా..!

**-నిర్మాణాలు జరిగిన -అధికారుల ఉదాసినత !**

**- పట్టించుకోని మూడుశాఖలు !**

(పరకాల-ప్రభాతవార్త)



పరకాల-భూపాలపల్లి-సిరోంఛన్ వేళ్లే జాతీయ రహదారి(నెం.365) అది రోడ్డుకు పక్కన ప్రవహించే నాలాను పూడ్చేశారు.జాతీయ రహ దారి భవిష్యత్ రూపకల్పన ముందస్తు ఆలోచన లేకుండా రోడ్డుకు రెండు మీటర్ల దూరం నుంచి సైడ్ కాల్వ నిర్మించారు.దాంతో తమ పరిధిని దాటి ఇళ్లను నిర్మించారు.భూ యజమానులు ఆ నాలా పరకాల చెరువు తూము నుంచి సాయి బాబా గుడి పక్కన పంట పొలాలకు సాగునీరు అందిస్తూ నారాయణ బొత్తల్ అనే తాటివనం నుంచి మొండివాగు పైడిపల్లి చెరువు దాకా సాగునీరందించేదని ఆ కాలంనాటి వ్యవసాయ దారులు చెబుతున్నారు.అలాంటి పంట నీరం దించే పరకాల కాలక్రమేణ ప్లాట్లుగా మారుతున్న పొలాలతో నివాసాయోగ్య గృహాలు నిర్మించారు. దాంతో కాల్వ పూర్తిగా కబ్జాకు గురి అయింది.ఆ రోడ్డు పక్కగా నిర్మించిన సైడు కాల్వ నుంచి తమ గృహాల దాకా ఉన్న నాలాలను పూడ్చివేసి చదును చేసుకున్నప్పటికీ ఆర్ అండ్ బి,నీటి పారుదల,రెవెన్యూ శాఖలు ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆరోపణలు వినవస్తున్నాయి. ప్రధానంగా మున్సిపాలిటీ సంస్థ అక్కడ జరిగే నిర్మాణాల పట్ల చూసి చూడనట్లు ఉదాసినత వ్యవహరించిందనే ఆరోపణలు ఉన్నాయి,కొన్నేళ్ళ క్రితమే గ్రామపంచాయతీ స్థాయి నుంచి పురపాలక సంఘంగా అవతరణ జరిగినప్పటికీ పరకాల నాలా కబ్జాకు గురి అవుతూనే ఉందని పలువురు చెబుతున్నారు.దాంతో నారాయణ బొత్తల్ తాటివనం నుంచి కొద్ది దూరం మాత్రమే ప్రవహించే నాలా అక్కడ ఉన్న పొలాల భూముల్లో పారి చెరువుగా మారిపోయింది. నిర్మాణాలు జరుగుతున్నా సంబంధిత ఆయా శాఖల అధికారులు మౌనముద్ర వహించడం వెనుక ఆంతర్యం ఏమిటని జనం ప్రశ్నిస్తున్నారు. అలాగే దామెర చెరువుకు చెందిన 5 తూముల నాలాలు కబ్జాకు గురైనా ఆ అధికారులు చర్యలు తీసుకోకపోవడం గమనార్హం.




## పింగిళి కళాశాలలో కోవా సాఫ్ట్వేర్‌పై రెండు రోజుల జాతీయ కార్యశాల ముగింపు..!

**-లెఫ్టినెంట్ ప్రొఫెసర్ చంద్రమౌళి**



ప్రభాతవార్త- హన్మకొండ:
హనుమకొండ వడ్డేపల్లి పింగిళి ప్రభుత్వ మహిళా కళాశాల (స్వయం ప్రతిపత్తి)లో కళాశాల లైబ్రరీ ఐక్యూఏసి సంయుక్త ఆధ్వర్యంలో లైబ్రరీ ఆటోమేషన్ యూసింగ్ కోవా సాఫ్ట్వేర్ అనే అంశంపై రెండు రోజుల కార్యశాల పూర్తయినట్లు కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ చంద్రమౌళిక ఒక ప్రకటనలో తెలిపారు. కోవా సాఫ్ట్వేర్ ద్వారా గ్రంథాలయాల ఆధునీకరణను ఏ విధంగా చేయాలో వివరంగా ప్రతి ఒక్కరి చేత ప్రాక్టికల్‌గా ఇన్స్టాలేషన్ చేయించడం జరిగిందన్నారు. ఈ కార్యశాలకు దేశంలోని వివిధ రాష్ట్రాల నుండి గ్రంథాలయ పరిపాలనాధికారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్యబి.చంద్రమౌళి మాట్లాడుతూ మొదట కళాశాల లైబ్రరీ ఇంచార్జి జగదీష్‌ను అభినందిస్తూ ప్రస్తుత సాంకేతిక యుగంలో ప్రతిదీ డిజిటలైజేషన్ అవుతున్న సందర్భంలో కోహా లాంటి సేఫ్వేర్ యొక్క ఉపయోగాలు గ్రంథాలయ పరిపాలన అధికారులు అందరికి తెలియజేయాలనే ఉద్దేశంతో ఈ కార్యశాలను రెండు రోజులపాటు నిర్వహించడం జరిగిందన్నారు.ఈ కార్యశాలను రెండు రోజులపాటు నిర్వహించారు. ఈ కార్యశాల ముఖ్య అతిథిగా డాక్టర్ అంజయ్య, కాకతీయ యూనివర్సిటీ వరంగల్, విశిష్ట అతిథిగా డి.సత్యనారాయణరావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఐక్యూఏసీ కో-ఆర్డినేటర్ డా.జి.సుహాసిని, పింగిళి కళాశాల గ్రంథాలయ పరిపాలన అధికారి డా. బి.జగదీష్, పరీక్షల నియంత్రణ అధికారి డా.డి. రామకృష్ణారెడ్డి, ప్రభుత్వ కళాశాల డా. కృష్ణారెడ్డి, డా.శంకరయ్య, డా. వెంకటేశ్వర్లు, డా.భారత్, చంద్రశేఖర్, విజయ్‌కుమార్, సిహెచ్ మల్లేష్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు గణిత సామార్థ్యాన్ని పెంపొందించాలి



రాయపర్తి, ఆగస్టు 5, ప్రభాతవార్త
విద్యార్థులకు గణిత శాస్త్రంపై సామార్థ్యాన్ని పెంపొందించాలని జిల్లా డీసీఈబీ సెక్రటరీ గారే కృష్ణమూర్తి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో 4వ రోజు గణిత ఎఫ్ఎల్ఎన్ శిక్షణ తరగతుల కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1వ తరగతి నుంచి 5వ తరగతి వరకు చదువుతున్నటువంటి విద్యార్థినీ విద్యార్థులకు గణిత సామార్థ్యాలు పెంపొందించుటకు గణిత బోధించేటువంటి ఉపాధ్యాయిని ఉపాధ్యాయులకు ఎఫ్ఎల్ఎన్ శిక్షణలో తరగతులు ఉపయోగపడుతాయని అన్నారు. ఉపాధ్యాయిని ఉపాధ్యాయులకు అభ్యాస దీపికల ద్వారా విద్యార్థినీ విద్యార్థులకు వర్క్ బుక్స్ ద్వారా సులభతరం అవుతుందనీ అన్నారు. గణిత శాస్త్రంలో విద్యార్థిని విద్యార్థులకు ఆటపాటలతో, గణిత పజిల్స్ ఉపయోగించి గణితమును నేర్చుకొనుటకు విద్యార్థులకు దోహదపడే విధంగా శిక్షణ ఇవ్వడం జరిగిందని అన్నారు. నిజజీవితంలో గణితశాస్త్ర ఉపయోగం విద్యార్థులకు అందేలా తెలియపరచాలని అన్నారు. ఇట్టి శిక్షణ తరగతులు ఉపాధ్యాయుని ఉపాధ్యాయుల ద్వారా విద్యార్థులకు అభ్యాసన ప్రక్రియలు అన్ని కోణాలలో అందించే విధంగా పాఠశాల అభివృద్ధికి విద్యార్థుల భవిష్యత్తుకు దోహదపడుతాయని అన్నారు. శిక్షణ కోర్సు డైరెక్టర్ రాయపర్తి మండల ఎస్ఎల్ఎన్ నోడల్ ఆఫీసర్ పులి ఆనందం, ఉపాధ్యాయులకు సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఆర్పీలుగా, వ్యవహరించారు. జీ.రజనీకాంత్, ఎం.సతీష్‌కుమార్, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు సీఆర్పీలు, ఎంఆర్పీలు సిబ్బంది పాల్గొన్నారు.

## తహసీల్దార్‌ను కలిసిన కాంగ్రెస్ నాయకులు



రాయపర్తి, ఆగస్టు 5, ప్రభాతవార్త
రాయపర్తి మండల తహసీల్దార్ నూతనంగా బాధ్యతలు చేపట్టిన తహసీల్దార్ యం.శ్రీనివాస్, శనివారం కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా ఎస్సీ విభాగం ఉపాధ్యక్షుడు గబ్బెట బాబు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఉల్లెగుల యాదగిరి, మండల నాయకులు ఐరెడ్డి ఎల్లారెడ్డి, చెడిపాక యాకయ్య, మద్దెల వెంకటేశం, రామానాయక్ తదితరులు పాల్గొన్నారు.

## పర్వతగిరి తహసీల్దార్‌గా విజయసాగర్



పర్వతగిరి, ఆగస్టు 5, ప్రభాతవార్త
వరంగల్ జిల్లా పర్వతగిరి తహసీల్దార్‌గా విజయసాగర్ శనివారం బాధ్యతలు తీసుకున్నారు. సిద్దిపేట అర్బన్‌లో ఐదు సంవత్సరాలు పనిచేసి బదిలీపై వచ్చారు. గతంలో హుస్నాబాద్, చేర్యాల, ఏటూరునాగరంలో పనిచేశారు. కాగా తహసీల్దార్‌కు రెవిన్యూ సిబ్బంది పుష్పగుచ్చం అందించి స్వాగతం పలికారు.

## ఏసీపీని కలిసిన నేషనల్ హ్యూమన్ రైట్స్ చైల్ ఉమెన్ సభ్యులు



పరకాల, ఆగస్టు 5, ప్రభాతవార్త
పరకాల ఏసీపీగా పదవి బాధ్యతలు స్వీకరించిన కిషోర్‌కుమార్‌ను నేషనల్ హ్యూమన్ రైట్స్ చైల్డ్ ఉమెన్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ కార్యక్రమంలో హన్మకొండ జిల్లా కార్యదర్శి శ్యామ్, శ్రీను, కార్యదర్శి మేఘ రాజ్, నాయకులు, సంతోష్, గోవర్ధన్, అమరావతి, కళ్యాని, సుప్రియ, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల మధ్య విద్వేశాలు రెచ్చగొడుతున్న కేంద్రం

**- పేదలు, ధనికుల మధ్య పెరుగుతున్న అంతరాలు**

**- సిపిఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి**



ప్రభాతవార్త- హన్మకొండ:
మతాలకు, కులాలకు అతీతంగా కలిసి ఉండే భారతదేశ సంస్కృతిని దెబ్బతీస్తూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొడుతున్నదని సిపిఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి అన్నారు. శనివారం హనుమకొండ బాలసముద్రంలోని జిల్లా కార్యాలయంలో సిపిఐ దామెర మండల శాఖ మహాసభ నిర్వహించారు. ఈ మహాసభకు జిల్లా సమితి సభ్యులు కొట్టెపాక రవి అధ్యక్షతన వహించగా కర్రె బిక్షపతి ముఖ్య అతిథిగా హాజరైన మాట్లాడారు. దేశ స్వాతంత్రం వచ్చి ఏడున్నర దశాబ్దాలు కావస్తున్న పేదవాడు మరింత పేదవాడుగా ధనికుడు మరింత ధనవంతుడిగా మరిపోయారని, సమాజంలో రోజు రోజుకు అంతరాలు పెరుగుతున్నాయన్నారు. పేదవానికి విద్య, వైద్యం కూడు, నీడ ఉపాధి అవకాశాలు లేక దారిద్ర్య దిగువ రేఖకు ఆకలికి అలమటిస్తున్నారని అన్నారు. ఈ సందర్భంగా మండల నూతన సమితిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సిపిఐ దామెర మండల కార్యదర్శి అంబి సాంబయ్య, సహాయ కార్యదర్శులుగా ఎడ్ల మంజుల, దండు భాస్కర్, కోశాధికారి గొలుసుల దేవేందర్, కమిటీ సభ్యులుగా మరో 11 మందిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం

**నర్సంపేట, ఆగస్టు 5, ప్రభాతవార్త**

బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని నర్సంపేట మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్ అన్నారు. గత 9 సంవత్సరాలు గడిచిన తెలంగాణ ప్రభుత్వం పేదలకు రేషన్ కార్డులు ఇవ్వలేదని సాంబయ్య గౌడ్ అన్నారు.మీ ఇంటికి మన కాంగ్రెస్ కార్యక్రమంలో భాగంగా నర్సంపేట పట్టణంలోని 22వ డివిజన్ సాయినగర్‌లో శనివారం ఇంటింటికి మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్ పర్యటిస్తూ ప్రజలకు టిఆర్ఎస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందుతున్నాయా అన్న విషయంపై అడిగి తెలిసుకున్నారు.అనంతరం రాబోయే కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇల్లు లేని ప్రతి కుటుంబానికి 5 లక్షల రూపాయల విలువచేసే ఇందిరమ్మ ఇంటి పథకం అమలవుతుందని ,కాంగ్రెస్ ప్రభుత్వం రేషన్ కార్డులు,సదరం సర్టిఫికెట్ల ప్రక్రియ నిరంతరం కొనసాగించి అర్హులందరికీ అందజేస్తారని,తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకీ పట్టం కట్టాలని,నర్సంపేటలో దొంతి మాధవరెడ్డి గెలుపుకు ప్రజలందరూ సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దండెం రతన్ కుమార్, పట్టణ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు వేముల సాంబయ్య గౌడ్, కార్యదర్శి నాంపల్లి వెంకటేశ్వర్లు, 22 వ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు కోయా శ్రీనివాస్, పొగరు దేవేందర్, యూత్ అధ్యక్షులు జీవుల కార్తీక్, ఉపాధ్యక్షులు సాయి పటేల్, విద్యార్థి సంఘం పట్టణ అధ్యక్షులు కటారి ఉత్తమ్ కుమార్, యువ నాయకులు రాసమల్ల బాలు, దేశి సందీప్ పాల్గొన్నారు.



నర్సంపేట వార్త

# రియల్ వ్యాపారుల దాడిని ఖండిస్తున్నాం..

**నర్సంపేట, ఆగస్టు 5, ప్రభాతవార్త**



9వ వార్డు నెక్కొండ రోడ్ నర్సంపేట పట్టణ వాస్తవ్యులు షేర్ల వీరస్వామి మరియు వారి కుటుంబ సభ్యులపై శుక్రవారం ఉదయం కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారాలు భౌతికంగా దాడికి పాల్పడి వారిని వారి కుటుంబ సభ్యులను భయభ్రాంతులకు గురి చేయడాన్ని మేము తీవ్రంగా ఖండిస్తున్నాం.రియల్ ఎస్టేట్ వ్యాపారానికి సంబంధించిన విషయాలు ఏమున్నా అధికారుల దగ్గర తేల్చుకోవాలి,లేదంటే సామరస్యంగా మాట్లాడి తేల్చుకోవాలి అంతేకానీ ఇంటి మీదకి పోయి దాడి చేయడం అనాగరీకం,ఆదిమానవుల నాటి సంప్రదాయం.నర్సంపేట పట్టణ అభివృద్ధి వైపు దూసుకెళ్లే తరుణంలో ఇలాంటి చర్యలు ఆహ్వానించదగినవి కాదు.9వ వార్డులో రాజకీయాలకు అతీతంగా అందరం ఒకే కుటుంబంగా కలిసి ఉంటున్నాం,మాలో ఒకరికి ఇబ్బంది జరుగుతుంటే ఏ ఒక్కరు దాన్ని సహించరు,చూస్తూ ఊరుకోరు.షేర్ల వీరస్వామి కుటుంబ సభ్యులను పరామర్శించి,దాడి చేసిన వారి మీద చట్టపరమైన చర్యలు తీసుకోని షేర్ల వీరస్వామి కుటుంబానికి న్యాయం జరాగే వరకు వైపే ఉంటామని 9వ వార్డులోని పెద్దలు ముఖ్యులు, యువకులు అందరు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాయిడి కీర్తి రెడ్డి, రాయిడి దుశ్యంత్ రెడ్డి, వలస సత్యనారాయణ, బొద్దిరెడ్డి నర్సింహరెడ్డి, ఎస్ఎన్ హరిబాబు, మల్లాది రవీందర్ రెడ్డి, దొంగరి నవీన్, గొడిశాల గిరినాథ్, మొద్దు వేణు, గుగులోతు భద్రు, పసరగొండ రమేష్, చొప్పరి ఓదెలు, భిక్షపతి తోట, నూనె మల్లయ్య, కర్ల వెంకటరెడ్డి, షేర్లశ్రీనివాస్, షేర్లమధు, గొడిశాల అనిల్, కొలవుల ప్రసాద్, కొడిజుట్టు రవికుమార్, కలువచర్ల హరికృష్ణ, మొటం విక్రమ్, అశోక్, వేణు, అనంత రెడ్డి, సందీప్, కమల్ తదితరులు పాల్గొన్నారు.

# తల్లిపాల వారోత్సవాల అవగాహన,సఖీ సేవలపై అవగాహన కార్యక్రమం

**నర్సంపేట, ఆగజ్టు 5, ప్రభాతవార్త**



తల్లిపాల వారోత్సవాల అవగాహన,సఖీ సేవలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.శనివారం అవగాహన కార్యక్రమాన్ని నర్సంపేట మండలంలోని అంగన్వాడీ కేంద్రాలైనా శాంతి నగర్, హరిజనవాడ, సంజయ్ నగర్ అంగన్వాడీ కేంద్రాలలో తల్లిపాల వారోత్సవాల సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో సఖి కేంద్రం గురించి అవగాహన కల్పించడం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో దార్ల రమాదేవి(కౌన్సిలర్), సంజయ్ నగర్ వార్డు కౌన్సిలర్ కీర్తి రెడ్డి, ఝాన్సీ(అంగన్వాడీ సూపర్వైజర్), సఖి కేంద్రం లీగల్ అడ్వకేట్ శోభారాణి, కౌన్సిలర్ నిర్మల దేవి, రమాదేవి, అంగన్వాడీ టీచర్ రాధా, అంగన్వాడీ టీచర్ ఉమాదేవి పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో దార్ల రమాదేవి మరియు కీర్తి రెడ్డి కౌన్సిలర్లు మాట్లాడుతూ తల్లిపాల ప్రాముఖ్యత గురించి చెప్పడం జరిగింది.ఝాన్సీ అంగన్వాడీ సూపర్వైజర్ మాట్లాడుతూ తల్లిపాలు ఏవిధంగా పట్టాలి తల్లిపాలలో ఉండే పౌష్టికాలు,గర్భిణి అయినా ప్రతి స్త్రీ నేను బిడ్డకి పాలు ఇస్తాను అని అనుకోవాలి అలా అనుకున్నప్పుడు శరీరంలో హార్మోన్స్ అలా ఉత్పత్తి అయి పాలు సులువుగా వస్యాఇ అని వివరించారు.

# సెకండ్ ఏఎన్ఎమ్‌లను పర్మినెంట్ చేయాలి

**నర్సంపేట, ఆగస్టు 5, ప్రభాతవార్త**



సెకండ్ ఏఎన్ఎమ్‌లకు ఎలాంటి షరతులు లేకుండా పర్మినెంట్ చేయాలని శనివారం ఏఎన్ఎమ్‌లు పిహెచ్‌సి ముందు నిరసన వ్యక్తంచేశారు. మండలంలోని బానోజిపేట పిహెచ్‌సి పరిధిలో పనిచేస్తున్న సెకండ్ ఏఎన్ఎమ్‌లు రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా శనివారం ప్లేకార్డులు చేతబూని నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 16 సంవత్సరాలుగా నిబద్ధతతో కష్టపడి విధులు నిర్వహిస్తున్న తమకు పర్మినెంట్ చేయకుండా పరీక్షల ద్వారా ఎంపిక చేయడం సమంజసం కాదని అన్నారు.కరోనా సమయంలో కుటుంబాన్ని వదిలి విదులు నిర్వహించామని తెలిపారు.తెలంగాణ ఉద్యమ సమయంలో తాము కూడా పోరాటం చేశామని పేర్కొన్నారు.సీఎం కేసీఆర్, వైద్య ఆరోగ్య శాఖమంత్రి హరీష్ రావులు మా శ్రమను గుర్తించి,ఎలాంటి కండీషన్స్ లేకుండా వెంటనే పర్మినెంట్ చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏఎన్ఎమ్‌లు సుజాత, చంద్రకళ, శైలజ, రజిత, సాలమ్మ, కవతి, సుజాత, రజిత తదితరులు పాల్గొన్నారు.

# సమాచార హక్కుచట్టం మండల అధ్యక్షునిగా నీలం సుధాకర్

**నల్లబెల్లి, ఆగస్టు 5, ప్రభాతవార్త**



నల్లబెల్లి మండల సమాచార హక్కు చట్టం పర్యవేక్షణ కమిటీ అధ్యక్షునిగా మండలంలోని శనిగరం గ్రామానికి చెందిన నీలం సుధాకర్‌ను ఏకగ్రీవంగా ఎంపిక చేసినట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు కాట కుమారస్వామి, పేర్కొన్నారు. ఈ సందర్భంగా కుమారస్వామి మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుండి వచ్చే నిధులను నేరుగా పేదవారికి అందకుండా అవినీతి దారులు అక్రమాలకు పాల్పడుతున్నారని ఇలాంటి సంఘటనలు ఆర్‌టిఐ ద్వారా బయటపెట్టి లబ్ధిదారులకు చేరుకునే విధంగా పరిరక్షణ కమిటీ సేవలు అందిస్తుందన్నారు. అనంతరం నీలం సుధాకర్‌ను మండల అధ్యక్షునిగా ఎంపిక చేసినట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జి పూర్ణకమార్, న్యాయశాఖ ఇంచార్జి రేమోద్దిన్, ప్రధాన కార్యదర్శి మన్నెం వీరేందర్‌రెడ్డి, యూత్ కన్వీనర్ సాదబోయిన రాజు, జిల్లా ఉపాధ్యక్షుడు మల్లాడి వీరారెడ్డి, నర్సంపేట నియోజకవర్గ అధ్యక్షుడు జాటోతు యాకుబ్ తదితరులు పాల్గొన్నారు.

# ముర్రుపాలే బిడ్డకు అమృతఆహారం

**నల్లబెల్లి, ఆగస్టు 5, ప్రభాతవార్త**



అప్పుడే పుట్టిన బిడ్డకు తల్లి నుండి వచ్చే ముర్రుపాలే అమృతా హారమని ఆ పాలను బిడ్డకు వెంటనే పట్టించాలని పంచాయతీ కార్యదర్శి పాక ప్రశాంత్, ఏఎన్ఎం జెస్సికా పేర్కొన్నారు. తల్లిపాల వారోత్సవాల సందర్భంగా మండలంలోని లెంకాలపల్లి గ్రామంలో అంగన్‌వాడి టీచర్ ఆకుల సునిత అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న వారు మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలు శిశువుల పాలిట ఆధునిక దేవాలయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న అంగన్వాడీ కేంద్రాలు గర్భిణీ బాలింతలు ఆరు నెలల నుండి, ఐదు సంవత్సరాల లోపు పిల్లలకు పోషకాహారం అందించడం, విద్యను అందిస్తూ ఆదునిక దేవాలయాలుగా మారాయన్నారు. ముర్రు పాలను పట్టించడం వల్ల బిడ్డ ఎదుగుదలతో పాటు జీవితాంతం అనారోగ్యాల భారిన పడకుండా రోగ నివారణ శక్తిని పెంపొందిస్తాయన్నారు. తప్పనిసరిగా తల్లులు వైద్య సిబ్బంది, అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్ల సూచనలను పాటించి బిడ్డకు అమృతహారానిన్ని అందించాలన్నారు. కార్యక్రమంలో ఆశా వర్కర్లు రాదమ్మ, రమ, ఏఎన్ఎంలు అన్నమ్మ, ఆయా రాజమ్మ తదితరులు పాల్గొన్నారు.

# పెద్దన్నపై తప్పడు ప్రచారం చేస్తే ఖబర్దార్

**– కాంగ్రెస్ నాయకులపై మండిపడ్డ మండల పార్టీ అధ్యక్షుడు సంగని సూరన్న**

**నెక్కొండ, ఆగస్టు5, ప్రభాతవార్త**



నర్సంపేట నియోజకవర్గ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డిపై తప్పుడు ప్రచారం చేస్తే ఊరుకునేది లేదని కాంగ్రెస్ నాయకులపై మండల పార్టీ అధ్యక్షులు సంగని సూరన్న మండిపడ్డారు. శనివారం మండల కేంద్రంలో ఆర్అండ్‌బి గెస్ట్‌హౌలో శనివారం నాడు నిర్వహించిన విలేకరుల సమావేశంలో మండల పార్టీ అధ్యక్షుడు సంగని సూరన్న మాట్లాడుతూ ఇటీవల భారీ వర్షాలకు పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం కింద చెక్కులు అందజేయాలని కొంత మంది కాంగ్రెస్ నాయకులు కలెక్టర్‌కు మెమోరాండం అందించి ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డిపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని మా పెద్దనపై తప్పుడు ప్రచారం చేస్తే ఊరుకునేది లేదని కాంగ్రెస్ నాయకులపై తీవ్రంగా మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపిపి జాటోతు రమేష్‌నాయక్, జడ్పీటిసి సరోజన హరికిషన్, నెక్కొండ మండల ఉపసర్పంచ్ వీరభద్రం, ఆర్ఎస్ఎస్ జిల్లా నాయకులు చెన్నకేశవరెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన వైస్ ఎంపిపి దోనికెల సారంగపాణి, మండల నాయకులు గాదె భద్రయ్య, కారింగుల సురేష్, బొల్లెబోయిన వీరస్వామి, వాగ్యనాయక్, ఈదునూరి యాకన్న, కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

# గణిత శిబిరాన్ని సందర్శించిన డీఈవో

**నెక్కొండ, ఆగస్టు5, ప్రభాతవార్త**



నెక్కొండ జడ్పి హెచ్ఎస్ పాఠశా లలో ఎఫ్ఎల్ఎన్ గణిత శిక్షణ శిబిరాన్ని డీఈవో వాసంతి శ్రీనివాస్ సందర్శించారు. ఈ సందర్భంగా డీవో ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి ఉపాధ్యాయుడు సమయపాలన పాటిస్తూ పాఠశాలలోని ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ చూపిస్తూ ఎఫ్ఎల్ఎన్ శిక్షణలో నేర్చుకున్న అంశాలకు పాఠశాలలో తప్పనిసరిగా వినియోగించుకొని గణితంలో ప్రతి విద్యార్థి చతుర్విద ప్రక్రియలు పరిపూర్ణంగా నేర్చుకోవడానికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కోర్సు డైరెక్టర్, ఎఫ్ఎల్ఎన్ నోడల్ ఆఫీసర్ ఉండ్రాతి సుజన్‌తేజ, కాంప్లెక్ హెడ్ మాస్టర్ రంగారావు, ఆర్పీలు రామకృష్ణ, ఈర్యలు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి బియ్యం సహాయం



**నల్లబెల్లి, ఆగస్టు 5, ప్రభాతవార్త**

మండలంలోని నందిగామ గ్రామానికి చెందిన నత్తి సమ్మయ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందడంతో ఆ కుటుంబానికి అభ్యుదయ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 25 కిలోల బియ్యంతో పాటు ఆర్థిక సహాయాన్ని శనివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో యూత్ కార్యదర్శి అడ్డ రాజు, కానుగంటి సుమన్, బొమ్మకంటి రవి, సుధాకర్, రాజు, రాజ్‌కుమార్, బిక్షపతి, ప్రశాంత్, అజయ్, తదితరులు పాల్గొన్నారు.

# జడ్పీ కార్యాలయం ముందు టిపిటిఎఫ్ నిరసన

**జడ్పీ డిప్యూటీ సీఈఓకు వినతి పత్రం**
**జీపీఎఫ్ సమస్యలు వెంటనే పరిష్కరించాలి**
**టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు హట్కర్ సమ్మయ్య**



**ములుగు, ఆగస్టు 5, ప్రభాతవార్త :** ఉపాధ్యాయుల జీపీఎఫ్ సమస్యలు వెంటనే పరిష్కరించాలని టీపీటీఎఫ్ ములుగు జిల్లా అధ్యక్షులు హట్కర్ సమ్మయ్య అన్నారు. జీపీఎఫ్ సమస్యలు పరిష్కరించనందుకు నిరసనగా శనివారం టిపిటిఎఫ్ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేశారు. అనంతరం జడ్పీ డిప్యూటీ సీఈఓ మాదేవికి పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సమ్మయ్య మాట్లాడుతూ పదవి విరమణ పొందిన వారి నియమనిబంధన మేరకు ఏక మొత్తం పదవి విరమణ పొందిన నాడే చెల్లించాల్సి ఉంటుందని, కానీ నేడు జిల్లా పరిషత్ అధికారులు మంజూరు చేసి ఈ కుబేర్‌లో వేస్తే నెలలు, సంవత్సరాలు ఎదురుచూడాల్సి వస్తుందని తెలిపారు. ప్రభుత్వం వివక్షత చూపుతున్నదని సాధారణ భవిష్యత్ నిధి జీపిఎఫ్ ఉన్న ఆర్థిక ఆంక్షలను తొలగించాలని పేర్కొన్నారు. మంజూరు చేయబడిన పెండింగ్‌లో ఉన్న లోన్లు పార్ట్ ఫైనల్ మరియు ఫైనల్ పే మెంట్ వెంకటనే విడుదల చేయాలని, లోన్లు పార్ట్ ఫైనల్ దరఖాస్తు చేసుకున్న నెలలోనే గత మాదిరిగా చెల్లింపు జరగాలని 2006-2007 నుండి 2021-2022 వరకు జడ్పీ జిపిఎఫ్ ప్రభుత్వం చెల్లించవలసిన 2741.82 కోట్ల వడ్డీ బకాయిలు వెంటనే విడుదల చేయాలని తెలిపారు. జడ్పీ వారు చెల్లించవలసిన బూస్టర్ స్కీం బకాయి ప్రభుత్వం విడుదల చేయాలని 2013-2014 నుండి నేటి వరకు మరణించిన ఉద్యోగి ఉపాధ్యాయులకు చెల్లించవలసిన బూస్టర్ స్కీం నిధులు ప్రభుత్వం విడుదల చేయాలని ములుగు జిల్లా అధ్యక్షుడు హట్కర్ సమ్మయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల టిపిటిఎఫ్ బాధ్యులు వి. శ్యాంసుందర్, జయం నాగరాజు, వైనాల స్వామి, కె. కేదారి, బి. రతన్, ఎం. శ్రీనివాస్, బి. బద్రు తదితరులు పాల్గొన్నారు.

# వరద బాధితులను సిఎం కేసిఆర్ ప్రభుత్వం ఆదుకుంటుంది



**ములుగు, ఆగస్టు 5, ప్రభాతవార్త :** ఇటీవల కురిసిన అతిభారీ వర్షాల కారణంగా ములుగు జిల్లాలో చెరువులు కుంటలు తెగిపోయి పంటలు నష్టపోవడంతో పాటు ప్రాణ నష్టం జరిగిందని మహబూబాబాద్ మాజీ ఎంపీ అజ్మీర సీతారాం నాయక్ అన్నారు. వరద బాధితులను, రైతులను ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదుకుంటుందని ఆయన తెలిపారు. నాలుగు రోజులుగా కురిసిన భారీ వర్షాల కారణంగా మారేడు గొంద చెరువులోకి భారీ స్థాయిలో వరద నీరు చేరి కట్ట మూడు చోట్ల తెగిపోయిందని అన్నారు. వరద నీటి ఉధృతికి పంటపొలాలు కొట్టుకుపోయి ఇసుకమేటలు పెట్టి ఆనవాళ్లు లేకుండా పోయాయని పేర్కొన్నారు. చెరువు ఆయకట్టులో లక్ష్మీదేవిపేట, బూర్గుపేట, ఆనందపురం, చక్రవర్తిపల్లె గ్రామాల నిరుపేద రైతులు పంట భూములను సాగుచేసుకుంటున్నారని, ఈ క్రమంలో చెరువు తెగిపోవడం దురదృష్టకరమని ఆయన తెలిపారు. చెరువు తెగిపోవడంతో వచ్చిన వరద నీటిలో బూర్గుపేట గ్రామానికి చెందిన ఒకే కుటుంబానికి చెందిన బండ సారయ్య, సారమ్మ, రాజమ్ములు గల్లంతు కావడం బాధాకరమని ఆయన ఆవేదన చెందారు. మారేడు చెరువు తెగిన వరద నీటి ఉధృతికి ఊరవాగు రోడ్డు కూడా తెగిపోయిందని, దీనితో ప్రజలకు రాకపోకలు స్తంభించాలని అన్నారు. కాగా మారేడు గొండ చెరువు గత 50 సంవత్సరాలలో మూడు సార్లు కట్టతెగిపోయి రైతులు తీవ్రంగా నష్టపోయారని గ్రామస్తులు తెలిపారు. కట్టను పటిష్టంగా నిర్మించాలని ఈ కట్టను వెడల్పుగా చేసి కట్టపైనే రోడ్డును వేసి బలోపేతంగా నిర్మిస్తే కట్ట తెగిపోయే ప్రమాదముండదని రైతులు ఎంపీ దృష్టికి తీసుకుపోయారు. ఈ సందర్భంగా ఆయన వెంట జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్, డా. అమర్ సింగ్, లక్ష్మీదేవిపేట సర్పంచ్ గట్టు కుమారస్వామి, బిఆర్ఎస్ నాయకులు బుర్ర సమ్మయ్య, మండల శ్రీధర్ రెడ్డి, బుల్లెట్ ఓదెలు, గ్రామ కమిటీ అధ్యక్షులు గట్టు శ్రీనివాస్, గొర్రె దిలీప్ తదితరులు

## వరద బాధితులకు ఉచిత వైద్య శిబిరం



**ఏటూర్‌నాగారం, ఆగస్టు 5, ప్రభాతార్త:** వరద ముంపుకు గురైన ఏటూర్‌నాగారం మండలంలోని కొండాయి, మల్యాల, ఎలిశెట్టి పల్లి, అల్లంవారి గన్‌పూర్ మరియు గొత్తికోయ కుటుంబాలకు ఏటూర్‌నాగారం, వాజేడు కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం ఆదివారం నిర్వహించారు. ఈ వైద్యశిబిరాన్ని ఐటిడిఎ ఏపీవో వసంతరావు, ఎఎస్‌పీ సంకీర్త్, సీఐ రాజు హాజరై ప్రారంభించారు. అనంతరం వైద్యులు ప్రజలకు వైద్య పరీక్షలు చేసి ఉచిత మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎండి అజ్మత్ ఖాన్, ఏవో దామోదర స్వామి, ఎస్ఐ కృష్ణ ప్రసాద్, ఎస్ఐ 2 రామకృష్ణ, డాక్టర్ ప్రవీణ్ చందర్, హబీబ్ ఖాన్, లక్ష్మణ్ దేవ్, గంజి శివ శంకర్, సామాజిక వైద్యశాల డాక్టర్ల బృంధం తదితరులు పాల్గొన్నారు.

## వరద బాధితులకు ఆదర్శ కాలనీవాసుల సహాయం



**ఏటూరునాగారం రూరల్ ప్రభాతవార్త:** ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ముంపుకు గురైన ఏటూరునాగారం మండలంలోని కొండాయి, మల్యాల, దొడ్ల, అల్లవారి ఘనపురం వరద బాధిత ఆదివాసీ గిరిజన కుటుంబాలకు హనుమకొండ 53వ డివిజన్ ఆదర్శ కాలనీవాసులు తమ వంతు సహాయంగా 300 కుటుంబాలకు రూ.50వేలు విలువైన వంట పాత్రలను శనివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ కాలనీ అభివృద్ధి కమిటీ గౌరవ సలహాదారుడు సుందర్‌రావు, అధ్యక్షులు వేణుగోపాల్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి పరికిపండ్ల వేణు, కోశాధికారి నరసింహస్వామి, ఉపాధ్యక్షులు విద్యాసాగర్‌రెడ్డి, కార్యదర్శి రామిరెడ్డి, సభ్యులు వెంకటరెడ్డి, సామాజిక న్యాయవేదిక ములుగు జిల్లా మహిళా అధ్యక్షురాలు మడే పూర్ణిమ, విభాగం అధ్యక్షులు కొప్పుల రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## రైతుల కోసం పనిచేస్తున్న ప్రభుత్వం

**-గోవిందరావుపేట మండల ఎంపీపీ సూడి శ్రీనివాసరెడ్డి**



**గోవిందరావుపేట ప్రభాతవార్త:** మండలంలో ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి, ఇది రైతు ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం పనిచేస్తున్న ప్రభుత్వం అని ఎంపీపీ సూడి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శ్రీనివాసరెడ్డి హాజరై, మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల రైతు కోఆర్డినేటర్ పిన్నింటి మధుసూదన్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి లకావత్ నరసింహ నాయక్, ములుగు జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ నెమలి బాలకృష్ణ, పృధ్వీరాజ్ ఉట్ల, ఎంపీటీసీలు వెలిశాల స్వరూప, ఆలూరి శ్రీనివాసరావు, ఎండి.బాబర్, మండల కోఆప్షన్ సభ్యుడు, రైతు మండల అధ్యక్షులు సూరనేని రవీంద్రబాబు, మచ్చాపూర్ సర్పంచ్ రేగూరి రవీందర్, మండల ఉపాధ్యక్షులు చుక్క గట్టయ్య, గ్రామ రైతు కోఆర్డినేటర్లు కొలసాని శ్రీనివాసరావు, పి.శ్రీరామ్‌రెడ్డి, బొల్లం ప్రసాద్, మండల బీసీ సెల్ అధ్యక్షులు నాగాచారి, గోవిందరావుపేట మహిళ అధ్యక్షురాలు బత్తుల రాణి, సీనియర్ నాయకులు దర్శనాల సంజీవ, కొండి రమేష్, వెంకన్న, డాక్టర్ హేమాద్రి, పాల్గొన్నారు.

## తల్లి పాలలలో అధిక పోషక విలువలుంటాయి

**ఏటూర్‌నాగారం, ఆగస్టు 5, ప్రభాతార్త:** తల్లిపాలలో అధిక పోషక విలువలు ఉంటాయని, ముర్రు పాలు బిడ్డకు శ్రేయస్కరమని అంగన్‌వాడీ సూపర్ వైజర్ అఫ్రీన్ అన్నారు. తల్లిపాల వారోత్సవాల దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని ఒడవాడ అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం 8 అంగన్‌వాడీ కేంద్రాల వారు కలిసి తల్లిపాల దినోత్సవ వారోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్ వైజర్ అఫ్రీన్ పాల్గొని తల్లులను ఉద్దేశించి మాట్లాడుతూ బిడ్డ పుట్టిన గంటలోపే ముర్రు పాలు పట్టించినట్లయితే శిశువుల్లో రోగ నిరోధక శక్తి పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు శ్రీలత, లలిత కుమారి, సరోజ, రాజేశ్వరి, పద్మ, లలిత, భవానీ, తరంగిణి, ఆశా వర్కర్ స్వరూప, అంగన్‌వాడీల పరిధిలోని బాలింతలు పాల్గొన్నారు.

# ములుగు వార్త

## సెకండ్ ఏఎన్ఎంలను రెగ్యులర్ చేయాలి

**ఏఐటియుసి జిల్లా కార్యదర్శి జంపాల రవీందర్**



**ములుగు, ఆగస్టు 5, ప్రభాతవార్త :** తెలంగాణ స్టేట్ సెకండ్ ఏఎన్ఎం యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ములుగు జిల్లా కలెక్టరేట్ ముందు శనివారం ఏఎన్ఎంలు ధర్నా నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా హాజరైన ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి జంపాల రవీందర్ మాట్లాడుతూ గత 17 సంవత్సరాలుగా రెండవ ఏఎన్ఎంలు సేవలు చేస్తూ కరోనా సమయంలో ముందుండి సేవలు చేశారని తెలిపారు. అలాంటి వారిని రెగ్యులర్ చేయకుండా నూతనంగా నియమించడానికి నోటిఫికేషన్ ఇవ్వడాన్ని తాము ఖండిస్తున్నామని అన్నారు. న్యాయమైన డిమాండ్ల కోసం చలో హైదరాబాద్ కార్యక్రమానికి వెళుతున్న ఏఎన్ఎంలను, ఏఐటియుసి నాయకులను పోలీసులు అరెస్టు చేయడం దుర్మార్గమైన చర్యని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కోడి సుజాత, శకుంతల, లలిత, రాజ్యలక్ష్మీ, సుమలత, పుణ్యవతి, సమ్మక్క, పుష్పలత, గంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

## బూర్గుపేట బాధితులకు రోటరీ క్లబ్ సహాయం

**125 కుటుంబాలకు నిత్యావసర సరుకులు**
**నిత్యావసర వస్తువులను అందించిన గోవింద్ నాయక్**



**ములుగు, ఆగస్టు 5, ప్రభాతవార్త :** బూర్గుపేట మారేడు గొండ చెరువు వరద బాధితులకు రోటరీ క్లబ్ కంటోన్మెంట్ సికింద్రాబాద్ వారు 125 మంది కుటుంబాలకు నిత్యావసర వస్తువులు అందజేశారు. ఈ సందర్భంగా ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్ మాట్లాడుతూ ములుగు జిల్లా లక్ష్మీదేవిపేట గ్రామంలో కురిసిన అత్యధిక వర్షపాతం కారణంగా మారేడు గొండ చెరువు తెగిపోయి రైతులు, గ్రామస్తులు నష్టపోయారని తెలిపారు. రోటరీ క్లబ్ వారు వరద బాధితులకు నిత్యావసర వస్తువులు అందజేయం అభినందనీయమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ అధ్యక్షులు ఆర్‌టిఎన్ రామశేషగిరిరావు, సెక్రటరీ ఆర్‌టిఎన్ చంద్రశేఖర్ రెడ్డి, ఆర్‌టిఎన్ రాజా శ్రీరాం, ఆర్‌టిఎన్ రాంచంద్ర, భారాస నాయకులు సూర్యనేని మురళీధర్ రావు, బుర్ర సమ్మయ్య, సర్పంచ్ గట్టు కుమార స్వామి, మండల శ్రీధర్ రెడ్డి, కూరెళ్ల రామాచారి, జాగృతి నాయకులు అంతటి రాము, మండల అధికార ప్రతినిధి ముడిగె రాజ్ కుమార్, గట్టు శ్రీనివాస్, అల్లం కుమార్, డా. అమర్ సింగ్, బుల్లెట్ ఓదెలు, దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

## వర్కింగ్ జర్నలిస్ట్ మండల అధ్యక్షులుగా సురేష్

**ప్రధాన కార్యదర్శిగా వడ్లకొండ వీరయ్య**
**సలహాదారులుగా 9మంది ఎన్నిక**





**మంగపేట ఆగస్టు 5, ప్రభాతవార్త** మంగపేట మండలంలో పలు పత్రికల్లో పని చేస్తున్న వర్కింగ్ జర్నలిస్ట్‌ల సమావేశాన్ని శనివారం మల్లూరులో ధర్మపురి శ్రీనివాస్, నిమ్మగడ్డ శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈసమావేశంలో అధ్యక్షులుగా వేమా సురేష్, ప్రధాన కార్యదర్శిగా వడ్లకొండ వీరయ్యను ఓటు వేసి ఎన్నుకున్నారు. ఈసమావేశంలో 35మంది విలేకరులు హాజరై ఓటింగ్‌లో పాల్గొన్నారు. ముందుగా జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలపై విలేకరులు అందరూ వారి అభిప్రాయాలను, సమస్యలను తెలిపారు. అనంతరం కమిటీ ఎన్నిక గురించి చర్చించిన అనంతరం అధ్యక్ష ఎన్నికకు ముగ్గురు పోటీలో ఉండగా ఎన్నికను నిర్వహించారు. కార్యక్రమంలో ఎర్రం స్వామి, కల్లెబోయిన శ్రీనివాస్, అకినేపల్లి వెంకన్న, వడ్లకొండ శ్రీనివాస్, మఠం రమేష్, మేడ ఆదినారాయణ, ధర్మపురి శ్రీనివాస్, మఠం రమేష్, నిమ్మగడ్డ శ్రీనివాస్, కటుకూరి సాంబశివరావు, అక్కపెల్లి నరేష్, రాజేష్, కురుమెళ్ళ శ్యామ్, జానపట్ల జయరాజ్, సురేందర్, పవన్‌కుమార్, స్నేహకుమార్ తదితరులు

# విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలి



చెన్నారావుపేట, ఆగస్టు 5, ప్రభాతవార్త
ప్రైవేటుకు దీటుగా ఉపాధ్యాయులు విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలని జిల్లా విద్యాశాఖాధికారిని డి.వాసంతి అన్నారు. మండలంలోని కస్తూర్బాగాంధీ గురుకులాన్ని శనివారం సందర్శించారు. గురుకులంలోని రికార్డులు, రిజిస్టర్లు, పరిశీలించారు. అలాగే పదవ తరగతి గదిలోకి వెళ్లి విద్యార్థులతో మాట్లాడారు. సైన్స్ సబ్జెక్టులో పలు అంశాలపై విద్యార్థులను ప్రశ్నలు అడిగారు. అనంతరం మండల స్థాయిలో ఉపాధ్యాయులకు జరుగుతున్న తొలిమెట్టు శిక్షణ కార్యక్రమాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా డీఈవో మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తు ఉపాధ్యాయుల చేతుల్లోనే ఆధారపడి ఉంటుందన్నారు. వారిలో అభ్యాసన సామార్థ్యాలు పెంపొందించాలన్నారు. ప్రభుత్వ పాఠశాల నుండే మెరుగైన విద్య, నాణ్యమైన వసతులు అందుబాటులో ఉంటాయన్నారు. ఉపాధ్యాయులు సమయపాలన పాటిస్తూ విద్యార్థులను ప్రోత్సహించాలన్నారు. అలాగే ప్రతి విద్యార్థి ఆయా సబ్జెక్టుల వారిగా పురోగతి సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ ఇంచార్జి కోర్సు డైరెక్టర్ పాపమ్మ, కాంప్లెక్స్ హెచ్ఎం రజిని, తేజస్విని, స్టేట్ రిసోర్స్ పర్సన్ రాయపు రెడ్డి, మండల రిసోర్స్ పర్సన్లు సుధాకర్‌రెడ్డి, సాంబయ్య, రవి, ప్రతాప్‌తో పాటు ఉపాధ్యాయులు, ఎంఆర్సీ సిబ్బంది పాల్గొన్నారు.

# మోరంచపల్లి వాసులకు ప్రభుత్వం అండగా ఉంటుంది

## జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్



భూపాలపల్లి రూరల్, ఆగస్టు 5 ప్రభాతవార్త:
వరదల వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్న మోరంచపల్లి వాసులకు ప్రభుత్వం అండగా ఉంటుందని, ఎవరూ అధైర్య పడోద్దని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్ గౌడ్ అన్నారు. శనివారం వరదలతో నష్టపోయిన 40 మంది వరద బాధిత గౌడ కుటుంబాలకు నిత్యవసర సరుకులు, బియ్యం, చీరె పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. బాధితులకు ఎమ్మెల్యే వెన్నుదన్నుగా నిలిచారన్నారు. ఇప్పటికే జీఎంఆర్ఎం ట్రస్టు ద్వారా ఇంటికి రూ. 4వేలు, అలాగే ప్రభుత్వం ద్వారా రూ. 10వేల చెక్కులను అందించడం జరిగిందని తెలిపారు. అలాగే అసెంబ్లీలో కూడా మోరంచపల్లి గ్రామ పరిస్థితిని ఎమ్మెల్యే మాట్లాడారని గుర్తు చేశారు. ఎవరికి కూడా ఇబ్బందులు లేకుండా ఎల్లవేళలా ఎమ్మెల్యే సహకారం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో చిర్ర రాజు, నూకల నర్సింహరెడ్డి, బుర్ర కుమారస్వామి, తాటి అశోక్, బుర్ర సునిత, పెరుమాండ్ల తిరుపతి, కోల రాజమల్లు, బుర్ర సదానందం తదితరులు పాల్గొన్నారు.

# వడగండ్ల వర్షానికి నష్టపోయిన రైతులకు నష్టపరిహారం విడుదల

## నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది



నర్సంపేట, ఆగస్టు 5, ప్రభాతవార్త
మార్చి నెలలో కురిసిన అకాల వడగండ్ల వర్షానికి నష్టపోయిన రైతులకు రూ.61 కోట్ల పంట నష్టపరిహారాన్ని ముఖ్యమంత్రి కేసీఆర్ విడుదల చేసినట్లు నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి పేర్కొన్నారు. గతంలో నర్సంపేట నియోజకవర్గంలో సంభవించిన పంట నష్టాన్ని స్వయంగా సందర్శించడానికి వచ్చిన తరుణంలో నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.10 వేల ఇన్పుట్ సబ్సిడీ ఇస్తానని మాటిచ్చిన సీఎం కేసీఆర్ నేడు ఇచ్చిన మాట నిలబెట్టుకున్న నిజమైన రైతు బాంధవుడు మన ముఖ్య మంత్రి కేసీఆర్ అన్నారు. నర్సంపేట నియోజకవర్గానికి కేసీఆర్ చేసిన మేలులు మరవలేనిదన్నారు. వరంగల్ జిల్లా వ్యాప్తంగా 61 కోట్ల నిధులు విడుదల కాగా అందులో నర్సంపేట నియోజకవర్గంలోని నష్టపో యిన రైతులకు రూ.42 కోట్లు విడుదల కావడం సంతోషించదగ్గ విషయ న్నారు. పంట నష్ట పరిహారం నిధుల విడుదలకు సహకరించిన సీఎం కేసీఆర్‌కు, ఆర్థిక శాఖ మంత్రి హరీష్‌రావుకి, వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డికి, జిల్లా మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావుకి, జిల్లా ప్రతినిధులకు, నియోజకవర్గ రైతుల తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# పీఏసీఎస్ డైరెక్టర్‌ను పరామర్శించిన బిఆర్ఎస్

## ఐలయ్య కుటుంబానికి అండగా ఉంటాం

## జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోవింద్ నాయక్

వెంకటాపూర్, ఆగస్టు 5, ప్రభాతవార్త :
లక్ష్మీదేవిపేట గ్రామానికి చెందిన సింగిల్ విండో డైరెక్టర్ ఎంబటి సదయ్య తండ్రి ఎంబటి ఐలయ్య ఇటీవల చనిపోగా ఆయన దశదిన కర్మకు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్ హాజరై ఆయన కుటుంబానికి తమ ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గోవింద్ నాయక్ మాట్లాడుతూ ఐలయ్య మృతి బాధాకరమని, ఆయన కుటుంబానికి తామంతా అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొమరం నరసయ్య, సీనియర్ కార్యకర్త సూర్యనేని మురళీధర్ రావు, బైకానీ ఓదెలు, మాజీ ఎంపీటీసీ వెంకటేష్, నగేష్ పాల్గొన్నారు.



# జిల్లా స్థాయి ఉత్తమ పురస్కారం



ములుగుపల్లి, ఆగస్టు 5 ప్రభాతవార్త:
సమాచార హక్కు చట్టం రక్షణ వేదిక ఆధ్వర్యంలో జిల్లా స్థాయి ఉత్తమ ఏపీఎంగా గా రవి వర్మను ఎంపిక చేసి శనివారం అవార్డు అందించి సత్కరించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు చర్లపల్లి వెంకటేశ్వర్లు మాట్లాడారు. జిల్లా పరిధిలో ఏపీఎంలను పని తీరును సమీక్షించి అత్యుత్తమ ప్రతిభను పరిగణలోకి తీసుకొని ఎంపిక చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రాళ్లబండి శ్రీనివాస్, శోభా, పెండేల శిరీష, శ్రీనివాస్, ప్రవీణ్, వనమాల, చిలుకూరి కరుణ, పెద్దపల్లి వసంత పాల్గొన్నారు.

# కొకొండలో తల్లి పాల వారోత్సవాలు



నడికూడ,ప్రభాతవార్త:
నడికూడ మండలంలోని కొకొండ గ్రామంలో గ్రామపంచాయతీ ఆవరణలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచ్ మేకల రమేష్ హాజరయి తల్లి పాల ప్రాముఖ్యతను తెలిపారు. ఐ.సి.డి.ఎస్ సూపర్‌వైజర్ శ్రీదేవి, ఏ.ఎన్.ఎమ్ సులోచన హాజరయి మాట్లాడుతూ పుట్టిన వెంటనే బిడ్డకు ముర్రు పాలు తాగించాలని పిల్లలు ఆరోగ్యంతో ఉండి రోగనిరోధక శక్తి పొందుతారని తెలిపారు. ఎన్నో వ్యాధుల నివారణకు తల్లి పాలు దోహదపడుతాయి. పిల్లల ఎదుగుదల కూడా సక్రమంగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గర్భిణీలు, బాలింతలు, మహిళలు, పిల్లల తల్లులు, కిశోర బాలికలు, ఆశాలు, మహిళా వార్డు సభ్యులు, అంగన్వాడి టీచర్లు, ఆయాలు పల్గొన్నారు.

# బిడ్డకు తల్లిపాలు ఎంతో శ్రేష్టం

వెంకటాపూర్, ఆగస్టు 5, ప్రభాతవార్త : బిడ్డకు తల్లిపాలు ఎంతో శ్రేష్టమైనవని, ప్రతి తల్లి విధిగా తమ బిడ్డకు పాలుపట్టాలని ములుగు డిడబ్ల్యుఓ ఇ. ప్రేమలత అన్నారు. తల్లి పాల వారోత్సవాల సందర్భంగా లక్ష్మీదేవిపేటలో ఏర్పాటు చేసిన 5 అంగన్‌వాడీల కార్యకర్తలు, తల్లులతో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. మహిళలు, గర్భిణీ స్త్రీలు, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవాలని, ప్రభుత్వం అందించే పౌష్టికాహారం విధిగా తీసుకొని ఆరోగ్యంగా ఉంటూ ఆరోగ్యవంతమైన శిశువుకు జన్మనివ్వాలని ఆమె తెలిపారు. తల్లిపాలు తనయులకు ముద్దని ప్రేమలత అన్నారు. పుట్టిన బిడ్డకు తల్లిపాలతో పాటు ఎదిగిన కొద్ది పౌష్టికాహారం తినిపించి ఆరోగ్యవంతమైన వ్యక్తిగా తీర్చిదిద్దాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గట్టు కుమార స్వామి, సూపర్ వైజర్ సుజాత, అంగన్‌వాడీ టీచర్లు మాధవి, సరోజన, సబిత, రజని, సంధ్యలు పాల్గొన్నారు.

# అన్ని శాస్త్రాలకు మూలం గణితం



బయ్యారం, ప్రభాతవార్త
అన్నిశాస్త్రాలకు మూలం గణితశాస్త్రం అని మహబూబాబాద్ జిల్లా విద్యాధికారి పి.రామారావు అన్నారు. శనివారం మండలకేంద్రంలోని ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు గణితం యందు రెండురోజుల శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ శిక్షణ కార్యక్రమానికి హాజరై ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలన్నారు. ఉపాధ్యాయులు ఈ శిక్షణలో నేర్చుకున్న మెలుకువలు తరగతి గదిలో విద్యార్థులకు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిడివో శ్రీరాములు, ఎం.ఈవో పూల్‌చంద్, ఎంవో చంద్రశేఖర్, ఆదినారాయణ, విజయకుమారి, రిసోర్స్ పర్సన్స్ బాలు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# బిఎన్ఆర్‌కెఎస్ జెండా ఆవిష్కరణ దినోత్సవం

## రాష్ట్ర ప్రచార కార్యదర్శి వేములకొండ సంపత్

మామునూర్ ఆగష్టు5 ప్రభాతవార్త:
భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు కామల్ల ఐలన్న ఆదేశాల మేరకు జిల్లాలోని పలు కార్మికుల అడ్డాల వద్ద బిఎన్ఆర్‌కెఎస్ జెండాను ఎగురవేయడం జరిగిందని రాష్ట్ర ప్రచార కార్యదర్శి వేములకొండ సంపత్ తెలిపారు. ఇందులో భాగంగా నారాయణగిరిలో శనివారం జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులకు చేయాల్సిన ఎన్నోపథకాలు అమలు చేయకుండా వారి లాభార్జన కోసం కొన్ని ప్రకటనలు చేసి చేతులు దులుపుకుని కార్యక్రమం చేస్తున్నారని అన్నారు. కార్మికులకు ఇస్తామన్న లక్ష బైకులు, ఈ.ఎస్.ఐ సౌకర్యాలు, డబుల్ బెడ్రూమ్స్ జాడ లేదని అన్నారు. ఆన్‌లైన్ రద్దు ఊసే లేదని కార్మికుల పక్షాన నిలబడని ప్రభుత్వాలు కార్మికులను ఓట్లు అడిగే హక్కు లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో హన్మకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి అజీమోద్దీన్, జిల్లా కార్యవర్గ సభ్యులు వక్కల రవి, దేవరుప్పుల బిక్షపతి, బొవనగిరి సంపత్, మండల ఉపాధ్యక్షులు గ్రామ అప్పని సంతు, జిల్లా మండల నాయకులు పాల్గొన్నారు.

# తూర్పులో జన హృదయ నేత జన్మదిన సంబరాలు

## ఎమ్మెల్యే నరేందర్‌కు శుభాకాంక్షలు తెలిపిన ప్రజాప్రతినిధులు

## కేక్ కటింగ్‌లో పాల్గొన్న ఎమ్మెల్యే సతీమణి వాణి

**ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:**
వరంగల్ తూర్పు నియోజకవర్గంలో శాసన సభ్యులు ప్రజా సేవకుడు నన్నపునేని నరేందర్ జన్మదినం సందర్భంగా శనివారం నియోజకవర్గ కార్పొరేటర్లు నాయకులు ఉద్యమకారులు ఆయా డివిజన్లలో ఎమ్మెల్యే నరేందర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. మొట్టమొదటగా శనివారం ఉదయం ఎమ్మెల్యే నరేందర్ జన్మదినం సందర్భంగా ఆయనతో కలిసి 28వ డివిజన్ కార్పొరేటర్ గందె కల్పన నవీన్ బట్టల బజార్‌లోని శ్రీవెంకటేశ్వరస్వామి, శ్రీభద్రకాళి అమ్మవారి ఆలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే నరేందర్‌కు కార్పొరేటర్ గందె కల్పన నవీన్ పుష్పగుచ్ఛం అందించి ఆత్మీయంగా స్వీట్ తినిపించి శుభాకాంక్షలు తెలిపారు.

**కొత్తవాడలో....**

సీకేఎం కళాశాల అధ్యాపక, పాటు అధ్యాపకేతర్లతో కలిసి ఆటోనగర్‌లోని అంధుల పాఠశాలలో వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నరేందర్ జన్మదినం సందర్భంగా ఆయన సతీమణి వాణి కేక్ కట్ చేసి అందులకు పండ్లు, స్వీట్లు పంపిణి చేశారు. అనంతరం ఉద్యమకారుడు, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నీలం రాజ్‌కిషోర్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే నరేందర్ జన్మదిన వేడుకల్లో భాగంగా అంధ విద్యార్థులకు అల్పాహారం అందజేసి ఎమ్మెల్యేకు ఆత్మీయ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

**పోచమ్మమైదాన్....**

22వ డివిజన్ ఇంచార్జి మావురపు విజయభాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో పోచమ్మమైదాన్ జంక్షన్‌లో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి భారీ కేక్ కట్ చేసి పండ్లు స్వీట్లు పంపిణితో పాటు బాణసంచ పేల్చి సంబరాలు జరుపుకున్నారు.

**డివిజన్ల వారీగా...**

ఎమ్మెల్యే నరేందర్ జన్మదినం సందర్భంగా స్థానిక కార్పొరేటర్లు దిడ్డి కుమారస్వామి, బాలిన సురేష్, చింతాకుల అనిల్, సునీల్, ముష్కమల్ల అరుణ సుధాకర్, పల్లం పద్మ రవి, భోగి సువర్ణ, సురేష్, వస్కుల బాబు, సోమిశెట్టి ప్రవీణ్, వీరి ఆధ్వర్యంలో డివిజన్ల వారీగా బిఆర్ఎస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు అభిమానుల మధ్య కేక్ కటింగ్‌లు చేసి మిఠాయిలు, పండ్ల పంపిణిలతో పాటు మహా అన్నదాన కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమాలలో వివిధ శాఖల చైర్మన్లతో పాటు బిఆర్ఎస్ జిల్లా ప్రజాప్రతినిధులు, హమాలీ సంఘాలు, ఆటో యూనియన్ నాయకులు డా.జి.మోహన్, కేప్టెన్ డా.సతీష్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.








# ప్రజాస్వామ్య ఖూనీని ధర్మపీఠం అడ్డుకుంది

## బిజెపి కుటిల రాజకీయం బయట పడింది

## ధర్మపీఠం ఇచ్చిన స్టే బిజెపికి చెంప పెట్టు

## కాంగ్రెస్ జిల్లా నాయకులు బత్తుల కుమార్



**వరంగల్ ఆగష్టు5 ప్రభాతవార్త:**
ప్రజా సామ్యాన్ని ఖూనీ చేయాలని భారతీయ జనతా పార్టీ చేసిన కుటిల రాజకీయానికి ధర్మపీఠం అడ్డుపడిందని కాంగ్రెస్ జిల్లా నాయకులు బత్తుల కుమార్ అన్నారు. ఈ సంధర్బంగా వరంగల్ తూర్పు 32వ డివిజన్‌లో అభిమానులకు స్వీట్లు పంచుతూ ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్‌ను బిజెపి ఎంత అనిచి వేయాలని ప్రయత్నించినా అంతకు అంతా ఎగిసి పడుతుందని రాహుల్ గాంధీకి సూరత్ కోర్టు ఇచ్చిన తీర్పుపై సుప్రీం కోర్టు స్టే ఇవ్వడం ధర్మం గెలిపించిందని అన్నారు. భారత్ జోడో యాత్రతో రాహుల్ గాంధీకి దేశ ప్రజల్లో ప్రజాధరణ పెరిగిందని అందుకే కక్షపూరితంగా చేసిన కుట్రకు ధర్మపీఠం ఇచ్చిన స్టే సమాదానం అని అన్నారు. రాహుల్ గాంధీ లోక్ సభ సభ్యత్వాన్ని రద్దుచేయడంపై బిజెపికి చెంప పెట్టు అని దీనితో ధేశంలోని కాంగ్రెస్ శ్రేణులతో పాటు సామాన్య ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. సుప్రీం కోర్టు స్టేతో న్యాయం గెలిచిందని త్వరలో న్యాయస్థానం పూర్తిగా విచారణ జరిపి కేసును కొట్టి వేస్తుందని ఆశాభావం వ్యక్తం చేసారు.

# మూడు నెలలుగా

# మంచినీటి మెయిన్ పైప్‌లైన్ లీకేజీ

## స్థానిక కార్పొరేటర్ చొరవతో మరమ్మత్తులు



**ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:**
గ్రేటర్ వరంగల్ మహానగరం 22వ డివిజన్లలోని దేశాయిపేటరోడ్డు, ఓయాసిస్ స్కూల్ ఎదురుగా గత మూడు నెలల నుండి మంచినీటి మేయిన్ పైప్‌లైన్ లీకేజి అవుతున్న సంబంధిత అధికారులు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరించడంతో స్థానిక కార్పొరేటర్ బస్వరాజు కుమారస్వామి చొరవతో బల్దియా అధికారులు సిబ్బంది శనివారం అట్టి పైప్‌లైన్ లీకేజికి మరమ్మత్తు పనులు పూర్తి చేశారు. కాగా మంచినీటి మేయిన్‌లైన్ కావడం వల్ల ప్రజలకు నగరానికి నేటి సరఫరాలో అంతరాయం కలుగుతుందని ఈ కారణంగానే నగరానికి మంచినీటి సరఫరా నిలిచిపోతుందని ఫిల్టర్ బెడ్‌బంద్ చేయాల్సిన పరిస్థితి అది కూడా అవుతుందో లేదో అని ఆలోచించి దీనికి అక్కడ ప్రాంతంలో అంతరాయం కలగకుండా సాయంత్రం ఒక్కడ జేసీబీతో లీకేజి మరమ్మత్తులు చేయడం జరిగిందని వారు తెలిపారు. దీనికి సహకరించిన



బల్దియా సిబ్బంది ఈఈ, డీఈ, ఏఈ, డబ్ల్యూఐలకు సిబ్బందికి స్థానికంగా సహకరించిన 22 డివిజన్ కార్పొరేటర్ బస్వరాజు కుమారస్వామికి స్థానిక ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

# దళితులందరూ ఏకతాటిపైకి రావాలి

## మాదిగ విశ్వరూపం మహాసభ విజయ వంతం చేయాలి

## వరంగల్ జిల్లా ఇంచార్జ్ పల్లె ఉదయ్ మాదిగ

**వరంగల్ ఆగష్టు5 ప్రభాతవార్త:**
ధళిత జాతి ఏకతాటిపైకి వచ్చి పోరాటం చేయాల్సిన సమయం అసన్నమైందని వరంగల్ జిల్లా మాదిగ ఉద్యోగుల సమైక్య ఇంచార్జ్ పల్లె ఉదయ్ మాదిగ పిలుపునిచ్చారు. శనివారం వరంగల్ లేబర్‌కాలనీలోని ప్రభుత్వ ఈ.ఎస్.ఐ హాస్పిటల్ ఉద్యోగులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సంధర్భంగా వారితో మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ ఉద్యమం గత 29 ఏళ్లుగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై ఎస్సీ వర్గీకరణ కోసం పోరాటం చేస్తున్నారని వర్గీకరణ సాధించేవరకు మాదిగ ఉద్యోగులు అండగా నిలువాలని కోరారు. ఎస్సీ వర్గీకరణతో మన పిల్లల భావి తదాల భవిష్యత్తు బంగారు మయం అవుతుందని రిజర్వేషన్లతో జీవితాలు ఉజ్వలం కాగలదని సూచించారు. ఈ రెల రెండవ వారంలో హైద్రాబాద్‌లో నిర్వహించే మాదిగల విశ్వరూప మహాసహబను విజయవంతం చేయుటకు జిల్లాలోని మాదిగలు సకుటుంబ సమేతంగా కదలి రావాలని ఇతర కుటుంబాలను మహాసభకు తరలించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈ.ఎస్.ఐ హాస్పిటల్ వరంగల్ యూనిట్ ఇంచార్జి బొచ్చు అనంద్ మాదిగ, మనుగుల సరిత మాదిగ, బొచ్చు సాంబయ్య మాదిగ, తాళ్లపెల్లి విజయ కుమారి మాదిగ, కాలువ రేఖ మాదిగ, వి.సునీత మాదిగ, పాల్గొన్నారు.

# స్నేహితుని కుటుంబానికి అండగా నిలిచిన నాయకులు


**పరకాల, ఆగస్టు 5, ప్రభాతవార్త**
పరకాల మండలం యూత్ అధ్యక్షుడు శతారాసి తండ్రి మాజీ ఏఎస్ఐ సుధాకర్ ఇటీవల మృతిచెందగా ఆ కుటుంబానికి తమవంతు సహాయంగా పరకాల నియోజకవర్గ పరిధిలోని చల్లా యువసైన్యం నాయకులు ఆర్థిక సహాయం అందజేశారు. శనివారం పరకాల మండలంలోని అలియాబాద్‌లోని ఆయన స్వగృహానికి వెళ్లి వారి కుటుంబాన్ని పరామర్శించి 27వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా జాగృతి అధ్యక్షులు యార బాలకృష్ణ, పరకాల నియోజకవర్గ చల్లా యువసేనా కన్వీనర్ ఆకుల వెంకట్, వీరంచి నియోజకవర్గ చల్లా యువసైన్యం, నాయకులు మునుగంటి విష్ణువర్ధన్, మొలుగూరి శ్రీనివాస్, బండి రమేష్‌గౌడ్, పెండ్లి పురుషోత్తంరెడ్డి, మంద రాజేందర్, ఇమ్మని వేణుగోపాల్‌రెడ్డి, ఐలోని అభిషేక్ తదితరులు పాల్గొన్నారు.

# వాక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వరద భాదితులకు చేయూత

## కనీస సౌకర్యాలు వసతులు కల్పించడంలో ఎమ్మెల్యే విఫలం

## వరద భాదితుల పాపం ముమ్మాటికి కార్పొరేషన్ పాలకులదే

## వాక్ ఫౌండేషన్ భాధ్యులు వన్నాల వెంకటరమణ



**వరంగల్ ఆగష్టు5 ప్రభాతవార్త:**
ఇటీవల కురిసిన వర్షాలకు నీట మునిగిన లోతట్టు ప్రాంత ప్రజల పాపం ముమ్మాటికీ గ్రేటర్ వరంగల్ పాలకులదేనని వాక్ ఫౌండేషన్ ప్రధాన కార్యధర్శి వరంగల్ తూర్పు బిజెపి నాయకులు వన్నాల వెంకటరమణ అన్నారు. శనివారం వరంగల్ తూర్పు 39వ డివిజన్‌లోని మహారాజుల కాలనీలో బిజెపి ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాదాసు రాజు 52వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించి శుభాకాంక్షలు తెలిపి అనంతరం నీట మునిగిన సమారు 60 కుటుంబాలకు నిత్యవసర వస్తువులు పంపిణీ చేశారు. ఈ సంధర్భంగా వన్నాల వెంకటరమణ మాట్లాడుతూ వర్షాల రీత్యా నగరంలోని రోడ్లు నాళాలు ద్వంశం అయ్యాయని ఆలశ్యంగా చేపడుతున్న అభివృద్ధి పనులు ఆలశ్యం కావడం ఒక కారణం అయితే నాళాలు అంతర్గత రోడ్లు కబ్జాలకు గురి కావడం మరో కారణం అన్నారు. నగరం నీటమునిగి వారంరోజులు గడుస్తున్నా కార్పోరేషన్ అదికారులు పాలక వర్గం శాశ్వత పరిష్కారం పనులు ప్రారంభించక పోవడం భాధాకరం అన్నారు. అభివృద్ధి అంటే ఫోటోలకు ఫోజులు ఇవ్వడం కాదని ఇలాంటి సంఘటనలు జరిగినప్పుడు ప్రజలతో ఉంటూ సహాయక చర్యలు తీసుకోవాలని నిత్యవసర సరుకులు కూడా పూర్తి స్థాయిలో అందించలేని పరిస్థితిలో తూర్పు ఎమ్మెల్యే ఉండడం శోచనీయం అన్నారు. తుపాకీ రామునిలాగా కోట్ల రూపాయలు అభివృద్ధికి ఖర్చు చేశామని పగటి వేశగాని లాగా పూటకో మాట చెప్పడం తప్పా ఎమ్మెల్యే చేసింది ఏం లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు కనుకుంట్ల రంజిత్, జిల్లా కార్యదర్శి ముంద్రాతి వెంకటేశ్వర్లు, డివిజన్ అధ్యక్షులు మాచర్ల రవిందర్,డివిజన్ ప్రదాన కార్యదర్శి కారంపుడి ఉమేష్, బిజెవైఎం అసెంబ్లీ కన్వీనర్ గోవింద్ సింగ్, రాష్ట్ర ఐటి సెల్ కన్వీనర్ అపురూప రజీనీష్, 23వ డివిజన్ ఒబిసి మోర్చా అధ్యక్షులు కందకట్ల మల్లిఖార్జున్ డివిజన్ ప్రజలు కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

జనగామ వార్త

# ప్రతి భవన నిర్మాణ కార్మికునికి రూ.5వేల పెన్షన్ ఇవ్వాలి

ప్రభాతవార్త, ఆగస్టు 05, బచ్చన్నపేట:



ప్రతి భవన నిర్మాణ కార్మికునికి రూ.5వేల పెన్షన్ ఇవ్వాలని భవన కార్మిక నిర్మాణ రంగాల మండల అధ్యక్షుడు జెర్రిపోతుల రాజు అన్నారు. శనివారం మండల కేంద్రంలో భవన కార్మిక నిర్మాణ రంగాల కార్మిక సంఘం 20వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా జెండా ఎగరవేసి కేక్ కట్‌చేసి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనేక ఉద్యమాల ద్వారా రాష్ట్రంలో 1996 చట్టాన్ని సాధించిందని, ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైందన్నారు. వారు ప్రమాదవశాత్తు చనిపోతే రూ.10లక్షల ఇన్సురెన్, 50 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి రూ.5వేల పెన్షన్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లా ఉపాధ్యక్షులు గంధమల్ల కిష్టయ్య, మాజీ రాష్ట్ర కార్యదర్శి అల్వాల ఎల్లయ్య, రాజు, పుల్లయ్య, తుడుం రాజ్‌కుమార్, టౌన్ అధ్యక్షులు రాగిచెట్టి అబ్బాయిలు, లింగం, మల్లేశం, కాంతి, యాకూబ్, రమేష్,సిద్దయ్య, కరుణాకర్, పర్వతాలు, మురళి, సత్తయ్య,రమేష్, మనోహర్, శీను, మల్లారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## తహశీల్దార్‌ను సన్మానించిన ముదిరాజ్ మహాసభ నాయకులు

ప్రభాతవార్త, ఆగస్టు 05, రఘునాథపల్లి :



ఇటీవలే బదిలీపై వచ్చిన నూతన తహశిల్దార్ పి యుగంధర్‌ను ముదిరాజ్ మహాసభ నాయకులు శనివారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి, మెమోంటో అందించి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ముదిరాజ్ మహాసభ జిల్లా ప్రధాన కార్యదర్శి కట్ల సదానందం, యువత జిల్లా అధ్యక్షులు ముప్పిడి మల్లేశం, మహాసభ మండల ప్రధాన కార్యదర్శి ఉత్తపు సత్యనారాయ, మండల ఉపాధ్యక్షులు నీల ఆగయ్య, బోయిన కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## తహశీల్దార్‌ను సన్మానించిన బీఆర్ఎస్ శ్రేణులు

ప్రభాతవార్త, ఆగస్టు 05, రఘునాథపల్లి :



నూతనంగా బాధ్యతలు స్వీకరించిన తహశిల్దార్ పి యుగేందర్‌ను బీఆర్ఎస్ పార్టి మండల అధ్యక్షులు వారాల రమేష్ యాదవ్ శనివారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌ల ఫోరం జిల్లా అధ్యక్షులు పోకల శివకుమార్, మండల సీనియర్ నాయకుడు నామాల బుచ్చన్న, ఏఎంసీ వైస్ చైర్మన్ ముసిపట్ల విజయ్, డైరక్టర్ రాజు, మాల రాజు, నాయకులు సునీత, రమ్య, సృజన్ కుమార్, హరీష్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బుగులు వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణం

ప్రభాతవార్త, ఆగస్టు 05, చిల్పూర్:

శ్రీబుగులు వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణం వేదమంత్రోచ్చరణలతో అంగరంగ వైభవంగా కన్నుల పండుగగా అర్చకులు ఘనంగా నిర్వహించారు. భక్తులు కళ్యాణాన్ని కన్నుల పండుగగా తిలకించారు. కళ్యాణానికి వివిధ గ్రామాలు, పట్టణాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో బి లక్ష్మిప్రసన్న, అభివృద్ధి కమిటి చైర్మన్ పొట్లపెల్లి శ్రీధర్‌రావు, ఆలయ కమిటి సభ్యులు, ముఖ్య అర్చకులు బి రవీందర్ శర్మ, అర్చకులు సౌమిత్రి రంగాచార్యులు, కృష్ణమాచార్యులు, ఆలయ సిబ్బంది రమేష్, విశాల్, రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.



## బాల్య మిత్రునికి 5 గుంటల భూమిని అందజేసిన రాకేష్‌రెడ్డి

ప్రభాతవార్త, ఆగస్టు 05, చిల్పూర్:



బీఆర్ఎస్ పార్టీ జిల్లా యువజన నాయకులు కేశిరెడ్డి రాకేష్‌రెడ్డి తన బాల్య మిత్రుడు కొత్తగట్టు అంబదాసు అనారోగ్యంతో బాధపడుతున్నారన్న విషయం తెలుసుకుని తనవంతు సహాయంగా 5 గుంటల భూమిని రిజిస్ట్రేషన్ చేసి నిరుపేద కుటుంబానికి అండగా నిలిచారు. ఈ కార్యక్రమానికి జిల్లా పరిషత్ చైర్మన్, బీఆర్ఎస్ పార్టి జిల్లా అధ్యక్షులు పాగాల సంపత్‌రెడ్డి పాల్గొని రాకేష్ రెడ్డిని అభినందించారు. సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు లింగారెడ్డి, మండల రైతు కో ఆర్డినేటర్ జనగాం యాదగిరి, మండల పార్టి అధ్యక్షులు భూక్య రమేష్ నాయక్, కో ఆర్డినేటర్ పోలపెల్లి రంజిత్‌రెడ్డి, యూత్ అధ్యక్షులు రవిచంద్ర, ఉప సర్పంచ్ వంశీ, సూర్య నారాయణ, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన కార్మికులకు చీరల పంపిణి

ప్రభాతవార్త, ఆగస్టు 05,జఫర్‌గడ్:



మండలంలోని కూనూరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులకు ఇంచార్జి హెచ్‌ఎం పెనుమాటి వెంకటేశ్వర్లు చీరలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలో పనిచేస్తున్న మొట్టమొదటి సారిగా మధ్యహ్న భోజన కార్మికులకు ప్రభుత్వం చీరలను పంపిణి చేసిందన్నారు. కార్మికులు చాగంటి స్వప్న, నరిమేటి రజిత, చాగంటి సరితలకు చీరలను అందజేశారు. ఉపాధ్యాయులు రమేష్ బాబు, చంద్రమోహన్, రవి, గిరిజ, స్వరూప రాణి, కరుణశ్రీ, ప్రభాకర్, సిరాజ్, వేణుగోపాల్, విజయశ్రీ, శంకర్, ఉమ, శ్రీనాథ్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగుని కుటుంబానికి పరామర్శ

ప్రభాతవార్త, ఆగస్టు 05,పాలకుర్తి:

మండలంలోని బమ్మెర గ్రామానికి చెందిన మారపెల్లి సోమయ్య (దివ్యాంగుడు) శనివారం అనారోగ్యంతో మృతిచెందగా జిల్లా టీఆర్‌వీఎస్ దయన్న దివ్యాంగుల సేవా సమితి ఆధ్వర్యంలో దివ్యాంగుడి కుటుంబాన్ని పరామర్శించారు. సోమయ్య మృతదేహంపై పూలమాల వేసి నివాళులు అర్పించి మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు రావుల సత్యనారాయణ, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మంద ఎల్లయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు వెంకన్న, అధ్యక్షుడు అంజయ్య, మండల అధ్యక్షుడు స్వామి, నాయకులు వెంకటేష్, నర్సయ్య, కుమారస్వామి, రాజయ్య, తదితరులు పాల్గొన్నారు.

## 100 పడకల ఆసుపత్రి నిర్మించాలి

ప్రభాతవార్త, ఆగస్టు 05, స్టేషన్‌ఘనపూర్:



నియోజకవర్గంలో హామీలు తప్ప అబివృద్ధి శూన్యమని కాంగ్రెస్‌పార్టి జిల్లా నాయకులు కొలిపాక సతీష్ విమర్శించారు. శనివారం ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో డిగ్రీ కళాశాల, ఫైర్ స్టేషన్, లెదర్ పార్క్, మినీస్టేడియం మంజూరి చేశాడని సీఎం కేసీఆర్‌కు పాలాభిషేకం, ర్యాలీలు తప్ప ఆ హామీలు ఇప్పటి వరకు నెరవేర్చలేదన్నారు. ఇపుడేమో కొత్తగా 100 పడకల ఆసుపత్రి మంజూరి చేశామని మళ్లీ పాలాభిషేకం చేయడం సిగ్గుచేటన్నారు. ఎమ్మెల్యే రాజయ్య, ఎమ్మెల్సీ కడియం శ్రీహరిలు ఎలాంటి అభివృద్ధి చేయలేదని మండిపడ్డారు. వారికి చిత్తశుద్ధి ఉంటే డివిజన్ కేంద్రంలో 100 పడకల ఆసుపత్రిని ఏర్పాటుచేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మేకల మల్లేశం, మండల నాయకులు పోలెపల్లి సంపత్‌రెడ్డి, నీల రాము, శేఖర్, ఉపేందర్, శ్రీనివాస్, రఘు, సోమయ్య, తదితరులు పాల్గొన్నారు.

## తల్లిపాలు బిడ్డకు శ్రీరామరక్ష

ప్రభాతవార్త, ఆగస్టు 05, చిల్పూర్:



తల్లిపాలు బిడ్డకు శ్రీరామ రక్ష అని సీడీపీవో ఫ్లోరి అన్నారు. శనివారం మండంలోని మల్కాపూర్ గ్రామంలో మండల సూపర్‌వైజర్ దూలమ్మ ఆధ్వర్యంలో తల్లిపాలు సురక్షణపై అవగాహణ, తల్లిపాల వారోత్సవాలలో భాగంగా గర్భిణీ స్త్రీలకు శ్రీమంతం కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సీడీపీవో మాట్లాడుతూ బిడ్డ పుట్టిన గంట తర్వాత తల్లి ముర్రి పాలు తాగించడం వలన తల్లి,బిడ్డకు అనుబంధం ఏర్పడుందని, ఇవి బిడ్డకు వ్యాధి నిరోధక శక్తిని పెంచడంలో తోడ్పడతాయన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు, ఆశ వర్కర్లు, గర్భిణీ స్త్రీలు, తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతి సిబ్బందిలా మారిన సర్పంచ్ ప్రకాశ్

ప్రభాతవార్త, ఆగస్టు 05, పాలకుర్తి:

మండలంలోని దర్దేపల్లి గ్రామంలో జీపీ సిబ్బంది సమ్మెతో వీధులన్నీ చెత్తగా మారడంతో గ్రామ సర్పంచ్ ఇమ్మడి ప్రకాశ్ సిబ్బందిగా మారి వీధులను శుభ్రం చేశారు. జీపీ కార్మికుల సిబ్బందితో గ్రామంలో చెత్తాచెదారం ఉండకుండా చేసేందుకు సర్పంచ్ నడుం బిగించారు. గ్రామంలో దండెమ్మ తల్లి బోనాల పండుగ ఆదివారం ఉన్న సందర్భంగా ఆలయ ప్రాంగణమంతా అపరిశుభ్రంగా ఉండడంతో గ్రామ సర్పంచ్ ఇమ్మడి ప్రకాశ్ స్వయంగా తానే చీపిరి పట్టి శుభ్రం చేశారు.

# అర్హులైన నిరుపేదలకు బీసీ బంధు ఇవ్వాలి

ప్రభాతవార్త, ఆగస్టు 05, బచ్చన్నపేట: అర్హులైన నిరుపేదలను గుర్తించి పార్టీలకు అతీతంగా దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికీ బీసీ బంధు ఇవ్వాలని ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షులు లోకుంట్ల ప్రవీణ్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులతో కలిసి స్థానిక ఎంపీడీవో రఘురామకృష్ణకు వారు మెమోరాండం ఇచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ కండువా కప్పుకుంటేనే బీసీ బంధు వస్తుందని అధికార పార్టీ నాయకులు అనడం సిగ్గుచేటన్నారు. దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికీ బీసీ బంధు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేదంటే వారికి బుద్ధి చెబుతామని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు చెరుకూరి శ్రీనివాస్, మండల



పార్టీ అధ్యక్షులు వంచ వెంకట్‌రెడ్డి, కిసాన్ స్టేట్ కో ఆర్డినేటర్ నిడిగొండ శ్రీనివాస్, అల్వాల ఎల్లయ్య, కోడూరి మహాత్మ చారి, మహేందర్, మహిపాల్‌రెడ్డి, నిమ్మ కరుణాకర్‌రెడ్డి, ఎండీ యూసుఫ్, శ్రీనివాస్, రమేష్, గోలి బుచ్చిరాజు, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ సీనియర్ నాయకుల మృతి పార్టీకి తీరనిలోటు

ప్రభాతవార్త, ఆగస్టు 05, కొడకండ్ల:



కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నాయకుల మృతి పార్టీకి తీరనిలోటని మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్ అన్నారు. అందె బయ్యన్న గుండెపోటుతో మృతిచెందగా, దామెర నరేష్ అకాల మరణం చెందగా వారు నివాళులు అర్పించారు. నియోజకవర్గ కాంగ్రెస్‌పార్టీ ఇంచార్జి హనుమాండ్ల ఝాన్సిరెడ్డి ఆదేశాల మేరకు ఇరు కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం చేశారు. వారి కుటుంబ సభ్యులకు పార్టీ అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి నూనె ముంతల సోమనర్సయ్య, నియోజకవర్గ యూత్ అధ్యక్షులు రాజేష్ నాయక్, నాయకులు అబ్దుల్లా, రమేష్, కలీం, బిక్షపతి, శ్రీనివాస్, రంగయ్య, శ్రీవర్థ, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ అరెస్టులతో కార్మికుల పోరాటం ఆగదు

ప్రభాతవార్త, ఆగస్టు 05, పాలకుర్తి: తమ న్యాయమైన డిమాండ్ల పరిష్కారం చేయాలని గత నెల రోజులుగా గ్రామ పంచాయితీ ఉద్యోగులు, కార్మికులు సమ్మె చేస్తున్నప్పటికి రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోగా ఛలో పాలకుర్తి కార్యక్రమాన్ని సామరస్యంగా, శాంతియుతంగా నిరసన కార్యక్రమం చేపడుతున్న గ్రామ పంచాయితి ఉద్యోగులను అక్రమ అరెస్టులు చేసి పోలీస్ స్టేషన్లలో నిర్బంధిస్తే కార్మికుల పోరాటం ఆగదని సీపీఎం జిల్లా కార్యదర్శి కనకారెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలో విలేకరులతో వారు మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే స్పందించి గ్రామ పంచాయితి కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలన్నారు. ఈ సమావేశంలో సీపీఎం నాయకులు రమేష్, సోమయ్య, గోపి, విజయేందర్, చిట్యాల సోమన్న, మాచర్ల సారయ్య, సోమసత్యం, మాసంపల్లి నాగయ్య, మదార్, వెంకటేశ్వర్లు, రామచంద్రం, తదితరులు పాల్గొన్నారు.



## బాధిత కుటుంబాలకు పరామర్శ

ప్రభాతవార్త, ఆగస్టు 05, కొడకండ్ల:



మండలంలోని రేగులతండా ఉప సర్పంచ్ కేలోతు సురేష్ తండ్రి బాలు నాయక్ శుక్రవారం రాత్రి అనారోగ్యంతో మృతిచెందగా మండల పార్టీ అధ్యక్షుడు సిందె రామోజీ, సర్పంచ్ గుగులోతు విజయలు వారి స్వగ్రామం రేగులతండాకు వెళ్లి భౌతిక దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. నివాళులు అర్పించిన వారిలో రేగుల సర్పంచ్ వెంకట్‌రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ అమరేందర్‌రెడ్డి, సోమరెడ్డి, నాయకులు రమేష్,తదితరులున్నారు. అదేవిధంగా అక్కాబి రామ నర్సమ్మ శనివారం ఉదయం గుండెపోటుతో మృతిచెందగా ఆమె భౌతిక దేహాన్ని స్థానిక ఎంపీటీసీ అందె యాకయ్య, మండల పార్టీ అధ్యక్షుడు సిందె రామోజీ తదితరులు నివాళులు అర్పించారు.

## బిడ్డకు తల్లిపాలు శ్రేయస్కరం

ప్రభాతవార్త, ఆగస్టు 05, స్టేషన్‌ఘనపూర్: బిడ్డకు తల్లిపాలు శ్రేయస్కరమని అంగన్వాడీ టీచర్ చింత స్వరూప అన్నారు. శనివారం డివిజన్ కేంద్రంలోని 4వ అంగన్వాడి కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలలో భాగంగా సీడీపీవో ఫ్లోరెన్స్ ఆదేశాల మేరకు ఏఎల్ఎంఎస్‌సీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మొదటగా వచ్చే ముర్రు పాలు బిడ్డకు వ్యాధి నిరోధక శక్తి పెంచుతుందన్నారు. తల్లి పాలివ్వడం వల్ల తల్లికి మంచిదని ఆమెకు క్యాన్సర్ వ్యాధి రాకుండా ఉంటుందన్నారు. అదేవిధంగా మండలంలోని శివునిపల్లి గ్రామంలోని 5వ అంగన్వాడి కేంద్రంలో అంగన్వాడి టీచర్ గుర్రం సరోజ ఆధ్వర్యంలో తల్లులకు, బాలింతలకు అవగాహన సమావేశం నిర్వహించారు.

## శిక్షణ అనేది ఉపాధ్యాయులకు ఎంతో అవసరం

ప్రభాతవార్త, ఆగస్టు 05, స్టేషన్‌ఘనపూర్: శిక్షణ అనేది ఉపాధ్యాయులకు ఎంతో అవసరమని జిల్లా విద్యాశాఖ సెక్టోరియల్ అధికారి శ్రీనివాస్ అన్నారు. శనివారం డివిజన్ కేంద్రంలోని మండల విద్యావనరుల కేంద్రంలో నిర్వహించిన చేనేత వారోత్సవాల సందర్భంగా నిర్వహించిన నియోజకవర్గస్థాయి వ్యాసరచన పోటీల కార్యక్రమాన్ని, రెండవ తొలిమెట్టు శిక్షణ శిబిరాన్ని ఆయన సందర్శించి మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా ఉపాధ్యాయులు కూడా తమ బోధన వ్యూహాలకు పదును పెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల నోడల్ అధికారి ఆజామోహినొద్దీన్, కోర్స్ ఇంచార్జి కొమురయ్య, రిసోర్స్ పర్సన్లు రాజేందర్, మధుబాబు, ఎమ్మార్సీ సిబ్బంది గిరి, సునీత, లవన్, శ్రీలత, రమేష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పాలకుర్తి వార్త

## స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సహాయం

ప్రభాతవార్త, ఆగస్టు 05,జఫర్‌గఢ్:



మండల కేంద్రానికి చెందిన ఎండీ మజహర్ ఇటీవల మృతి చెందగా ఆయన కుటుంబానికి మిత్రులు ఆర్థిక సహాయం చేసి తమ ఔదార్యాన్ని చాటుకున్నారు. మజహర్ మృతిచెందిన విషయాన్ని తెలుసుకున్న 1990-91 ఎస్ఎస్‌సీ బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు అందరు కలిసి దాదాపు రూ.35వేల ఆర్థిక సహాయం అందజేశారు. వీటిని మృతుడు కుమార్తె పేరుపై పోస్టాఫీస్‌లో ఫిక్స్ డిపాజిట్ చేసి అట్టి చెక్కును బాధిత కుటుంబానికి అందించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ఆర్ నరేందర్, సీహెచ్ అశోక్, రేవూరి రమేష్, సిరికొండ కుమార్, బైరి నాగరాజు, యుగంధర్, భువనగిరి నాగరాజు, తోట శ్రీనివాస్, చెన్నయ్య, ఎండీ కుద్దూస్, సాయి, తదితరులు పాల్గొన్నారు.

## చిన్ననాటి స్నేహితుని కుటుంబానికి అండగా నిలిచిన స్నేహితులు

ప్రభాతవార్త, ఆగస్టు 05, కొడకండ్ల:



చిన్ననాటి స్నేహితుడు అకాల మరణం చెందగా ఆయన కుటుంబానికి చిన్ననాటి మిత్రులు 40 మంది కలిసి రూ.2లక్షలను అతని కూతుళ్ల పేరుమీద ఫిక్స్ చేసి వారి కుటుంబానికి అండగా నిలిచారు. మండల కేంద్రానికి చెందిన దామెర నరేష్ కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం హైదరాబాద్‌లోని హాస్పిటల్‌లో మృతిచెందగా విషయం తెలుసుకున్న 1993-94 బ్యాచ్ మిత్రులు కేవలం ఒక రోజులో రూ.2లక్షలు సమకూర్చి అతని కూతుళ్ల పేరుమీద ఫిక్స్ చేశారు. బొగ్గవరపు మధుకర్ రూ.50వేల సహాయాన్ని అందించగా మిగిలిన స్నేహితులు రూ.1.5లక్షలు సమకూర్చారు. గ్రూప్ చైర్మన్ పసునూరి మధుసూధన్ ప్రత్యేక చొరవ తీసుకుని నిధుల ఏర్పాటుకు ప్రయత్నం చేశారు. దీంతో మండల వ్యాప్తంగా స్వచ్ఛంద సంఘాలు, యువజన సంఘాలు హర్షం వ్యక్తం చేశాయి.

## రెండో ఏఎన్ఎంలను రెగ్యులర్ చేయాలి

ప్రభాతవార్త, ఆగస్టు 05, రఘునాథపల్లి: తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఇచ్చిన హామీ మేరకు సెకండ్ ఏఎన్ఎంలను రెగ్యులర్ చేయాలని ఏఎన్ఎంలు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. శనివారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే ధర్నా కార్యక్రమానికి వారు బయలుదేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైద్య ఆరోగ్యశాఖలో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులందరినీ రెగ్యులర్ చేయాలని అది వీలు కాని పక్షంలో 100శాతం గ్రాస్ శాలరీ ఇస్తూ వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సెకండ్ ఏఎన్ఎంలు యాదలక్ష్మి, కల్పన, ఊర్మిల, సంధ్యారాణి, మరియ, కొమురమ్మ, సంగీత, ఎలిజబెత్, అన్నపూర్ణ, తదితరులు పాల్గొన్నారు.

జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

# ఇచ్చిన హామీల అమలులో సీఎం కేసీఆర్ విఫలం

**- 2వ ఏఎన్ఎంల న్యాయమైన సమస్యలు సత్వరమే పరిష్కరించాలి**

**- టీపీసీసీ సభ్యులు గండ్ర సత్యనారాయణరావు**



*భూపాలపల్లి, ఆగస్టు 5 ప్రభాతవార్త:*

ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కేసీఆర్ విఫలమైయ్యారని టీపీసీసీ సభ్యులు గండ్ర సత్యనారాయణరావు మండిపడ్డారు. శనివారం జిల్లా కేంద్రంలోని మంజూర్‌నగర్‌లో గల కలెక్టరేట్ కార్యాలయం ఎదుట 2వ ఏఎన్ఎంలు చేపట్టిన నిరసనకు ఆయన సంఘీభావం తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రం ఏర్పడినప్పుడు ఔట్ సోర్సింగ్, కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులరైజ్ చేస్తామని హామీ ఇచ్చి మరిచారన్నారు. అన్ని ఆరోగ్య ఉప కేంద్రాలలో ఫస్ట్ ఏఎన్ఎంకి సమానంగా విధులు నిర్వహిస్తున్న 2వ ఏఎన్ఎంల పట్ల రాష్ట్ర ప్రభుత్వం వైఖరి సరికాదన్నారు. ఏలాంటి ఉద్యోగ, ఆరోగ్య భద్రత్రా లేకున్నా గత పదేళ్లుగా వెట్టిచాకిరి చేస్తున్నారన్నారు. 24 గంటల పాటు గ్రామాల్లో వైద్య సేవలు అందిస్తున్నారని, వీరి విషయంలో ప్రభుత్వం వెంటనే చొరువ చూపాలని డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారానికి అసెంబ్లీ ముట్టడికి పిలుపునిస్తే ముందస్తూగా అరెస్ట్ చేయడం అప్రజాస్వామికమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఇస్లావత్ దేవన్, 16వ వార్డు కౌన్సిలర్ దాట్ల శ్రీనివాస్‌తో పాటు పలువురు నేతలు పాల్గొన్నారు.

## కలెక్టరేట్ ఎదుట 2వ ఏఎన్ఎంల నిరసన

*భూపాలపల్లి, ఆగస్టు 5 ప్రభాతవార్త:*



భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని మంజూర్‌నగర్‌లో గల కలెక్టరేట్ కార్యాలయం ఎదుట 2వ ఏఎన్ఎంలు శనివారం నిరసన వ్యక్తం చేశారు. ఆగస్టు 4న తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఏఎన్ఎంలు అంతా అసెంబ్లీ ముట్టడికి శ్రీకారం చుట్టారు. దీంతో పోలీసులు 3వేల మందిని ముందస్తూగా అరెస్ట్ చేశారు. ఇట్టి అరెస్టను నిరసిస్తూ కలెక్టరేట్ ప్రధాన గేటు ఎదుట బైఠాయించి ప్రభుత్వానికి వ్యతిరేఖంగా నినాదాలు చేశారు. గత 15ఏళ్లుగా పర్మినెంట్ కోసం ఎదురుచూస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆవేదనచెందారు. వీరికి ఏఐటీయూసీ నాయకులు క్యాతరాజు సతీష్, కుడుదుల వెంకటేష్‌లు పాల్గొని సంఘీభావం తెలిపారు. 2వ ఏఎన్ఎంల న్యాయమైన సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

## బీసీల ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలి

*భూపాలపల్లి రూరల్, ఆగస్టు 5:*



జిల్లా కేంద్రంలోని భారత్ ఫంక్షన్‌హాలులో ఈ నెల 7వ తేదీన నిర్వహించే జాతీయ బీసీల ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని సంఘం జిల్లా అధ్యక్షులు శేఖర్‌నాని పిలుపునిచ్చారు. శనివారం సంఘం నాయకులతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎర్ర సత్యనారాయణ హాజరవుతారన్నారు. బీసీలంతా పార్టీలకు అతీతంగా పాల్గొనాలని ఆయన కోరారు. చట్ట సభల్లో బీసీలకు 50శాతం రిజర్వేషన్ కల్పించాలని, ప్రభుత్వ పథకాలలో కొంత మంది బీసీలకు జరుగుతున్న అన్యాయంపై చర్చించి భవిష్యత్‌లో ముందుకెళ్లే కార్యచరణను చర్చించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పులి శ్రీనివాస్ గౌడ్, శ్యామ్ యాదవ్, నాగపురి సమ్మయ్య గౌడ్, భాస్కర్, అశోక్, జితేందర్ తదితరులు పాల్గొన్నారు.

## జంగేడులో హరితహారం మొక్కల పంపిణీ

*భూపాలపల్లి రూరల్,ఆగస్టు 5 ప్రభాతవార్త:*



భూపాలపల్లి మునిసిపాలిటీ పరిధిలోని జంగేడు హరిత హారం కార్యక్రమంలో భాగంగా మొక్కలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి కౌన్సిలర్ దార పూలమ్మ పోచయ్య ముఖ్య అతిథిగా హాజరై ఇంటింటికి మూడు మొక్కల చొప్పున పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. మానవ మానవాళికి మొక్కలు ఎంతో దోహదం చేస్తాయన్నారు. ప్రతీ ఒక్కరు విధిగా మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని కోరారు. కోఆప్షన్ మెంబర్ దొంగల ఐలయ్య యాదవ్, 14వ వార్డు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మంత్రి హరీష్‌రావును కలిసి పీఏసీఎస్ చైర్మన్

*గణపురం, ఆగస్టు 5 ప్రభాతవార్త:*



రాష్ట్ర ఆర్థిక, వైద్యఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావును.. గణపురం మండల పీఏసీఎస్ చైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి కలిశారు. శనివారం హైదరాబాద్‌లోని మంత్రి నివాసంలో కలిసి వినతి పత్రాన్ని అందించారు. సహకార సంఘం రైతులకు మొదటగా రుణమాఫీ అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. సంఘం పరిధిలో రూ. 6 కోట్ల రూపాయల అప్పు ఉందని, ఇప్పటి వరకు రూ. 80 లక్షల రూపాయల మాఫీ వచ్చిందన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం చేసే రుణమాఫీలో ముందుగా సంఘ పరిధి రైతులకు ఇస్తే రైతులకు చాలా న్యాయం జరుగుతుందని కోరారు. ఈ విషయమై మంత్రి కూడా సానుకూలంగా స్పందించినట్లు ఆయన వెల్లడించారు.

## కళాకారులకు తగిన గుర్తింపు ఇవ్వాలి

*కోల్‌బెల్ట్, ఆగస్టు05, ప్రభాతవార్త*

సింగరేణిలో ఉద్యోగంతో పాటు కోలిండియా స్థాయిలో సింగరేణి ఖ్యాతిని తీసుకువస్తున్న కళాకారులను తగిన గుర్తింపు ఇవ్వాలని సింగరేణి కళాకారుల ఐక్యవేదిక రాష్ట్ర ఉపాధ్యక్షుడు బందెల చందర్‌రావు కోరారు. ఈ మేరకు భూపాలపల్లి ఏరియా జీఎంకు కళాకరుల ఐక్యవేదిక ఆద్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా చందర్‌రావు మాట్లాడుతూ అనేక కార్యక్రమాల ద్వారా సింగరేణి సంస్థ అభివృద్ధికి పాటుపడుతూ ఒక ప్రత్యేక పాత్రను పోషిస్తున్న కళాకారులకు ప్రత్యేకత కల్పించాలని కోరారు. కల్చరల్ విభాగంను ప్రత్యేకంగా ఏర్పాటు చేయాలని, వాయిద్య పరికరాలను సమకూర్చాలని, కళాకారులకు ప్రాక్టీస్ కోసం ఆడిటోరియం కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సెక్రటరి బండ కుమార్, పాపారావు, పిడుగు సారయ్య, సదానందం, రంజిత్, శ్రీకాంత్, ఉత్తమ్‌మాలిక్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం హామీలపై అసెంబ్లీలో చర్చ జరపాలి

*కోల్‌బెల్ట్, ఆగస్టు05, ప్రభాతవార్త*

సీఎం కేసిఆర్ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చుటం కోసం అసెంబ్లీలో చర్చ జరపాలని బీఎంఎస్ భూపాలపల్లి బ్రాంచీ వైస్ ప్రసిడెంట్ అప్పాని శ్రీనివాస్ డిమాండ్ చేశారు. శనివారం పట్టణంలోని బ్రాంచీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ సింగరేణి కార్మికులకు 250 గజాల స్థలం కేటాయించాలని, కార్మికుల మారుపేర్ల సమస్యను పరిష్కరించాలని, వారసులకు వయో పరిమితిని 35 నుండి 40 ఏళ్లకు పెంచాలని కోరారు. కారుణ్య నియామకాలలో అవినీతి అంతం చేసి వేగవంతం చేయాలని, సింగరేణి కార్మికుల పిల్లల ఉద్యోగాల్లో జరిగిన విజిలెన్స్ విచారణ సాకుతో ఆపిన వారికి సత్వరమే చర్యలు చేపట్టాలన్నారు. దేశంలోని బొగ్గు బ్లాకుల వేలంలో సింగరేణి సంస్థ పాల్గొని నూతన గనులను చేపట్టాలని, తద్వార నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలను మెరుగు పరచాలని కోరారు. కార్మికులకు సంబందించిన అంశాలపై ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ సమావేశాల్లో కోల్‌బెల్ట్ ప్రాంతాలకు చెందిన ఎంఎల్ఏలు ప్రస్తావించాలని అప్పాని శ్రీనివాస్ డిమాండ్ చేశారు.

## మోరంచపల్లి బాధితులకు అండగా ఉంటాం

*కోల్‌బెల్ట్, ఆగస్టు05, ప్రభాతవార్త*

వరద తాకిడితో సర్వం కోల్పోయిన మోరంచపల్లి గ్రామస్తులకు అండగా ఉంటామని జయశంకర్ భూపాలపల్లి జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్ అన్నారు. శనివారం మోరంచపల్లి గ్రామంలో 40 మంది బాధిత గౌడ కులస్తులకు నిత్యావసర సరుకులను గౌడ అఫీషియల్స్ అండ్ ప్రోపేషనల్స్ అసోసియేషన్, గౌడ జన హక్కుల పోరాట సమితి ఆద్వర్యంలో పంపిణీ చేశారు. ఉమ్మడి వరంగల్ జిల్లా అద్యక్షులు, జేఎసి కన్వీనర్ చిర్ర రాజుగౌడ్, స్థానిక సర్పంచ్ కమల, బిఆర్ఎస్ జిల్లా నాయకులు నూకల నర్సింహారెడ్డి, తాటి అశోక్, గోపా జిల్లా కన్వీనర్ బుర్ర సునిత, పులి వేణుగోపాల్‌గౌడ్, కౌన్సిలర్ హారికశ్రీనివాస్, మేకల మల్లేష్‌గౌడ్, బుర్రరాజుగౌడ్, సట్ల రవిగౌడ్, గోపి గౌడ్, ఏరుకొండ రమేష్‌గౌడ్, నాగపురి సమ్మయ్యగౌడ్, గంజి చిరంజీవిగౌడ్, బొమ్మ రమేష్‌గౌడ్, మాచర్ల నర్సయ్యగౌడ్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# పరువు నష్టం కేసులో సుప్రీం తీర్పు హర్షణీయం

**- టీపీసీసీ సభ్యులు గండ్ర సత్యనారాయణరావు**

**- అంబేద్కర్‌సెంటర్‌లో బాణసంచా కాల్చి సంబురాలు**

*భూపాలపల్లి, ఆగస్టు 5 ప్రభాతవార్త:*

పరువు నష్టం కేసులో సుప్రీంకోర్టు తీర్పు ఇవ్వడం ఎంతో హర్షణీయమని టీపీసీసీ సభ్యులు, కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ గండ్ర సత్యనారాయణరావు అన్నారు. శనివారం ఇట్టి తీర్పు వెలువడటం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ అంబేద్కర్ సెంటర్‌లో బాణాసంచా కాల్చి సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా సత్యనారాయణరావు మాట్లాడుతూ ప్రధాని మోదీ ఇంటి పేరుపై రాహుల్ గాంధీ వ్యాఖ్యల కేసులో గుజరాత్‌లోని సూరత్‌కోర్టులో రెండు సంవత్సరాల జైలుశిక్ష విధించిన కోర్టు.. శనివారం నిలుపుదల చేస్తూ సర్వోన్నత న్యాయ స్థానం మద్యంతర ఉత్తర్వులు ఇచ్చిందన్నారు. ఇట్టి సుప్రీంకోర్టు తీర్పు దేశంపై ప్రేమ సాధించిన విజయమని స్పష్టం చేశారు. నాయకులు చల్లూరి మధు, ఇస్లావత్ దేవన్, 16వ వార్డు కౌన్సిలర్ దాట్ల శ్రీనివాస్, బుర్ర కొమురయ్య, అంబాల శ్రీనివాస్, భట్టు కరుణాకర్, తోట రంజిత్, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి



మరిపెడ, ఆగస్టు05, (ప్రభాతవార్త)
అర్హులైన గర్భిణీలు, బాలింతలు, చిన్నపిల్లలు అంగన్వాడీ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఐసిడిఎస్ మరిపెడ సూపర్‌వైజర్ రాజ్యలక్ష్మి అన్నారు. శనివారం మున్సిపాలిటి పరిధిలోని ఐదో వార్డులో అంగన్వాడి కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పుట్టిన బిడ్డకు తల్లిపాలు ఇవ్వడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందన్నారు. పిల్లలకు డబ్బాపాలు కాకుండా తల్లిపాలే త్రాగించాలన్నారు. ప్రతి తల్లి పుట్టిన బిడ్డకు అందించే మొదటి పౌష్టికాహారం ముర్రుపాలేనని అన్నారు. తల్లిపాల ప్రాముఖ్యత, తల్లి పుట్టిన బిడ్డకు పాలు ఇవ్వడం వల్ల బిడ్డకు కలిగే ప్రయోజనాలు వివరించారు. మహిళలు పౌష్టికాహారం తీసుకొని రక్తహీనత బారిన పడకుండా ఆరోగ్యాన్ని కాపాడుకోవాలన్నారు. ప్రభుత్వం అంగన్వాడి కేంద్రాల నుండి అందించే పాలు, గ్రుడ్లు, పోషకాలతో కూడిన భోజనాన్ని తీసుకోవాలన్నారు. అంగన్వాడి కేంద్రాల ద్వారా అందజేస్తున్న సేవలను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అనంతరం గర్భిణీ స్త్రీలకు సీమంతం, చిన్నారులకు అక్షరభ్యాసం చేశారు. ఈ కార్యక్రమంలో రాజ్యలక్ష్మి, అంగన్వాడీ టీచర్స్ సౌందర్య, కళ,సునిత, గర్భిణీ స్త్రీలు, బాలింతలు, చిన్నారులు పాల్గొన్నారు.

## సుప్రీంకోర్టు స్టేవిధించడం పట్ల కాంగ్రెస్ సంబురాలు

గార్ల, ఆగస్టు5 (ప్రభాతవార్త):
జాతీయ కాంగ్రెస్‌పార్టీ నాయకులు, ఎంపి రాహుల్‌గాంధిపై గుజరాత్ హైకోర్టు విధించిన రెండేళ్ళ పాటు నిషేదాన్ని దేశఅత్యున్నత న్యాయస్థానమైన సుప్రీంకోర్టు స్టే ఇవ్వడం పట్ల మండల కాంగ్రెస్ పార్టి హర్షం వ్యక్తం చేస్తు మండలంఅంతట సంబురాలు జరుపుకున్నారు. సుప్రీంకోర్టు ఇచ్చిన స్టేను స్వాగతిస్తు మండల కాంగ్రెస్ పార్టి ఆధ్వర్యంలో శనివారం స్థానిక నెహ్రూసెంటర్‌లో టపాసులు కాల్చి స్వీట్లు పంచిపెట్టి సంబురాలు చేశారు. ఈసందర్భంగా మండలవర్కింగ్ ప్రెసిడెంట్ తాళ్ళపల్లి కృష్ణగౌడ్, మాజీఎంపిపి, ప్రస్తుత ముల్కనూరు ఎంపిటిసి మాళోత్ వెంకట్‌లాల్, గుండా వెంకటరెడ్డి,లు



మాట్లాడుతు కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు 4025కి.మి పాదయాత్రలో ప్రజలందరిని కలుసుకొని సమస్యలను తెలుసుకొని కేంద్ర, రాష్ట్రప్రభుత్వాల ప్రజావ్యతిరేక విధానాలను ప్రజల్లో ఎండగట్టారు. దేశవ్యాప్తంగా ప్రజల్లో మమేకమై ప్రజాధారణ, పాదయాత్రతో ప్రజలు బ్రహ్మరథం పట్టడాన్ని జీర్ణించుకోలేకనే బిజెపి ప్రభుత్వ కుటిల రాజకీయాల వలనే రాహుల్‌గాంధిపై నిషేదం విధించడం జరిగిందని వారు ఆరోపించారు. రానున్న ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టికి బ్రహ్మరథంపట్టి అధికారం పట్టంకట్టనున్నారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలోశంషాద్‌బేగం, పసుపులేటి రామారావు, ఎద్దురవికుమార్, అందనాల లక్ష్మీనారాయణ, జనార్ధన్‌దొర, పల్లానర్సయ్య, బాపనపల్లి సుందర్, పాలేరు వెంకటేశ్వర్లు, బయ్యానురేష్, గోసునాగేష్, ఎల్లంకి సాయికుమార్, గొట్టిపర్తి మదార్, మాలోత్ శంకర్ హరిఆనాయక్, తదితరులున్నారు.

## హమాలీ కార్మికుల సంక్షేమబోర్డు ఏర్పాటు చేయాలి

గార్ల, ఆగస్టు5 (ప్రభాతవార్త):
అసంఘటిత రంగంలో పొట్టకూటి కొసం పనులు చేసుకుంటు జీవనంసాగిస్తున్న హోల్‌హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ఆల్‌హమాలీ కార్మిక సంఘం జిల్లా ప్రధానకార్యదర్శి కుమ్మరికుంట్ల నాగన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం స్థానిక సిఐటియు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతు భద్రత లేకుండా పనులు చేసుకుంటున్న హమాలీ కార్మకుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని అనేక దఫాలుగా ప్రభుత్వానికి విన్నవించడం జరిగినా ఇప్పటి వరకు ఏర్పాటు చేయకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారు. ప్రమాదవశాత్తు హమాలి కార్మికుడు చనిపోతే 6లక్షలు ఇవ్వాలని, 50యేండ్లు దాటిన హమాలీ కార్మికులకు నెలకు 5వేల చొప్పున పెన్షన్ ఇవ్వాలని, వ్యక్తిగతభీమా సౌకర్యం కల్పించాలన్నారు. అనేక సంవత్సరాల



నుండి పోరాడి సాధించుకున్న 44కార్మికుల చట్టాలను బిజెపి ప్రభుత్వం నాలుగు చట్టాలకు పరిమితం చేయడం విడ్డూరంగా ఉందన్నారు. ఈనెల9, 10తేదిలలో దేశవ్యాప్తంగా మహపడవ కార్యక్రమంలో భాగంగా జనజాగరణ నిర్వహించడంలో హమాలీ కార్మికులు అధికసంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు అవలంభిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను విరమించుకోవాలని, లేనియెడలా రానున్న కాలంలో పెద్దఎత్తున ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. మల్లయ్య అధ్యక్షతన జరిగిన ఈకార్యక్రమంలో సిఐటియు మండల కన్వినర్ కందునూరి శ్రీనివాస్, సివిల్ సప్లై రాష్ట్ర ఉపాధ్యక్షులు అంబటి వీరస్వామి, జిల్లా అధ్యక్షులు రేకంశ్రీనివాస్, సర్వయ్య, రమేష్, ఇస్తారి, భిక్షం, సాయి, తదితరులున్నారు.

## మహబూబాబాద్ డిపో నుండి వయా గార్ల ఖమ్మంకు బస్సు సౌకర్యం

గార్ల, ఆగస్టు5 (ప్రభాతవార్త):
మహబూబాబాద్ డిపో నుండి వయా గార్ల డోర్నకల్ అమ్మపాలెం మీదుగా ఖమ్మం పట్టణానికి బస్సు సౌకర్యాన్ని సోమవారం నుండి ప్రారంభించనున్నట్లు మహబూబాబాద్ డిపో మేనేజర్ జలగం విజయ్ శనివారం ఒక ప్రకటనలో పెర్కొన్నారు. జిల్లా కేంద్రం నుండి గార్ల మీదుగా ఖమ్మంకు బస్సు సౌకర్యం లేక ప్రవేటు వాహనాలను ఆశ్రయించి అనేక వ్యయ ప్రయసాలకు లోనవుతు నిత్యం ఇబ్బందులు పడుతున్నట్లు విన్నపాలు చేయడం వలన బస్సు సౌకర్యం కల్పించనున్నట్లు ఆయన తెలిపారు. మహబూబాబాద్ నుండి బస్సులు బయలుదేరు సమయాలు ఉదయం6.30గం., 10.45, మద్యాహ్నం 3.15, బయలుదేరి గార్ల నుండి ఖమ్మంకు 7.10గం., 11.25గం., సాయంత్రం 4గం.లకు, తిరిగి గార్ల నుండి మహబూబాబాద్‌కు ఉదయం9.40గం., మద్యాహ్నం 2గం.లు, సాయంత్రం 6.30గం.లకు బస్సు సౌకర్యం కలదని తెలిపారు. బస్సు సౌకర్యాంను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన పెర్కొన్నారు.

## లక్ష్మణ్ కుటుంబానికి చేయూత



మరిపెడ, ఆగస్టు05, (ప్రభాతవార్త)
ఈ నెల 2న రోడ్డు ప్రమాదంలో అనుమానాస్పదంగా మరణించిన కందుకూరి లక్ష్మణ్ కుటుంబానికి అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో రూ.5వేల నగదును అతని తండ్రి మల్సూర్‌కు అందజేశారు. పేద కుటుంబానికి ఆర్థికసాయం చేసిన అబ్బాయిపాలెం అంబేద్కర్ యూత్ సభ్యులు అడగ్గానే ముందుకొచ్చి చేయూతనిచ్చారు. ఈ సందర్భంగా గ్రామస్థులు ప్రశంసించారు. యువజనసంఘం నాయకులు జినక నాగరాజు, సభ్యులు మనోజ్‌కుమార్, దిలీప్, ఉదయ్, రంజిత్, అరవింద్‌కుమార్, సన్నీ, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మహబూబాబాద్ వార్త

మహబూబాబాద్, తొర్రూరు

## పంటనష్ట పరిహారం అందించాలి



మహబూబాబాద్, ఆగస్టు05, (ప్రభాతవార్త)
ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పంట నష్టపోయిన రైతాంగానికి వెంటనే నష్టపరిహారం ఇవ్వాలని మహబూబాబాద్ టిడిపి పార్లమెంట్ అధ్యక్షుడు కొండపల్లి రాంచందర్‌రావు డిమాండ్ చేశారు. రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ ఆదేశాల మేరకు శనివారం పలు డిమాండ్‌లతో కూడిన వినతిపత్రాన్ని నాయకులతో కలసి జిల్లా అదనపు కలెక్టర్ డేవిడ్‌కు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లాలో 3501మంది రైతులకు చెందిన 5558ఏకరాల పోలాల్లో ఇసుకమెట వేసి పంటనష్టం జరిగిందన్నారు. పంటనష్టపోయిన రైతులకు ఎకరానికి రూ. 20వేలు, ఇసుకమెట తొలగించడానికి ఎకరాకు రూ. 30వేల చొప్పున రైతులకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భూక్య సునితమంగిలాల్, ధరావత్ వెంకటేషనాయక్, టిడిపి పార్లమెంట్ అధికారి ప్రతినిధి ప్రేమ్‌చంద్‌వ్యాస్, కారింగుల శ్రీనివాస్, ఎల్లయ్య, భీమ, టి.ఎల్లయ్య, వెంకట్‌రెడ్డి, కుమారస్వామి, రాజు, నవీన్ పాల్గొన్నారు.

## విద్యార్థులకు సామాగ్రి అందజేత



మహబూబాబాద్, ఆగస్టు05, (ప్రభాతవార్త)
సేవా స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో దేశాయిపేటలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు నోట్‌పుస్తకాలు, స్కూల్‌బ్యాగ్స్ శనివారం అందజేశారు. సేవాసంస్థ వ్యవస్థాపకుడు రత్న ప్రణయ్ మహబూబాబాద్ జీవితభీమా సంస్థ కార్యాలయంలో ఉద్యోగిగా పనిచేస్తున్నాడు. తన సంస్థ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలకు ఆదర్శంగా నిలుస్తున్నాడు. ఇటీవలకాలంలో అనేకమార్లు రక్తదానం కూడా చేశారు. ఇందులో భాగంగా ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు 560నోట్‌పుస్తకాలు, 40స్కూల్ బ్యాగులు అందజేశారు. గతంలో సంస్థ ఆధ్వర్యంలో చేసిన సేవలకు అనేక అవార్డులు అందుకున్నాడు. ఉద్యోగం చేస్తూ సమాజ సేవలో భాగం అయినందున రత్నప్రణయ్‌కు పాఠశాల తరుపున ప్రత్యేక అభినందనలు తెలిపారు. నిత్యం ప్రజలకు ఎదోఒక సేవ చేయాలనే దృఢసంకల్పంతో ప్రజల అవసరాలకు అనుగుణంగా సేవ చేస్తున్నాడు. వెన్నపూసలాంటి మనసున్న రత్నప్రణయ్‌కి ప్రతి ఒక్కరు జేజేలు కొడుతున్నారు. ప్రతి ఒక్కరు ఇలాంటి మనసున్న మహోన్నత వ్యక్తిని చూసి ఆకర్షితులవుతున్నారు. తనను ఆదర్శంగా తీసుకోవాలని వివిధ సంఘాల నాయకులు, ప్రజలు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ ఉపాధ్యక్షుడు గండి ఆనందం, కమిటీ సభ్యులు సందీప్, నిఖిల్, నయిమ్, సుగుణాకర్, పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

### మైనార్టీ టీచింగ్ పోస్టుకు మహిళలు దరఖాస్తు చేసుకోవాలి

మహబూబాబాద్, ఆగస్టు05, (ప్రభాతవార్త)
జిల్లాలోని డోర్నకల్ బాలికల పాఠశాలలో ఖాళీగా ఉన్న ఒక మహిళ టీచర్ పోస్టు భర్తీ చేయనున్నందున పిజిటి బయోసైన్స్ బోధించేందుకు మహిళల నుండి మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ శశాంక శనివారం ఒక ప్రకటనలో పెర్కొన్నాడు. ఎమ్మెస్సీ బయోసైన్స్ అర్హతతో పాటు బి.ఈడి అదనపు అర్హతలతో పాటు మూడు సంవత్సరాలుగా ఉపాధ్యాయునిగా అనుభవం ఉండాలన్నారు. అర్హత కలిగిన అభ్యర్థులు ఈ నెల 7నుండి 11వ తేదీలోగా జిల్లా మైనార్టీ సంక్షేమశాఖ నందు బయోడేటాతోపాటు విద్యార్హత నకల్ కాపీలను అందజేయాలన్నారు. ఇతర వివరాలకు 7396691373, 9885983942లను సంప్రదించాలన్నారు.

# భూగర్భ గనుల పనితీరుపై సమీక్ష

కోల్‌బెల్ట్, ఆగస్టు05, ప్రభాతవార్త

భూగర్భ గనులలో నిర్దేశించిన ఉత్పత్తి, ఉత్పాదకతకు చేపట్టాల్సిన చర్యల విషయంలో శనివారం సింగరేణి డైరెక్టర్లు ఎన్‌వికె శ్రీనివాస్, జి వెంకటేశ్వర్‌రెడ్డి వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయా ఏరియాలకు చెందిన అధికారులతో సమీక్ష నిర్వహించారు. భూగర్భ గనులలో ఎస్‌డిఎల్ యంత్రాల పనితీరు, విడి భాగాల వినియోగం, గనుల్లో యంత్రాల పనితీరుతో పాటు భూపాలపల్లి ఏరియాల్లో గనులలో చేపట్టాల్సిన అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో ఏరియా జీఎం బళ్లారి శ్రీనివాసరావు, ఎస్‌ఓటుజిఎం బండి వెంకటయ్య, ఏజిఎం జోతి, అజ్మీర తూకారాం, రామక్రిష్ణారెడ్డి, వెంకట్రామిరెడ్డి, రాజశేఖర్ పాల్గొన్నారు.



## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

తొర్రూరు రూరల్, ఆగస్టు05, ప్రభాతవార్త

మండలంలోని కంఠాయపాలెం గ్రామానికి చెందిన తులసమ్మ ఇటీవల మరణించగా విషయం తెలుసుకున్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లేగ రామ్మోహన్‌రెడ్డి శనివారం ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థికసాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బాధిత కుటుంబాన్ని రాష్ట్రప్రభుత్వం అన్నివిధాలు ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి తొర్రూరు మండల అధ్యక్షుడు బొచ్చు సురేష్, శక్తికేంద్ర ఇంచార్జ్ సంతోష్, భషీర్, ప్రవీణ్, మహేష్, యశ్వంత్, దిలీప్, ప్రశాంత్, మహేష్, సాయి, వినయ్, షారుక్, రియాజ్, కార్తిక్, బిజెపి కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## ఆటోల దొంగ అరెస్టు

### రిమాండకు తరలింపు

ప్రభాతవార్త, ఆగస్టు 05, స్టేషన్‌ఘనపూర్:

డివిజన్ కేంద్రానికి చెందిన నీరటి రాకేష్ జులై 30వ తేదీన తన ఇంటి ముందు ఆటోని పెట్టి తిరిగి ఉదయం చూడగా తన ఆటోని ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు దొంగలించడం జరిగింది. ఈ మేరకు ఆయన స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా కేసు నమోదుచేసుకుని దర్యాప్తు చేయడం జరిగిందని సీఐ అల్లె రాఘవేందర్ తెలిపారు. దీనిలో భాగంగా శనివారం వాహనాలను తనిఖీ చేస్తుండగా సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ మండలం జూకల్లు గ్రామానికి చెందిన దండ్ల గణేష్ ప్రస్తుతం గాజుల రామారం, కూకట్‌పల్లిలో నివాసం ఉంటున్న వ్యక్తి ఆటోని దొంగలించుకొని హైదరాబాద్‌కు తీసుకెళ్లిన క్రమంలో పట్టుబడ్డాడని తెలిపారు. గతంలో నిందితునిపై సైబరాబాద్‌లోని బాచుపల్లి పోలీస్‌స్టేషన్లో, తదితర పోలీస్‌స్టేషన్లలో కూడా ఆటోలు దొంగతనం చేసి జైలుకు వెళ్లి వచ్చాడన్నారు. అతని నుండి రెండు ఆటోలు స్వాధీనం చేసుకుని రిమాండ్‌కు తరలించడం జరిగిందన్నారు. ఈ తనిఖీలలో హెడ్ కానిస్టేబుల్ మగ్దూమ్, కానిస్టేబుల్ కుమారస్వామి, కుమార్, శ్రీనులను పాల్గొనగా సీఐ అభినందించారు.

## ఘనంగా బీఎన్‌ఆర్‌కేఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

ప్రభాతవార్త, ఆగస్టు 05, జఫర్‌గఢ్:

మండల కేంద్రంలో బీఎన్‌ఆర్‌కేఎస్ రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు 20 సంవత్సరాల ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా వేడుకలను ఘనంగా నిర్వహించారు. సంఘం బీఎన్‌ఆర్‌కేఎస్ జాఫర్‌గఢ్ గ్రామశాఖ అధ్యక్షులు తాటికాయల శోభన్‌బాబు కొబ్బరికాయలు కొట్టి భవన నిర్మాణ కార్మిక సంఘం జెండా ఎగరవేసి వేడుకలను నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ప్రతి ఒక్కరు కలిసికట్టుగా పోరాటం చేయాలన్నారు. సంఘం నాయకులు నరసింహారాములు, కుమార్, అనిల్, ఎల్లయ్య, అంజయ్య, మల్లయ్య, అక్బర్, గోలయ్య, బిక్షపతి, యాదగిరి, రవి, మల్లేష్, బాబు, కుమార్, కుమార్, సదయ్య, రాజు, తదితరులు పాల్గొన్నారు.



## గ్రామీణ పారిశుద్ధ్యంపై కళాజాతచే అవగాహన

గార్ల, ఆగస్టు5 ప్రభాతవార్త:



గ్రామీణ ప్రాంతాలలో ఇంటి పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని మేజర్ సర్పంచ్ అజ్మీర బన్సిలాల్ అన్నారు. తెలంగాణ రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన స్వచ్ఛ సర్వేక్షణ గ్రామీణ పారిశుద్ధ్యంపై ప్రజల భాగస్వామ్యం పెంచాలని జిల్లా కలెక్టర్ శశాంక ఆదేశాల మేరకు శనివారం మండల కేంద్రంలోని నెహ్రూసెంటర్ తెలంగాణ సాంస్కృతిక సారథి కళాజాత కళాకారులు అశ్విని ఆధ్వర్యంలో చేపట్టిన కళాజాత కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా పరిసరాల పారిశుద్ధ్యం, వ్యక్తిగత పరిశుభ్రత, తాగునీరుబహిరంగ మలవిసర్జన నిషేధం, తడిపొడి చెత్త నివారణ, వంటి అంశాలపై కళాజాత కళాకారులు పాటలు పాడి అవగాహన కల్పించారు. ఈసందర్భంగా సర్పంచ్, ఎంపిడిఓ రవీందర్ మాట్లాడుతు వాతావరణం, భూగర్భం కలుషితానికి కారకమైన ప్లాస్టిక్, వర్థ్య పదార్థాలను వాడకాన్ని పూర్తిగా నిషేదించాలని, ప్లాస్టిక్ రహిత సమాజాన్ని నిర్మించి భవిష్యత్ తరాలకు కాలుష్యరహిత సమాజాన్ని అందించాలని కోరారు. వర్షాకాలంలో ఇంటి పరిసరాలను, మురుగు నీరు నిల్వలేకుండా పలు జాగ్రత్తలు తీసుకోవాలని, జాగ్రత్తలపై అవగాహణ కల్పించారు. ఈకార్యక్రమంలో ఎంపిఓ రజిని, కార్యదర్శి కుమారస్వామి, కళాకారులు జబర్ధస్త్ రాజమౌళి, బండవెంకన్న, సురేష్, కె.వెంకన్న, దప్పుశ్రీను, జిన్నా, భరత్, కవిత, సింధు, తదితరులున్నారు.

## ఆధార్ సెంటర్‌లో ప్రజల పడిగాపులు

పర్వతగిరి, ఆగస్టు 5, ప్రభాతవార్త

పర్వతగిరిలో తెరుచుకొని ఆధార్ సెంటర్ వరంగల్ జిల్లా పర్వతగిరి తహశీల్దార్ ఆఫీసర్ వద్ద ఉన్న ఆధార్ సెంటర్ మధ్యాహ్నం 12 గంటలు అయినప్పటికి తెరుచుకోలేదు. ఆధార్ కార్డులలో వివిధ రకాల తప్పులను సవరించుకునేందుకు ఇక్కడికి వచ్చిన ప్రజలు ఇబ్బందులు పడ్డారు. అన్నారం నుంచి చెడుపాక సంపత్, పర్వతగిరి నుంచి చెన్నూరి తిరుపతి, ఆధార్ కరెక్షన్ కొరకు వచ్చి ఇబ్బందులు పడుతున్నారు. ప్రతి రోజు ఆధార్ సెంటర్ ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు తెరిచి ఉండాలని నిబంధన ఉంది. ఆధార్ కరెక్షన్ కోసం 50 రూపాయలు రుసుము తీసుకోవాల్సి ఉండగా, ఆధార్ సెంటర్ నిర్వాహకుడు 150 నుంచి 200 వసూలు చేస్తున్నాడని పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఆధార్ సెంటర్‌ను సక్రమంగా నిర్వహించేలా చూడాలని అతనిపై చర్యలు తీసుకోవాలని పలు గ్రామాల తహశీల్దారులను కోరారు.



# తొర్రూరు వార్త

## డిటిఎఫ్ సభలను విజయవంతం చేయండి

నెల్లికుదురు, ఆగష్టు 5, ప్రభాతవార్త



డిటిఎఫ్ రజితోత్సవ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని మండల డిటిఎఫ్ అధ్యక్షులు ఎం రాజు పిలుపునిచ్చారు. ఈ మేరకు డిటిఎఫ్ మహాసభల కరపత్రాన్ని డిటిఎఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో జడ్పిఎచ్ఎస్ పాఠశాల ఆవరణలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ...రెండున్నర దశాబ్దాలుగా విద్యారంగ అభివృద్దితోపాటు ఉపాధ్యాయ సమస్యల పరిష్కరానికి నిరంతం కృషి చేస్తున్న డిటిఎఫ్ రజితోత్సవ సభలు అక్టోబర్‌లో మహబూబాబాద్ కేంద్రంగా జరుగనున్నట్లు తెలిపారు. జడ్పిఎచ్ఎస్ ఎచ్ఎం వెంకటరాజయ్య, డిటిఎఫ్ ప్రధాన కార్యదర్శి కుమారస్వామి, పెరుమాండ్ల యాదగిరి, దేవేందర్, రాజశేఖర్, మహమూద్, దయాకర్, నాగేందర్, జనార్దన్ పాల్గొన్నారు.

## పేకాట ఆడుతున్న వ్యక్తులు అరెస్టు : ఎస్ఐ

ఇనుగుర్తి, ఆగష్టు 5, ప్రభాతవార్త

మండల కేంద్రంలో పేకాట ఆడుతున్న వ్యక్తులను అరెస్టు చేసినట్లు స్థానిక ఎస్ఐ తిరుపతి తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....మండల కేంద్రానికి చెందిన ఆరుగురు వ్యక్తులు సందీప్, సురేష్, ఉపేందర్, వినోద్, ప్రశాంత్, సందీప్‌లను రూ.38వేల 5వందలను స్వాధీనం చేసుకుని అరెస్టు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

## మృతుల కుటుంబాలను పరామర్శ

ఇనుగుర్తి, ఆగష్టు 5, ప్రభాతవార్త



మండలంలోని అయ్యగారిపల్లి గ్రామానికి చెందిన మద్దికుంట్ల వెంకన్న అమ్మ ఎల్లమ్మ ఇటీవల మృతిచెందటంతో బిజెపి రాష్ట్ర గిరిజన మోర్చ అధ్యక్షులు జాటోతు హుస్సేన్‌నాయక్ కుటుంబాన్ని పరామర్శించి,ప్రగాఢ సానుభూతి తెలిపారు. మండల నాయకులు పోలేపల్లి వెంకటేశ్వర్లు, కేసముద్రం మండల అధ్యక్షులు సాదిర నరసింహారెడ్డి, సందీప్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## మేఖలు,గొర్రెలకు అంగడిస్థలం కేటాయించాలి

నర్సింహులపేట,ఆగష్టు 5,ప్రభాతవార్త

మండల కేంద్రంలో ప్రతి శనివారం నిర్వహించే మేఖలు,గొర్రెల క్రయ విక్రయాలకు ప్రత్యేకమైన అంగడిస్థలం కేటాయించాలని జిఎంపిఎస్ జిల్లా అధ్యక్షులు పయ్యావుల మల్లయ్య డిమాండ్ చేశారు.శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.... వారసంతలో నిధులు పుష్కలంగా ఉన్నప్పటికి సరైన వసతుల కల్పించకపోవడంలో పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తున్నారన్నారు. ఇప్పటికైనా అంగట్లో వసతులు కల్పించాలని లేనిపక్షంలో సాధనకోసం పోరాటం కొనసాగిస్తామని ఆయన హెచ్చరించారు. జిఎంఎస్ జిల్లా నాయకులు లింగయ్య,కొంపెల్లి నరేష్ తదితరులు పాల్గొన్నారు.



# పాలక పార్టీలకు బుద్ధి చెప్పనున్న ప్రజలు

గూడూరు, ఆగస్టు 5, ప్రభాతవార్త

కేంద్రంలోని బిజెపి, రా ష్ట్రంలోని బిఆర్ఎస్ పార్టీల పాలకులకు వచ్చే ఎన్నికల్లో ప్రజలు తగిగన గుణపాఠం చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నూనావత్ రమేష్‌నాయక్, మాజీ మండల అధ్యక్షుడు కత్తి సా ్వమిలు అన్నారు. గూడూరులో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. కేంద్రంలోని బిజెపి దేశాన్ని విభజించి పాలించే ప్రయత్నం చేస్తున్నదని , వచ్చే ఎన్నికల్లో లబ్ది కోసం రాజకీయ స్వార్ధంతో వ్యవహరిస్తున్నదని ఆరోపించారు. దేశాన్ని ఒక్క తాటిపైకి తేవాలన్న లక్ష్యంతో ఎఐసిసి నేత రాహుల్‌గాంధీ ఆధ్వర్యంలో కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు చేపట్టిన హాత్ సే హాత్ జోడో పాదయాత్ర పట్ల మింగుడు పడని బిజెపి రాహుల్‌గాంధీపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నదన్నారు. ఇటు తెలంగాణాలోని బిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చే ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని పథకాల పేరుతో హడావిడి చేస్తున్నదన్నారు. ప్రజలను తమ గారడి మాటలతో మరో మారు ప్రలోభపెట్టే



ప్రయత్నం చేస్తున్న న్దన్నారు. ఏ బంధు అమలు చేసిన వారి పార్టీ కార్యకర్తల లబ్ది కోసమే వాడుకుంటున్నారన్నారు. ఐదేళ్ల క్రితమే ప్రకటించిన రుణమాఫీ పథకాన్ని తీరా ఎన్నికల ముందు ఇప్పుడు తెరమీదికి తెస్తున్నారని, వాస్తవంగా రుణమాఫీని అప్పుడే వర్తింపజేసి ఉంటే రైతులకు మేలు జరిగేదని, ఈ ఐదేళ్లలో రైతులు కట్టిన వడ్డీయే రూ.లక్షకు చేరిందని ఇక రుణమాఫీ ఎక ్కడిదని అన్నారు. ఇప్పటికైనా పంట రుణం పొందిన ప్రతి రైతుకు ఈ రుణమాఫీని వర్తింపజేయాలన్నారు. ఆర్టీసిని ప్రభుత్వంలో విలీనం చేసే చర్య కూడా ఎన్నికల ఎత్తుగడలో భాగమేనని విమర్శించారు. బిజెపి, బిఆర్ఎస్ పాలన తీరును ప్రజలు గమనిస్తున్నారని, వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపే ఖాయమని, ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకువెళ్లేందుకు ప్రతి కాంగ్రెస్ కార్యకర్తం ఒక సైనికుడిలా పని చేయాలని వారు కోరారు. ఈ సమావేశంలో మండల కార్యదర్శి బీరం శ్రీపాల్‌రెడ్డి, ఎండి రసూల్, కన్నెబోయిన వెంకన్న, ఎలమందల శ్రీనివాస్, బాలు, కుమారస్వామి పాల్గొన్నారు.

**సు ప్రీం స్టే పై సంబురాలు...**

రాహుల్‌గాంధీపై పరువు నష్టం కేసులో ట్రయల్ కోర్టు విధించిన శిక్షపై సుప్రీం కోర్టు స్టే ఇవ్వడంపై కాంగ్రెస్‌పార్టీ మండలశాఖ హర్షం వ్యక్తం చేసింది. ఈమేరకు పార్టీ కార్యాలయం వద్ద స్వీట్ ్స పంపిణీ చేసి సంబురాలు జరుపుకున్నారు. బిజెపి రాజకీయ కుట్రలో భాగంగా పెట్టిన కేసుపై పడిన శిక్ష విషయంలో అతు ్యన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించిన రాహుల్‌గాంధీ విజయం సాధించారని ఆనందం వ్యక్తం చేసారు. ఎప్పటికైనా న్యాయమే గెలుస్తుందన్నారు. ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలు స్వీట్స్ పంచుతూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో రమేష్‌నాయక్, కత్తి సా ్వమిలతో పాటు పలువురు ఆ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# పోడు రైతులకు కూడా ఆయిల్‌ఫాం ప్రోత్సాహకాలు

గూడూరు, ఆగస్టు 5, ప్రభాతవార్త

పోడు భూములు సాగు చేసుకుంటున్న రైతులకు కూడా ఆయిల్ ఫాం సాగు చేసుకునేందుకు ప్రోత్సాహకాలను అందించేందుకు ప్రభుత్వం నిర్ణయించిందని మండల వ్యవసాయ ధికారి రాకేష్ తెలిపారు. మండలంలోని పోడు రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆయిల్‌ఫాం సాగుకు సంబంధించి మొక్కలు నాటిన దగ్గరి నుండి మార్కెటింగ్ వరకు అన్ని రకాల ప్రోత్సాహకాలను ప్రభుత్వం అందించనున్నదన్నారు. దాదాపు రూ.200 లకు లభించే ఆయిల్‌ఫాం మొక్క ప్రభుత్వ సబ్సిడి ద్వారా రూ.20 లకే పొందవచ్చన్నారు. మూడు సంవత్సరాల సాగుకు ఏటా ఎకరానికి రూ.4200ల చొప్పున నిర్వహణ వ్యయం కింద ప్రభుత్వం రైతులకు ఇస్తుంద న్నారు. డ్రిప్ ఇరిగేషన్ సౌకర్యాన్ని కూడా ఎస్సీ ్స ఎస్టీ రైతులకు ఉచితంగా, బిసిలు ఇతరులకు 90 శాతం సబ్సిడీపైన అందిస్తుందన్నారు. ఆయిల్ ఫాం సాగు చేసే రైతులు ఈ పంటలో అంతర్ పంటలను కూడా సాగు చేసుకోవచ్చని అన్నారు. ఆయిల్ ఫాం మొక్కల దిగుబడి నాలుగో



సంవత్సరానికి 12-14 టన్నులకు చేరుతుందని, దీని వల్ల లక్షల్లో ఆదాయ సమకూరుతు ందన్నారు. సబ్సిడీ పొంది ఆయిల్‌ఫాం సాగుచేస్తున్న రైతులకు ఉద్యానవన, వ్యవసాయ శాఖల అధికారులు, ఆయిల్ ఫెడ్ సంస్థల నుండి ఎప్పటికప్పుడు అవసరమైన సూచనలు, సల హాలు అందివ్వడం జరుగుతుం దన్నారు. పోడు రైతులు ఆయిల్ ఫాం సాగు కొరకు అవసరమైన ప్రతులతో ధరఖాస్తులను ఆయా ప్రాంతాల ఎఇఒలకు అందజేయాలని మండల వ్యవసాయాధికారి కోరారు.

## ప్రభుత్వ వరద ముంపు బాధితులకు శాశ్వత పరిష్కారం చూపాలి

**తుడెం దెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అరుణ్ కుమార్**

ఏటూర్‌నాగారం, ఆగస్టు 5, ప్రభాతార్త:

ప్రభుత్వ వరద ముంపుకు గురైన కుటుంబాలకు శాశ్వత పరిష్కారం చూపాలని వారికి ఇంటి స్థలాలు కేటాయించి ఇండ్లు నిర్మించి ఇవ్వాలని తుడెం దెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మైపతి అరుణ్ కుమార్ అనారు. శనివారం ఆదివాసీ హక్కుల పోరాట సమితి, తుడుం దెబ్బ రాష్ట్ర కమిటీ, ఆదివాసీ విద్యార్థి సంఘం బృందంతో పునరావాస కేంద్రాలోని వున్నటువంటి కొండాయి, ఎల్లిశెట్టిపల్లి, మల్యాల గ్రామాల వరద ముంపు బాధితులను పరామర్శించారు. ఈ సందర్భంగా అరుణ్ కుమార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోడెం బాబులు మాట్లాడుతూ గ్రామాలకు శాశ్వత పరిష్కారంలో భాగంగా ప్రతి కుటుంబానికి ఐదు కుంటలు స్థలాన్ని కేటాయించి రూ. 5 లక్షలు నిధులు మంజూరు చేసి శాశ్వత ఇల్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆలం కిషోర్, కురిసె బాల కృష్ణ, ఎట్టి ప్రకాష్, కొర్నవల్లి గణేష్, దబ్బకట్ల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## వాసవి పరపతి సంఘం ఆధ్వర్యంలో వరద బాధితులకు నిత్యవసరాలు పంపిణీ

ఏటూర్‌నాగారం, ఆగస్టు 5, ప్రభాతార్త:

ఆర్యవైశ్య వాసవి మాత పరపతి సంఘం వరంగల్ వారి ఆధ్వర్యంలో ఇటీవల వరద ముంపుకు గురైన ఎలిశెట్టి, అల్లంవారి ఘనపూర్, గుర్రాల బావి, నేరేడు పాడు గ్రామాల బాధితులకు రూ. 1 లక్షా 50 వేల విలువగల నిత్యవసర సరుకులు, బట్టలు అందజేశారు. వాసవి మాత పరపతి సంఘం చైర్మన్ ఇరుకుళ్ల రమేష్, తోట నవీన్,తిరుప సదానందం, ఎలగందుల రమేష్, బెజగం రజనీ కాంత్, వెంకట కృష్ణ, భద్రీనాథ్, నాగరాజు, శ్రీనివాస్ మరియు రాష్ట్ర ఆర్యవైశ్య ఉపాధ్యక్షుడు సిద్ధంశెట్టి వైకుంఠం, కమిటీ ప్రెసిడెంట్ లక్ష్మణరావు, జిల్లా అధ్యక్షులు శ్రీనివాసరావు, ఉ పాధ్యక్షులు బొల్నా ని గౌరిశంకర్; మండల పాల్గొన్నారు.

## తాత్కాలిక పనుల పేరిట కోట్ల రూపాయలు గోదారి పాలు

ఏటూరునాగారం రూరల్ ప్రభాతవార్త:



ఏటూరునాగారం మండలం ఎటూరునాగారం-రామమన్నగూడెం మధ్యలో గల కరకట్ట ప్రమాదకరంగా ఉందని, ఏటూరునాగారం రామన్న గూడెం కోయగూడ ఎల్లాపూర్ లంబాడి గూడెంలోని ప్రజలకు కరకట్ట కొ రక్షణ వలయంగా పనిచేస్తుందని, రామన్నగూడెం సర్పంచ్ దొడ్డ కృష్ణ మాట్లాడుతూ.. ఇటీవల కురిసినటువంటి భారీ నుండి అతి భారీ వర్షాలు కురవడంతో వాగులు, వంకలు పొంగడంతో కొన్ని గ్రామాలు నిల్వ నీడ లేకుండా జలమయం అయ్యాయి. అంతేకాకుండా ఆస్తి నష్టం, ప్రాణ నష్టం జరిగింది. ఈ గోదావరి కరకట్ట జూలై నెలలో భారీ వర్షాలు పడడంతో కరకట్ట రెండు చోట్ల తెగిపోవడం జరిగింది. ప్రతి సంవత్సరం వర్షాలు వచ్చినప్పుడు అధికారులు హడావిడి చేస్తారు.శాశ్వత పరిష్కారంగా కాంక్రీట్ వాల్‌తో గోడ నిర్మించాలని రామన్నగూడెం, ఏటూరునాగారం, కోయగూడ, ఎల్లాపూర్, కోరుకుంటున్నారు.

## నిత్యవసర సరుకులు పంపిణీ

తాడ్వాయి ప్రభాతవార్త:

తాడ్వాయి మండలం మేడారం గ్రామంలో అకాల వర్షాల వలన వరద ఉధృతికి ఇండ్లు నీట మునిగిపోయిన 100 కుటుంబాలకు బెస్ట్ ఫ్రెండ్స్ సొసైటీ కొడకండ్ల వారి సహాయ సహకారాలతో కాంగ్రెస్ పార్టీ తాడ్వాయి మండల అధ్యక్షులు బొల్లు దేవేందర్ నిత్యావసర సరుకులు, కూరగాయలు, బట్టలు, సబ్బులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు జాలపు అనంతరెడ్డి, అరెం లచ్చు పటేల్, తాడ్వాయి సర్పంచ్ ఇర్ప సునీల్ దొర, ముద్రకోళ్ల తిరుపతి, అర్రం రఘు, ఒరుగంటి అనిల్, సిద్దబోయిన రమేష్, సిద్దబోయిన వెంకన్న, బెస్ట్ ఫ్రెండ్స్ సొసైటీ సభ్యులు అధ్యక్షులు పెద్దపూడి ప్రసన్నకుమార్, నరేష్, శ్రీను, అశోక్, రమేష్, గోపి, రవి, సంపత్, అక్బర్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.




## నూతన తహసిల్దార్‌కు శుభాకాంక్షలు

కేసముద్రం, ఆగస్టు 5, ప్రభాతవార్త



కేసముద్రం తహసిల్దార్‌గా నూతనంగా భాధ్యతలు చేపట్టిన సిహెచ్ నరేష్‌కు స్వాగతం పలికి పలువురు శుభాకాంక్షలు తెలిపారు. ఇంతకాలంగా డిప్యూటీ తహసిల్దార్ సాంబశివుడు ఇంచార్జి భాధ్యతలు నిర్వహించగా ఇక్కడికి బదిలీపై వచ్చిన నరేష్ తహసిల్దార్‌గా విధుల్లో చేరారు. ఈమేరకు ఎస్ఐ తిరుపతితో పాటు పలువురు నూతన తహసిల్దార్‌కు స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రభుత్వ ఆదేశాలు వెనక్కి తీసుకోవాలి

కేసముద్రం, ఆగస్టు 5, ప్రభాతవార్త



ప్రభుత్వ విద్యా సంస్థల్లోకి మీడియాను, విద్యార్థి సంఘాలను నాయకులను అనుమతించవద్దంటూ ప్రభుత్వ విద్యాశాఖ జారీ చేసిన ఉత్తర్వులను వెనక్కి తీసుకోవాలని పిడిఎస్‌యు కెయు కార్యదర్శి కామగోని శ్రావణ్ డిమాండ్ చేసారు. ఇది ప్రభుత్వ కుట్రలో భాగమే అని ఆరోపించారు. ఇలాంటి చర్యలు ప్రజాస్వామ్య హక్కులను కాల రాయడమేనని, ప్రశ్నించే గొంతుకలను అణచివేయాలని చూడడం సరైందికాదన్నారు. మీడియాను, విద్యార్థి సంఘాలను అనుమతించకపోతే ఆయా విద్యా సంస్థల్లో నెలకొని ఉన్న సమస్యలు, ఇబ్బందులు ఎలా బయటకు వస్తాయని ప్రశ్నించారు. వెంటనే ప్రభుత్వం ఈ ఉత్తర్వులను రద్దు చేయాలని లేకుంటే పిడిఎస్‌యు ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని శ్రావణ్ అన్నారు.

## వెంగంపేటలో సిసి రోడ్డు ప్రారంభం



గూడూరు, ఆగస్టు 5, ప్రభాతవార్త

మండలంలోని వెంగంపేట గ్రామంలో జెడ్పీ సెక్టార్ కింద విడుదలైన నిధులతో సిసి రోడ్డు పనులను ఆ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జెడ్పీటీసి సుచిత్ర సహకారంతో నిధులు విడుదలయ్యాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కట్ల విష్ణు, కుందూరు శోభన్‌రెడ్డి, ఉపసర్పంచ్ బొమ్మగాని దుర్గ య్య, కుమారస్వామి, యాదగిరి, వెంకన్న, వల్లెపు శ్రీనివాస్ పాల్గొన్నారు.

## అదరగొట్టిన బ్లాస్టింగ్

గూడూరు, ఆగస్టు 5, ప్రభాతవార్త

మండలంలోని పలు గ్రామాల ప్రజలను ఈనెల 4వ తేదీ రాత్రి సమయంలో వెలువడిన బ్లాస్టింగ్ శబ్దం భయాందోళనలకు గురిచేసింది. రాత్రి 9 గంటల సమయంలో ఒక్కసారే భూమి అదురుతున్నదా అన్నట్లు వచ్చిన శబ్దంతో తలుపులు అదిరిపోయాయి. ఏం జరిగిందో తెలియక కొంతమంది ఇళ్ల చుట్టు తిరిగి చూసుకున్నారు. మండలంలోని అయోధ్యాపురం గ్రామ సమీపంలోని బోడగుట్ట వద్ద నిర్వహిస్తున్న ఓ స్టోన్ క్రషర్ ఆధ్వర్యంలో గుట్టను పగుల గొట్టేందుకు ఉపయోగించిన బాంబ్ బ్లాస్టింగే ఈ శబ్దానికి కారణమని చెప్పుకుంటున్నారు. మండలంలోని గాజులగట్టు వాసులు కొందరు ఈ వ్యవహారాన్ని సోషల్ మీడియాలో కూడా అదే రాత్రి ప్రచారం చేసారు. గుట్ట వద్ద పేలుళ్ల వల్ల ఇళ్ల గోడలు దెబ్బ తింటున్నాయని అందులో ఆరోపించారు. పేలుళ్లఇబ్బందులపై జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేయాలని కూడా అందులో పేర్కొన్నారు.

# మేడారం ... అయ్యోపాపం..

## ఎంత చేసిన బాధ తీరని విధంగా ఉంది

## మేడారం -ఊరట్టం కాల్వపల్లి, నార్లాపురంలో ఊహించని నష్టం

## కళ్ళ ముందే కనిపిస్తున్న వరద కల్లోలం

మేడారం, ప్రభాతవార్త :

కుండ పోత వర్షానికి వరద భీభత్సం అల్లకొల్లాలం సృష్టించి అయ్యోపాపం అనే విధంగా మేడారం పరిసర గ్రామాలను జంపన్నవాగు వరదతో ముంచింది. ఊహించని విధంగా కళ్ళ ఎదుటే కనిపిస్తున్నా తీరని నష్టం జరిగింది. దాతలు ముందుకు వచ్చి ఎంతో విధంగా సాయం చేస్తున్నారు. అయినప్పటికి తీరని లోటుగా మిగిలింది. మేడారం, ఊరట్టం, నార్లాపురంలో ఊహించని నష్టం వాటిల్లింది. అధికారులంమందరం అహర్నిశలు కృషి చేసినప్పటికి తీరని విధంగా ఉందని అంటున్నారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, మండల ప్రత్యేకాధికారి అలెం అప్పయ్య, తహసిల్దార్ ములకనూరి శ్రీనివాస్, ఎంపీడీవో ప్రసాద్ శనివారం గ్రామాలను సందర్శించి వరద బాధితుల మొరను ఆలకించారు. అయ్యా ఏం చెప్పుకోవాలి .. బట్టలు, బియ్యం, ఆహార వస్తువులు ఇచ్చినప్పటికి కూడా చెప్పుకోలేని విధంగా ఇంటిల్లి పాది సర్వ కోల్పోయాం. ఏడాది కాలం పాటు తిరిగి కోలుకోలేని విధంగా ఇండ్లలోని సామాగ్రి నష్టపోయామన్నారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ .. వరద భీభత్సం మాత్రం తమ కండ్ల ముందే మెదిలినట్లుగా కనిపిస్తుందని, వరద సంబవించి కల్లోలంగా మార్చిందన్నారు.





# ఆగస్టు 10 లోపు గృహలక్ష్మికి దరఖాస్తు చేసుకోవాలి

## ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

ములుగు, ప్రభాతవార్త :

ఆగస్టు 10 లోపు గృహలక్ష్మి కింద లబ్దిదారులు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. గృహలక్ష్మి పథకం అమలుకు సంబంధించి ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ చేసిందని, ములుగు జిల్లాలో ఉన్న అసెంబ్లీ నియోజకవర్గానికి 2590 ఇండ్లు, భద్రాచలం అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించిన మండలాలకు 1200 ఇండ్లు మొత్తం 3790 గృహలక్ష్మి ఇండ్లను ప్రభుత్వం మంజూరు చేసిందని కలెక్టర్ తెలిపారు. దరఖాస్తు చేసుకునే వారు తమ దరఖాస్తును ప్రతి మండలంలోని తహసీల్దార్ కార్యాలయం గాని, జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్‌లో ఆగస్టు 10 తేదీ లోపు సమర్పించాలని ఆమె పేర్కొన్నారు. ఎంపిక ప్రక్రియ పారదర్శకంగా జరుగుతుందని, ఎటువంటి మధ్యవర్తులను నమ్మి మోసపోవద్దని, గృహలక్ష్మి కోసం ఎవరైన డబ్బులు అడిగితే సమీప ప్రభుత్వ కార్యాలయంలో ఫిర్యాదు చేయాలని ఆమె



తెలిపారు.

# పద్మశాలి రాజకీయ యుద్ధభేరిలో భాగస్వాములు కావాలి

## కోరుట్ల పద్మశాలి గర్జనకు కదలి రావాలి

## పద్మశాలి యుద్ధభేరి గోడప్రతులు విడుదల

వరంగల్ ఆగష్టు5 ప్రభాతవార్త:

ఈనెల 13న కోరుట్లలో నిర్వహించే పద్మశాలి రాజకీయ యుద్ధభేరిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పద్మశాలి రాష్ట్ర జిల్లా నాయకులు పిలుపునిచ్చారు. శనివారం వరంగల్ కొత్తవాడలో భాల్నే శరత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పద్మశాలి యుద్ధభేరి గోడప్రతులు విడుదల చేశారు. ఈ సంధర్బంగా పార్టీలకు అతీతంగా పద్మశాలీ రాష్ట్ర జిల్లా నాయకులు మాట్లాడుతూ ఈ పద్మశాలీ రాజకీయ యుద్ధభేరికి పార్టీలకు అతీతంగా నాయకులు, వ్యాపార వాణిజ్య వర్గాలు, డాక్టర్లు, ఇంజనీర్లు, న్యాయవాదులు, విధ్యావంతులు, మేధావులు, పాత్రికేయులు యువకులు అన్నివర్గాల ప్రజలు కదలి రావాలని పిలుపునిచ్చారు. ఈ సభతో పద్మశాలీలు అస్తిత్వం ఆత్మగౌరవం పెంపోందించు కోవాలని రాజకీయంగా నిలదొక్కుకోవాలని అప్పుడే అన్నివర్గాలతో సమాన వాటా దక్కించు కోవచ్చని అన్నారు.

జనాబా ప్రాతిపదికంగా పద్మశాలీలు అసెంబ్లీలో పది మందికి పైగా ఎమ్మెల్యేలు, కౌన్సిల్‌లో 5గురు, పార్లమెంట్‌లో 3ముగ్గురు ఉండాలని రాజ్యసభ సభ్యుని వరకు పద్మశాలీలు ఉండాలని అన్నారు. అందుకు పద్మశాలీలు ఒక్కతాటిపైకి రావాల్సిన అవసరం ఉందని పార్టీ ఏదైనా పద్మశాలీలకు ఓటు వేసుకుని గెలిపించు కోవాలని అప్పుడే రాజకీయ రిజర్వేషన్ సాధించుకోవచ్చని సూచించారు. గ్రామ స్ధాయినుండి రాష్ట్ర స్థాయివరకు వార్డు సభ్యులు, సర్పంచులు, ఎంపిటిసిలు, జడ్పిటిసిలు, కౌన్సిలర్లు, కార్పోరేటర్లు, ఉండేవిదంగా ప్రణాలికలు చేసుకోవాలని తీర్మాణం చేశారు. ఈ సమావేశంలో రామ శ్రీనివాస్, ఈగ మల్లేశం, కుసుమ సతీష్‌బ బాబు, గుండేటి నరేంద్ర కుమార్, వేముల శ్రీనివాస్, బేతి అశోక్ బాబు, చిప్ప వెంకటేశ్వర్లు, భాస్కర్ బట్ల రవిందర్, బాసాని చంద్ర ప్రకాష్, కూరపాటి సుధర్శన్, వన్నాల వెంకటరమణ, యెలగం సత్యనారాయణ, ఆడెపు నగేశ్, యెల్గోండ రవి, పోతన వెంకట్. కూరపాటి సంపత్, మండల శంకర్ రాందేవ్, గజ్జల లింగమూర్తి, వివిద జిల్లాల అధ్యక్షులు వేముల బాలరాజు, బూర మల్లేశం, భైరి శ్రీనివాస్, ఆశమ్మ 33 జిల్లాల కార్యదర్శులు నాయకులు వ్యాపారస్తులు తదితరులు పాల్గొన్నారు.



# సార్వత్రిక విద్య ఎంతో సులభం

## జిల్లా విద్యాధికారి రామారావు

మహబూబాబాద్ రూరల్, ఆగస్టు05, ప్రభాతవార్త

సార్వత్రిక విద్య ఎంతో సులభమని జిల్లా విద్యాశాఖ అధికారి పి.రామారావు అన్నారు. శనివారం జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో ఓపెన్ స్కూల్ సోసైటి ఆధ్వర్యంలోనిర్వహిస్తున్న ఓపెన్ టెన్త్, ఇంటర్ ప్రవేశాలకు సంబందించిన పోస్టర్, బ్రోచర్, ప్రాస్పెక్టస్‌ను ఓపెన్ స్కూల్ ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్ మురాల శంకర్‌రావుతో కలసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిన వర్గాలు, మహిళలు, వృత్తిపనివారు, వివిధ పనులను చేసుకునే వారు తమకు ఇష్టమైన సబ్జెక్టులను ఎంచుకొని ఆదివారాలు, సెలవు దినాలలో ముఖాముఖి తరగతులకు హాజరై కోర్సు పూర్తి చేయవచ్చన్నారు. ఓపెన్ టెన్త్, ఇంటర్‌లో ప్రవేశాల పొందుగోరు వారు అధ్యయన కేంద్రాల కోఆర్డినేటర్‌లను సంప్రదించి వారి సూచనల మేరకు ఆన్‌లైన్‌లో రుసుము చెల్లించి ప్రవేశాలు పొందాలన్నారు. ఈ నెల 31న చివరతేది ఉన్నందున ఆసక్తిగల వారు సంప్రదించాలన్నారు.



# అథ్లెటిక్స్ పోటీల్లో విద్యార్థుల ప్రతిభ



దుగ్గొండి, ఆగస్టు 5, ప్రభాతవార్త

మహాత్మజ్యోతిభా పూలే బీసీ గురుకుల పాఠశాల గిర్నిబావి విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచినట్లు ప్రిన్సిపాల్ కూరోజు దేవేందర్ తెలిపారు. జిల్లా స్థాయిలో ఎస ప్రణయ్ 100 మీటర్ల పరుగులో మెరిట్‌లో ఉండగా 9, 10వ తరగతి విద్యార్థులు యస్.శ్రీధర్, ఏ.శ్రీధర్, కే.నిఖిల్, ఏ.విశాల్, యస నితిన్, ఆర్.చందు, యస్.శ్రీకాంత్, ప్రణయ్, బి. తరుణ్, యస్,చరణ్, పి.అకిరా, నందన్‌లు గట్టి పోటీని తట్టుకొని ద్వితీయ, తృతీయ బహుమతులను గెలుచుకన్నారు. ప్రధానోపాధ్యాయులు, పీఈటీ పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి వార్డెన్ రాజు, ఉపాధ్యాయులు సుకుమార్, సోమారాణి, సురేష్, కోటి, కిరణ్, బషీర్, టి.రమేష్, యస్.రమేష్, కృష్ణమూర్తి, అనిత, సునీత, హెల్త్ సూపర్వైజర్ శేఖర్, ప్రేమలత, జూనియర్ అసిస్టెంట్ బాలకొమురెల్లి, వెంకన్న, ఉస్మాన్, శ్రీను, రవీందర్, రాధిక, బుచ్చయ్య అరుణ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి అథ్లెటిక్ పోటీలకు కాంపల్లి విద్యార్థులు



సీరోలు, ఆగస్టు05, ప్రభాతవార్త

మహబూబాబాద్ ఎన్‌టిఆర్ స్టేడియంలో ఇటీవల జరిగిన పోటిల్లో మండలంలోని కాంపెల్లి విద్యార్థులు ఎంపికయ్యారు. మహబూబాబాద్ అథ్లెటిక్స్ అసోసియేషన్ నిర్వహించిన జిల్లాస్థాయి అథ్లెటిక్స్ పోటీలలో 18సంవత్సరాల బాలుర విభాగంలో కాంపల్లి పాఠశాల విద్యార్థులు బి.జశ్వంత్ 100మీటర్లు, 400మీటర్ల పరుగుపందెంలో మొదటిస్థానం, టి.అరవింద్ 400మీటర్ల పరుగుపందెంలో ద్వితీయస్థానం, 16సంవత్సరాల విభాగంలో టి.నవీన్ 400మీటర్ల పరుగుపందెంలో ద్వితీయ స్థానం సాదించి ఆగస్టు 7న హన్మకొండలోని జవహార్‌లాల్ నెహ్రూ స్టేడియంలో జరిగే తెలంగాణ రాష్ట్రస్థాయి రెండవ నేషనల్ ఏఎఫ్ఐ జావిలిన్ డే స్పోర్ట్స్ మీట్‌కు ఎంపికయ్యారు. కాగా వీరిని పాఠశాల ప్రధానోపాద్యాయులు కె.లక్ష్మినారాయణ, వ్యాయామ ఉపాద్యాయులు జి.రాణి, ఉపాద్యాయుని ఉపాద్యాయులు అభినందించారు.

# రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన ఆర్‌డీఎఫ్ విద్యార్థులు

పర్వతగిరి, ఆగస్టు 5, ప్రభాతవార్త

జిల్లా స్థాయి అథ్లెటిక్స్ క్రీడలు నిర్వహించగా మండలంలోని కల్లెడ ఆర్‌డీఎఫ్ విద్యార్థులు ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ జనార్ధన్, వైస్ ప్రిన్సిపాల్ రాజులు తెలిపారు. జిల్లా స్థాయిలో నిర్వహించిన పోటీల్లో ఎస్.అక్షయ సీఈసీ 2వ సంవత్సరం విద్యార్థిని అండర్- 18 ఆరు గురు పాల్గొని రన్నింగ్ విభాగంలో 100 మీటర్స్, 400 మీటర్స్, గోల్డ్ మెడల్ సాధించారు. బీ.రమ్యశ్రీ ఎంపీసీ 2వ సంవత్సరానికి చెందిన అండర్ 16లో జావెలింగ్‌త్రో విభాగంలో కంస్య పథకం సాధింగా విద్యార్థులు కళాశాల అధ్యాపకు బృందం అభినందించారు.

